REGISTERED No. 1118.

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA DAILY

Editor
S. SAMBHU PRASAD

Vol. 26 } మద్రాసు 14-3-40 గురువారము MADRAS, THURSDAY MARCH 14, 1940 { No. 301

3/4652

రు. 8,68,000
1939 లో భీమా వ్యాపారమును చేసి
హిందుస్థాన్ మ్యూచుయల్ ఇన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.
మచిలీపట్టణము.
వారు మరొక అడుగు ముందంజ వైచిరి!!

శ్రీ దుర్గా కళామందిరము,
9 3-40 శనివారము
మొదలు
మోహన్ పిక్చర్సువారి హిందీ టాకీ
స్వస్తిక
"SWASTIK"
in Hindi
ఇందుతో బ్రిటిషు మూవిటోన్ వారి యుద్ధవార్తలకు సంబంధించిన న్యూస్ రీలుకూడా ప్రదర్శింపబడును
మిస్టర్ జీవన్, సుశీలకుమార్,
మిస్ వీణకుమారి, ఇందురాణి వగైరా.

టెండరులు

తెనాలి మునిసిపాలిటీ

1940-41-వ సంవత్సరమునకు మునిసిపల్ ఆయుర్వేద వైద్యశాలలో వుపయోగార్థమునకై ఇండిజినస్ డ్రగ్సు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు 21-3-1940 తేది వరకు మునిసిపల్ ఆయుర్వేద వైద్యశాల మెడికల్ ఆఫీసరుచే తీసుకొనబడును. వివరములకొరకు మెయిన్ వైద్యశాల మెడికల్ ఆఫీసరుకు వ్రాయవలయును.

మునిసిపల్ ఆఫీసు, తెనాలి. 11-3-1940 } కమిషనర్, తెనాలి మునిసిపాలిటీ.

THOMAS STEAPHEN & CO. LTD.,
QUILON.
(స్థాపితము 1910 సం॥ 1915 సం॥ ఇన్‌కార్పొరేటైనది)
ఇంటి పైకప్పుకు, ఇంటిలో నేలమట్టమునకు వినియోగపడు "డబుల్ ఎలిఫెంటు" (రెండు ఏనుగుల) బ్రాండు పెంకు పరికరములను, మట్టితో తయారగు తదితర పరికరములను ఈ కంపెనీవారు తయారుచేయుదురు.
ప్రభుత్వములకు, జిల్లాబోర్డులకు, రైల్వేలకు మున్నగు సంస్థలకు సప్లయి దారులు.
ఆంధ్రదేశమున వివిధ ప్రాంతములందు ఏజంట్లు కావలెను.
టైల్ వ్యాపారము సాగించు పెద్ద వర్తకులు ఇందులకు దరఖాస్తులను పంపదగును.


రు. 2/6 మాత్రమే.
త్వరపడుడు! కొద్ది స్టాకు ఉన్నది! విదేశ దిగుమతులు నిలిచిపోయినందున యుద్ధమునకు పూర్వమున్న ధరలకే ఇంకా అమ్మబడుచున్నవి. 3 సం॥ గ్యారంటీ. చదరం లేక సంప్రదాయపు నికెల్ రు 2/6, మేలురకం రు 3/- గోల్డన్ కేసు రు 4/8; రెక్టాంగులర్ లేక అర్బాంగ (రాయిలో ఉన్నమాదిరి) నికెల్ రు 6/12, నుంచి క్రోమియం కేసు రు 7/8, 18 క్యారటు గోల్డు ప్లేటు కేసు రు 8/- పోస్టేజి 10 అణాలు అదనము.
YOUNG INDIA WATCH CO., (A/2)
Post Box No. 6711, Calcutta.

పాలసుగంధి లేహ్యము

రక్తశుద్ధికి శ్రేష్ఠమయినది. సవాసేహము, మేహపొక్కులు, మచ్చలు, చర్మరోగములు, మలబద్ధము, కీళ్లనొప్పులు, పెందలకడ వానిని అరికట్టుటలో అమోఘమయినది.
2 బు॥ డబ్బీ రు 1-4-0 పోస్టేజి ప్రత్యేకము.
(3) పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం - పెరిదేపి - నెల్లూరుజిల్లా.

For Ready and Forward Business in Bombay CONSULT US
Cotton, Linseed, Wheat, Silver, Gold and Seeds etc.,
SETH MURLIDHAR & CO., 34, Nagdevi St., Bombay 3.
Telegram:—"SACHASODA" Bombay.

ఓమ్ తత్ సత్ శ్రీ రామచంద్రపరబ్రహ్మణే నమః
శ్రీ రామకోటి ఉత్తరయాత్రా స్పెషల్ ట్రెయిన్
ఏలూరునుండి 28-3-1940 తేది గురువారము బయలుదేరును.
30 క్షేత్రములు, 50 రోజులు.
గంగా పుష్కరములకు హరిద్వారము,
ప్రయాగ, కాశీ క్షేత్రములయందు స్నానములు.
ఏలూరునుండి తిరిగి ఏలూరు చేరుటకు రైలు చార్జీ, భోజనము, యాత్రికుల పన్నుతోసహా 3-వ తరగతి టిక్కెట్టు 1-కి రు. 86-8-0
N. B:—బెంగుళూరు ప్రాంతములనుండి బయలుదేరు యాత్రీకుల సౌకర్యార్థము సమాజము ఖర్చులపై బెంగుళూరునుండి 1, 2 బోగీలు బయలుదేర్చి, హిందూపురం, ధర్మవరం, గుంటకల్, రాయచూరు మీదుగా తీసికొని వెళ్లి, వాడీలో మన శ్రీ రామకోటి స్పెషల్ ట్రెయిన్‌లో చేర్చబడును. గాన ఎవ రెవరికి ఏ యే స్టేషన్‌లు సమీపమో ఆ యా స్టేషన్‌లకు వచ్చి ఈ స్పెషల్ బోగీలలో కలుసుకొనవలయును.
పూర్తి వివరములకు:— శ్రీ రామకోటి సమాజం, ఏలూరు.

"ఇది వాడుటకు మితవ్యయమైనది.
మరియు మృదువైన వస్త్రములకు ఎలాటి చెరుపు కలుగజేయదు" అని
శ్రీమతి అనసూయాబాయి కలేగారు చెప్పుచున్నారు.

"నేను చాలకాలమునుండి 501 స్పెషల్ సబ్బును వాడుచున్నాను. దీనియొక్క శుభ్రత చేయు గుణమును రూఢిపరచుటకు నాకు సంతోషముగా నున్నది. ఇది మృదువైన గుడ్డలకు ఎలాటి చెరుపు కలిగించదు. ఇది నా అనుభవజ్ఞానము. తొందరలో అరగిపోకుండుటవల్ల, అది వాడుటకు మితవ్యయమైనది. ఇటువంటి శ్రేష్ఠమైన సబ్బును తయారుచేసిన తాతావారికి నా అభినందనములు.
అనసూయాబాయి కలే
ఈ సబ్బును మీ యింట మా ఖర్చుతో నుపయోగించి చూడుడు. ఈ ప్రకటనతో పాటు ఒక ఆణా బిళ్ళను పంపిన మాదిరి ప్యాకెట్టు నొకటి ఉచితముగా పంపెదము.
ఈ క్రిందివిలాసమునకు వ్రాయుడు:
ది తాతా ఆయిల్ మిల్స్ కం॥లి॥
డిపార్టుమెంటు A.N23.
పి. ఓ. బాక్సు 68 బొంబాయి.
TATA
501
"స్పెషల్ సబ్బు"
తెల్లవస్త్రములను తెల్లగానుంచును.
తాతావారి ఉత్పత్తి
టాంకోనేల్స్ డిపార్టుమెంటు
19-ఏ, వాలియర్ కోటి, మద్రాసు

కావలెను

పట్టుబట్టలు, చీరెలు అమ్ముటకు రు 100 లు జీతముమీద ఏజెంట్లు కావలెను. ప్రయాణ ఖర్చులు చేరేయివ్వబడును. సెక్యూరిటీ అడ్వాన్సు కట్టవలసిన అవసరము లేదు. కోరినచో ఉచితముగా వివరములు, కాంపిల్సు పంపబడును.
Alfred Palace, Ludhiana.

ఇన్‌ఫెన్‌టోన్

ఇన్‌ఫెన్‌టోన్ ఆవు గేదె మేక పాలు, డబ్బాపాలు, పొడి పాలలో కలిపి యిచ్చినచో, బాగుగాను త్వరగాను అరుగునట్లు చేయును. తల్లిపాలు చేయునంతటి మేలుచేయును. చంటి బిడ్డ జబ్బులకు ఇన్‌ఫెన్‌టోన్ దివ్యౌషధము వంటిది.
ది బెజవాడ మెడికల్ స్టోర్సు, బెజవాడ.

సాయాసింత్ ఎలెక్ట్రో వజ్రములు

ఇవి సాయాసింత్ వలన కనిపెట్టబడిన కొత్తపద్ధతిమీద తయారుకాబడిన వజ్రములు

సాయాసింత్‌గారి ఎలెక్ట్రో వజ్రములు వాటి ప్రత్యేక కళాకాంతులను కలిగియున్నవి. వీనిని మైసూరు సంస్థానములోను, వైజాగుపటాజ్యములోను మరియే బ్రిటిష్ జిల్లాలో కొన్నను ధర ఒక్కటే.
చౌకరకపు ఇమిటేషన్లను కొనకుడు.
సాయాసింత్ వజ్రములనే వాడుడు. మా సర్తును గ్రహింపుడు.

మా సోల్ ఏజంట్లు:— మా రిజిస్టరు నెం. 3637
1. టి. మ. మహమ్మద్ షరీఫ్, మద్రాసు, చెంగల్పట్టు, ఉత్తర దక్షిణ ఆర్కాడు, తంజావూరు
2. మోతి శ్రీరాములు శెట్టి, తిరుచినాపల్లి, మధుర, మైసూరుస్టేటు, తిరునల్వేలి, రామనాథ్, కోయంబత్తూరు, సేలం, మలబార్ స్టేట్.
3. మునగా చిన్న అన్నయ్య శెట్టి, కడప, అనంతపురం, కర్నూలు, బళ్లారి, నెల్లూరు, చిత్తూరు.
4. కె. రామస్వామి, తెనాలి, గుంటూరుజిల్లా.
5. పెత్సా రామలింగయ్య సన్స్, రాజమండ్రి, కృష్ణా, తూర్పు పశ్చిమగోదావరిజిల్లా, విశాఖపట్టణము, గంజాం, నగల వ్యాపారము, రాజమండ్రి.
6. అల్లాడి పాపయ్య, దక్కన్ నిజాము రాష్ట్రము.
ప్రొప్రైటర్లు: పూచో డోత్రైల్ న్యూక్, నెం. 9, సాంగ్యంగు వీధి, కెమెండైన్, రంగూన్.
పి. ఒ. నెం. 43, రంగూన్. టెలి: సయాసింట్కో
మద్రాసు, 217 వైనాబజారు రోడ్డులోని మా బ్రాంచి ఆఫీసు 1940 మార్చి 15 వ తేదినుండి మూసివేయబడును. కనుక ఉత్తరములు వగైరాలు మా రంగూన్ ఆఫీసుకు పంపవలెను.



ఇంకొక శ్రేష్ఠమైన గిలెట్ వస్తువు—క్రొత్తరకము పల్చని గిలెట్ బ్లేడు. చాల పల్చని ఉక్కుతోనో తయారు చేయబడినందున ఖరీదు చాల తక్కువ, అందుచే సులభముగా క్షౌరమునకు ప్రసిద్ధిగాంచిన గిలెట్ క్షౌరకర్మ విధానము అందరికి అందుబాటులో నుండునటుల చేయుటకు వీలైనది. నిడుపాటి కోతలలిగినట్టియు, బంగారముతో "ఫినిష్" చేయబడినట్టియు బ్లేడులను తేలే వాడిచూడుడు. ఇంత శీఘ్రముగాను, మృదువుగాను, సులభముగా తక్కువ ఖరీదు బ్లేడులతో ఇతరప్రకారముచేసుకొని యుండకేడని మీరే ఒప్పుకొందురు!
వివిధ రకముల రేజర్లకు అనుకూలించును
★ ★ ★
థిన్ గిలెట్ బ్లేడులు — లక్షలకొలది మోదిచే ఉపయోగింపబడినవి. ఇవియే ప్రపంచ ప్రఖ్యాతి సంపాదించినవి వర్తకులందరివద్ద దొరుకును.
G.T.I.

ఏజంట్లు కావలెను

ఏషియన్ ఎష్యూరెన్సు, కంపెనీ, లిమిటెడ్., బొంబాయి.

వైజాగుపటం పనిగల్, నెల్లూరు, కరీమనగర్ జిల్లాలందు పని చేయుటకు ఏజంట్లు, స్పెషల్ ఏజంట్లు, జీతముపై కాని కమీషను పద్ధతిపైన గాని కావలెను. పనిచేయవలసువారు మార్చి 18 తేదినుండి 22 తేదివరకు ఆ ప్రాంతములందు క్యాంపు చేయుచున్నంటూరు బ్రాంచి మేనేజరు యం॥రా॥రా॥శ్రీ నందమూరు వెంకటాచలపతిరావు పంతులుగారిని చూడగోరెదము.
వివరములకు: డి. వి. సుబ్బారావు, బి.ఏ., ఇర్డసైజరు, ఖమ్మంపెట్టు అని వ్రాయవలెను.

టెండరులు

పాలకొల్లు మునిసిపాలిటీ

1940-41-వ సంవత్సరమునకు యీ దిగువ వ్రాయబడిన వాటిని సరఫరా చేయుటకు సీలు చేసిన టెండర్లు 27-3-1940 తారీఖు సాయంత్రము 3 గంటలవరకు పురపాలక కార్యాలయమునందు కమీషనరుగారిచే తీసుకొనబడును. టెండరు పరతులున్నూ ఫారములున్నూ ఒకటి మొదలు నాల్గవ అయిటమువరకు ఒక్కొక్కదానికి రు. 2-0-0 చొప్పునను అయిదవ అయిటమునకు రు. 1-0-0 చొప్పునను నెల్లించిన యెడల సరఫరా చేయబడును.
(1) 17 మొదలు 18% శుద్ధత గల పటిక.
(2) క్రూడాయిలు.
(3) కిరసనాయిలు.
(4) గోదావరి రోడ్డుపట్ల యిసుక.
(5) అప్పు పని.
పాలకొల్లు మునిసిపాలిటీ. } టి. వి. రాఘవరావు, కమీషనరు.

ఇండియన్ బ్యాంక్
లిమిటెడ్.
ఫిక్సెడ్ డిపాజిట్లు ఈ దిగువ రేట్లకు ప్రస్తుతము తీసుకొనబడుచున్నవి
ఒక సం॥ సం॥ నకు 2½%
రెండు సం॥ సం॥ నకు 3%
ఒక సం॥ కంటె తక్కువ గడువుకు యొసంగు డిపాజిట్లు గూడ తీసుకొనబడును. దరఖాస్తుపంపిన వీటి రేట్లు తెలుసుకొనవచ్చును.

బాక్సు మరియు ముడత కెమెరా

ఎక్కువ శక్తిగల లెన్సు. అనుభవములేనివారు గూడ సెకండులో దివ్యమైన చిత్రములను తీయవచ్చును. నిరద్యోగులు రోజుకు రు. 5/ సంపాదించుకొన వచ్చును అవసరమైన పరికరములు ఫిల్ము, చట్టము, కార్డు, కెమికల్సు, పాత్రలు, వాడేవిధానము అన్ని ఉచితము. ఖరీదు బాక్సుకెమేరా నెం. 2 రు. 2-12; నెం. 1 రు. 3-12; ముడులపడునది నెం. 2 రు. 4/-; నెం. 1 రు. 5/- పోస్టేజి అదనము.
NATIONAL TRADING CO (A)
P. O. Beadon Street, Calcutta.

ఫాన్సీ లివర్ రిస్టువాచ్ రు. 2-5-0

చిన్నసైజు. యంత్రములు బలిష్టమైనవి. సరియైన గంటలను చూపించును. 12 సం॥లు గ్యారంటీ. సుందరమైన రకము, చదరము లేక రెక్టాంగులర్ ఖరీదు రు 2/10. మేలురకము రు 3. శ్రేష్ఠమైనది రు 3/4. బంగారు వర్ణముగలది రు 3/14. శ్రేష్ఠమైనది రు 4/8. బొమ్మలోవున్నమాదిరి లేడీవాచ్ రు 5/4. రాళ్లతోకూడ గోల్డ్‌గోల్డ్‌వాచ్ రు 7/4 శ్రేష్ఠమైనది 10సం॥ గ్యారంటీ రు 12/-తపాలా ఖర్చు ప్రత్యేకము. జాబులు యింగ్లీషులో వ్రాయుడు. EASTERN TRADING COY.
P. B. No. 12204, Calcutta (Sec. 5A)

కేరళ వేప్ సోప్
చర్మమును మృదులపరచును.

ఆంధ్రదేశవార్తలు

నెల్లూరు

మార్చి 11:—నెల్లూరుజిల్లా స్థానిక సంస్థల ఉద్యోగుల సంఘమువారు శ్రీ కొక్కర్ల వేంకటప్పయ్యగారి అధ్యక్షతను నిన్న సమావేశమై, జీతము 1-కి రు 2 లకు పైబడ్డ వేతనములగలవారి వేతనమును తగ్గించవలె నని యనియు, బోర్డువారిని ప్రభుత్వం వారిని కోరుచు తీర్మానించిరి. (స్వ. వి.)

శ్రీ కాకుళం

మార్చి 10:—స్థానిక పురపాలకసంఘము నిన్న శ్రీ జిల్లా వరసింహంగారి అధ్యక్షతన సమావేశమై నర్మదాస్త్రం కట్టుటకుగాను శ్రీ బర్లాటం వేంకటరామయ్య గెజ్జెట్టిగారి ఒక యక్షరం స్థల మొసగుటకు అంగీకరించిరి.

శ్రీ గిరిజెట్టి రామమూర్తి నాయుడుగారి జ్యోతిష ప్రతిభను ప్రశంసించి బహూకరించుటకు గాను నిన్న నిచట బహిరంగసభ జరిగెను. (స్వ. వి.)

మార్కాపురం

మార్చి 12 — జి. వి. రామచంద్రరావుగారి అధ్యక్షతను నిన్న నిచట,హిందీ ఉచితవేతనంగల పాఠశాల ప్రారంభోత్సవము జరుపబడెను. పి. సి. శేషదరావుగా రీప్రాంతమున్నహిందీప్రచారము నిమిత్తము చాలఎక్కువకృషి సల్పుచున్నారు.

త్రిపురాంతక క్షేత్రమున మున్నటిరోజున పాలకవిపాలుట్ల మృత్యుంజయగారిచే అష్టావధానము జయప్రదముగ జరుపబడెను. (స్వ. వి.)

నంద్యాల

మార్చి 10:— శ్రీ మహానందీశ్వర శివరాత్రి వుత్సవములు యిచ్చట శాంతముగా గడచెను. ఎట్టి అల్లరులును, జరుగకుండా స్థానిక పోలీసు వారలు,యితర ప్రాంతముల జిల్లా నుండి రప్పింపబడిన యితర లోకల్ పోలీసులును, రిజర్వు పోలీసుదళము వారును తగు బందోబస్తు గావించి, బుధవారం రోజున ఉత్సవమును సాగించిరి తిరుగు వుత్సవము నేటిరాత్రియు శాంతముగా నడచెను. (స్వ.వి.)

ఎలమంచిలి

మార్చి 11 :— యీ నెల 23, 24 తేదులలో పలగాని గ్రామములో జరగనున్న అఖిల భారత కిసాన్ మహాసభ సంబంధమున ఆహ్వాన సంఘ అధ్యక్ష ఉపాధ్యక్షులను శ్రీ పల్లెల్యామసుందరరావు, కరణాకరం సుబ్బారావు గార్లు నిన్నటిదినము నర్సీపట్నంనుండి గా గ్రామము విచ్చేసి, కాంగ్రెసుప్రముఖులతో ముచ్చటించి, ఆహ్వానసంఘసభ్యులగాచేరి బిరాళముల నిర్వహణలనిచదగా కోరి తిగ్గి అనకాపల్లి పయనమై వెళ్లిరి. (స్వ. వి.)

బెజవాడ

మార్చి 12:—రాష్ట్ర సంఘాధ్యక్షులు శ్రీ ప్రకాశంపంతులుగారు, నిన్న నిచట కాన్సిలు కోటర్లు కలసి, కాంగ్రెసు అభ్యర్థుల గెల్పించ కలసిన అవశ్యకతను గురించి హెచ్చరించిరి.

కృష్ణాజిల్లా హోమియోపతివైద్యసంఘ కార్యవర్గం డా॥ ఎం. సుబ్రహ్మణ్యం గారి అధ్యక్షతను సమావేశమై డా॥ పి. నారాయణరాజు (అధ్యక్షులు) ఎ. సి. జోసెఫ్ (ఉపాధ్యక్షులు) సి. ఎల్. నరసింహారావు (కార్యదర్శి) ఎం. శ్రీరామమూర్తి (సహాయ కార్యదర్శి) మొదలగు వారిని కార్యవర్గముగ ఎన్నుకొనిరి. (స్వ. వి.)



అలెన్ బరీస్ లిమిటెడు కనుపులోని కట్టును సులభముగా వెడలగొట్టును, జెకటుగాను, దళసగాను ఉండదు. మిక్కిలి స్వచ్ఛమైనది. పెద్దలకిచ్చి, పిల్లలకుహానికరముగ ఉపయోగపడును.
తయారుచేయువారు:
అలెన్ అండ్ హాన్‌బరీస్ లిమిటెడ్.
(ఇంగ్లండులో ఇన్‌కార్పొరేటు కాబడినది.)
గ్లెయిర్ బిల్డింగ్సు, కలకత్తా.



C004.430

నూజివీడు

మార్చి 12: శ్రీరాజా రంగయప్పారావుబహద్దరు మెమోరియల్ ఫుట్‌బాల్ పందెముల ఫైనల్సు నిన్న ముగిసినవి. రాజమహేంద్రవరం నిండు ఫుట్‌బాలుక్లబ్బు బి. జట్టువారికిని, నూజివీడు రంగ ఫుట్‌బాల్ సోర్టింగుక్లబ్బు (బి) జట్టువారికిని పోటీ జరిగి మొదటివారు మూడు గోల్సుతో విజయము మందిరి. శ్రీరాజా వేంకటరంగయ్యప్పారావు బహద్దరుగారు నిన్న జరిగిన సభలో అగ్రం జట్టులకు బహుమతుల పంచి పెట్టిరి. (స్వ. వి.)

రాజంపేట

మార్చి 11 ఇదివరకు భార్గవీతీర్థమండలి పరమధామక్షేత్రమున 9 దినములుగా బ్రహ్మోత్సవము జరుగుచుండెను. వేలకొలది ప్రజలు పాల్గొనుచున్నారు. ఈ సందర్భమును పురస్కరించుకొని అచట ఏర్పాటుపడిన వ్యవసాయ ఆరోగ్యప్రదర్శనములు కడుజయప్రదముగ జరిగెను.

స్థానికబోర్డుహైస్కూలుహాస్టలు వార్షికోత్సవం శ్రీ కంఠీరవాచార్యులుగారి అధ్యక్షతను నిన్న అత్యుత్సాహముతో జరుపబడెను. (స్వ. వి.)

మదనపల్లి

మార్చి 10:— దివ్యజ్ఞానోన్నత సాధనాలవారి వార్షికోత్సవము నేడు ఎన్. సుబ్రహ్మణ్యం (మద్రాసు) గారి యాజమాన్యముక్రింద జరిగెను. ఆధ్యక్షులు ప్రసంగించుచు నుచనపల్లి ప్రసంగములో యెన్నివిధముల ఉన్నతి జెందినదియు దాను అనేకోదాహరణములచే నిరూపించుచు, భారతావనిలో నిది రెండవశాంతినికేతన మనుట కెట్టిసందేహము లేదని వక్కాణించిరి. అనంతరము వాక్షి కనిపేదికను చదివిపిమ్మట ఆటపాటలలో, తెరగతిలో వుద్దీప్తులైనవారికెల్ల బహుమతుల బహూకరించినపిదప వందేమాతరంతో సభముగిసెను. (స్వ. వి.)

భీమునిపట్నం

మార్చి 11:—ఈనెల 7 తేదిన శ్రీ కోటలూరి మందిరమున శివరాత్రి మహోత్సవము జరుపబడెను. రాత్రి 8 గం. మొదలు 9-30 గం. వరకు సహస్రనామ పూజలు జరుపబడెను. తర్వాత తెల్లవారుఝామువరకు భజనలు సలుపబడెను. విశాఖపట్నంనుండి శ్రీ వి. సూరిదాసు పార్టీవారు, విజయనగరంనుండి జనాబు అహమదు సాహెబ్ పార్టీవారు భజనలలో పాల్గొనిరి. 10 తేది రాత్రి నర్సాపురం కాపురస్తులు పి. యస్. దీక్షిత్ భాగవతార్లుగారు "ఉత్తర గోగ్రహణము" హరికథా కాలక్షేపము గావించిరి. విజయనగరం హస్తవ్యులు శ్రీ కోటిరెల్లి సన్నయ్యసోదరులు ఫిడేలు, మృదంగములను వాయించిరి. (స్వ. వి.)

విజయనగరం

మార్చి 12:—శ్రీ పసుమర్తి వీరభద్రస్వామి గారి అధ్యక్షతను నిన్న నిచట పురపాలక సంఘ సమావేశము జరిగెను. అప్పుడు, బీద, వెనుకబడిన జాతులవిద్యార్థులకు స్కాలర్షిప్పుల నొసగుటకు రు 1144-4-0 లు ఘంజారు చేయబడెను.

స్థానికపౌరాకు వర్తకసంఘ సభ నిన్న పార్కులో జరిగెను. అప్పుడు ఈ నెల 25 తేదీన జిల్లా సభ చేయుటకు తీర్మానింప బడెను.

అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు నిన్న నిటికల్బు హోటలందు పసుమర్తి వీరభద్రస్వామి గారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభయందు ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి ఉపన్యసించుచు గాంధి మహాత్ముడియందు పూర్తి విశ్వాసముంచి, వారు నిర్ణయించు కార్యక్రమము నియమము జరుపవలెనని కోరిరి. (స్వ. వి.)

హోసపేట

మార్చి 11. —స్థానికపట్టణకాంగ్రెసు సంఘ సమావేశము ఈ నెలదిన జరిగి, ఈ క్రిందివారు నూతన కార్యవర్గమున కెన్నుకొనబడిరి. వి అనంతాచార్యులుగారు (అధ్యక్షులు) చెల్లప చెన్నప్పగారు (ఉపాధ్యక్షులు) ఏ. తిమ్మరాయగారు (కార్యదర్శి), మరికొందరు.

శ్రీ జంబునాథస్వామి దేవాలయమున ధర్మకర్తలను వీరశైవులు-బ్రాహ్మణులు గర్భగుడిలోనికి వచ్చి దేవుని అర్చింపరాదని ఆటంకపరుచుటచే, ఆనందంగా తొమ్మనుభవించునున్న పదకొండు హుండీలను నిరాటంకముగ సమర్పించుకొనుటకు ఉత్తరువు చేయవలసినదని కోరుచు బ్రాహ్మణులు పెట్టుకొనిన సిటిమను గురించి దేవాలయములబోర్డు ఇన్‌స్పెక్టరుగారు రిచటకు వచ్చి విచారణచేసిరి. (స్వ. వి.)

బరంపురం

మార్చి 11:—నిన్న టి దినము చత్రపురం తాలూకాకు దక్షిణాన సంజాం జిల్లా సప్తమవర్షము జరిగింది. జిల్లా లెక్చరు ఎన్. ఎస్. అరుణాచలంగారు దధ్యక్షతవహించిరి. శ్రీ చంద్రశేఖరదాసుగారు, రిటిమ్డ్ డివిజనలు ఆఫీసరుగారు కళ్లికోట రాజాగారు, రావు బహదూర్ అప్పారావుగారు ప్రసంగించిరి. సజబు పసంసంఘమును జాగ్రత్తగ అభివృద్ధిచేయవలసిన ఆవశ్యకతను నిరూపించిరి. ఈసందర్భములో జీవకారుణ్యము, క్షయ, కుష్టు ఇండియన్ రెడ్‌క్రాసు, రైతుస్టేమను, ప్రభుత్వపథకము, వ్యవసాయ శాఖవారు అమరిమి ప్రదర్శనము లగూడ ఇచట చమికరించి ప్రదర్శనమును నయనానందకరము గాని చిరి.

రానున్న జిల్లాబోర్డు ఎన్నికలలో 1 స్వతంత్ర పక్షం, 2 కాంగ్రెసుపక్షం, 3 ఆంధ్రకాంగ్రెసు పక్షము అని మూడు పక్షములవారు పోటీచేయుచున్నారు. (స్వ. వి.)

ఆం. ఆ. భా. రైతు మహాసభ

కార్యక్రమము

పలాస, మార్చి 11:— పలాసాలో జరుగు అఖిలభారత రైతు మహాసభ కార్యక్రమంలో నీ క్రిందివూర్పుల గమనింపవలెనని ఆహ్వాన సంఘ సంయుక్తకార్యదర్శి దెలుపుచున్నాడు. 23-3-40 తేదిన ఆ. భా. పారిశ్రామిక, వ్యవసాయక కార్మికుల సమావేశము ప్రారంభింపబడును 24 తేదిన సెంట్రల్ కిసాన్ కౌన్సిలు సమావేశము. 26 తేదిన నూతన అ. భా. కిసాన్ కమిటీసమావేశం. 26వ విషయనిర్ణయాభిప్రాయం త్రం మహాసభ జరుగును. 27 తేదిన మహాసభ జరుగును

కీ॥ శే॥ సి. ఎన్. వెంకటచావుగారు

పెదకొండ, మార్చి 11:— గాయలసీమలందు సుప్రసిద్ధగణితకారులని పేరన్నికగన్నవారును, విద్యాసాగర చిత్రకళాశాలయందు ప్రధానాధ్యాపకులును అగు శ్రీ సి. యస్. వెంకటరావుగారు నిన్నటిదినము (రాత్రి 9 గంటలకు) భౌతిక దేహమును వీడి రని వ్రాయుటకు చింతిల్లుచున్నాను. వీరు కడచిన ఆరు మాసములుగ దేహమున స్వస్థతలేకయుండి చెప్పు మాసములుగ పడకపట్టియుండిరి. వృద్ధులను జనసేజనకులను, భార్యను, మువ్వురు కుమారులను శిష్యవర్గమును దుఃఖసాగరమున ముంచి తమ 47 - వ ఏట స్వర్గస్థులైరి. వీరి ఆత్మకు పరమేశ్వరుడు శాంతి నిచ్చునాక! (స్వ. వి.)

ఆంధ్రదేశ రైలుప్రయాణికుల సంఘము

గుంటూరు, మార్చి 11:— పైసంఘ కార్యవర్గం నిన్న నిచట కోరర్ల నాగరత్నంగారి అధ్యక్షతను సమావేశమై, పాల్గొనలను ప్లాటుఫారం అంచున దీపక దూరముగ దిగ్విషయలైనవియు, ప్లాటుఫారంపై విక్రయుల సందర్భమున సబుకంట్రాక్టర్ల పద్ధతిని తొలగింపవలెననియు జెజారా ప్లాటుఫారంపై లైసెన్సు కూలీల సెక్కువచేయుటకు, ప్రతి కాంటరుకు ప్రత్యేకము ఒక సమాప్తా నేర్పరుపవలెనని కోరుటకు తీర్మానింపబడెను. (జ. వి.)

భారత తీర్థక్షేత్రరథోత్సవం

విజయనగరము, మార్చి 12:— స్థానిక సీమ్సు మెమోరియల్ ట్రస్టులో భారత తీర్థ మహోత్సవము మొన్న ప్రారంభమయ్యెను. డా. పోస్టుబీలుగారు రథోత్సవ మహోత్సవం చరిచిరి. "వేదము సూర్యునిగూర్చి ఆధునిక సిద్ధాంతము" ఆనువిషయమును గురించి పసంతరావు వేంకటరావుగారు ఆయుర్వేదములోని ఏనాటమీ (పర్శరీరల గురించి శ్రీమంటు సుబ్బారావుగారు హిందూదేశపు కళను గురించి ఎ. వి. రంగారావుగారు, డా. వీలరుగాని పర్యటనలు గురించి కె. లక్ష్మణ్ గారు హిందూదేశపు సంగీతమును గురించి ఎన్. మాధవరావు, (వీలరు సతీసమేతులగుట) అను విషయమును గురించి కె. వామన్ గారు ఉపన్యసించిరి. శర్మబోదరులు సంగీత కచేరీచేసిరి.

నిన్న సాయంకాలం జరిగిన సభలో అయ్యదేవర కాళేశ్వరరావుగారు భారతీయ ప్రబోధమును గురించి ఉపన్యసించుచు, మహాత్ముడు ఒక్క భారతదేశము యొక్కయే గాక మానవజాతి కంతకును సుభోదయ మొనర్చుటకు కృషి సల్పుచుండెననియు ఇదియే భారతీ యాదర్శమునకు నిదర్శనమనియు నుడివిరి. (స్వ. వి.)

పాలకొండపద్దు బందిదోటు

పాలకొండ, మార్చి 11:— పాలకొండతాలూకా సంగాము గ్రామములోనివను నాగావళి నదీ సంగమ ప్రాంతాన వారము రోజులుగా జరుగుచున్న మహాశివరాత్రియాత్రల సందర్భమున పార్వతీపురమునుండి కలక్టరు ఆఫీసు శిరస్తాదారుగారి భార్యయు, కొట్టికశిర్కా రెవిన్యూ యిన్‌స్పెక్టరుగారి కుటుంబము, మరికొన్ని కుటుంబములతో బండ్లలో ప్రయాణం చేయుచుండగా, 9 వ తేదీ రాత్రి 8 గం. మార్గ మధ్యస్థమగు పెద్దతోట మెట్టవద్ద 25 మంది దొంగలు సమావేశమై, బండ్లముందు లైటు పట్టుకొని నడచు మన్నవానిని, వెనుకను వచ్చుచున్న పురుషులను మంగాళ్లపై బలముగా మోది, శిరస్తాదారుగారి భార్యవద్ద నున్న సుమారు 75 తులముల బంగారపు ఆభరణములతో కలిసి సుమారు 100 తులముల బంగారు నగలు ఎట్టి హింసలను పొందక స్త్రీ లిచ్చివేసినప్పటికిని చోరులు సంతృప్తిపడక శిరస్తాదారుగారి భార్యా చేకులలోనుండి తీయుటకు కలను పడని బంగారపు గాజులను తీయుటకు ప్రయత్నించుచున్న సమయమున 8 ఫర్లాంగుల దూరమునన్నున్న వంపర గ్రామస్థులకు తెలిసి వారురాగా, వారు వేగమే సారిపోయిరి. పోలీసువారు దర్యాప్తు చేయుచున్నారు. (స్వ. వి.)

ధర్మవరము

మార్చి 11:— నిన్న సాయంత్ర మిచట, స్థానిక బోర్డు ఉన్నతపాఠశాల వార్షికోత్సవం, డి. సదాశివరెడ్డి గారి అధ్యక్షతను జరిగెను. ఎ. నాయుడుగారు జిల్లాబోర్డు (పెసిడెంటు) అధ్యక్షులును విద్యయందును పోటీలలో నుత్తీర్ణులైనవారికి బహుమతుల పంచిపెట్టిరి. రాయప్పగా రాసందర్భమున ప్రసంగించుచు, బహుమతులకు స్వదేశవస్తువులనే ఉపయోగింపవలెనుగాని విదేశవస్తువుల దేరాదనియుద్బోధించిరి. (స్వ. వి.)

కర్నూలు జిల్లాబోర్డు సభ్యుని హత్య

సర్కిల్ ఇన్‌స్పెక్టరు సాక్ష్యము

(స్వకీయవిలేఖరి)

కర్నూలు, మార్చి 12:— బనగానపల్లె సంస్థానపు ప్రధానాధికారియు, గత సంవత్సరం కోయిలకుంట్ల సర్కిల్ లో యిన్‌స్పెక్టరుగా పనిచేసినవారు శ్రీ కల్లభూపాలకృష్ణరావు ఆమూకీ తీర్పులకుగాను ప్రత్యేకముగా నియమింపబడిన యస్. యం. అబ్దుల్ వాహెదుగారు మున్ను శనివారం బాయంత్రం, నిన్నటిదినమున్ను విచారింపబడిరి. కోర్టుహాలు జనంతో కిక్కిరిసియుండెను. యస్. యం. అబ్దుల్ వాహెదుగారు తాము గావించిన పద్యాపుల వివరములు దెలిపిరి.

కోనుపరిక్షలో సాక్షి యిట్లు తెలిపెను. ఆ పోయిన కండే పంకటసుబ్బయ్య కాలకృష్ణయులు తీర్చుకొనుటకు మామూలుగా వారు పలముకు యిరువురూ పోవుదురని నాకు తెలుసు. నాటిదినం, అ స్థలమునకు యెవరుపోయిరో అని 12 మందిని విచారించితిని. ప్రధానశిష్యుడు నామాలో కనబరచిన 15 మంది అనుమానస్థులను విచారించితిని. 11 వ ముద్దాయి చంపబడిన కండే వెంకటసుబ్బయ్యతో తెచ్చిన లాందరును నేను పరీక్షచేయలేదు. నేరముజరిగిన స్థలములో ఒక యింట దొరికెను. ప్రథమ సాక్షి రాయిను నామాలో కనబరచిన మేరకు చనిపోయిన వెంకటసుబ్బయ్య తీసుకొనిపోయిన ఛత్ర విషయము నేను వివేకత లేదు. అది యెట్లుపోయెనో నాకు తెలుసును. అనుమానస్థులు యిండ్లను నేను సోదాచేయలేదు. వారు నేరములో పాల్గొన్నారని ప్రత్యక్ష సమాచారములు నాకు తెలియవలసిన నేను వారియిండ్లను సోదా చేయలేదు. ఆ ప్రూవరను మాదిగ హుసేనుగాడు, గజ్జల హుసేను భూమి చేయుటకుగాను బాడుగకు వచ్చువారుకారు. వారు ఖూనీలో చేరినవారని నేను తలచలేదు. యింకక్షణమందు నేను వారిని యెరుగను. తరువాతి ముద్దాయిలు, ఆప్రూవరు మరి యిద్దరుమాత్రము నాకు యితియంతరు చెప్పిరి. ఆప్రూవరు మాదిగ హుసేను యింటిలో దొరికిన పేటకాగద పలికి ప్రూత్తిగ నెస్తరుండెను. 8, 9, 10 ముద్దాయిలను, ఆప్రూవరును ఒక సబ్‌జైలులోను, 1 వ ముద్దాయి 7 వ ముద్దాయిలను వేరొక సబ్‌జైలులోను ఉంచితిని. ముట్టుమొదట నలుగురు తమ నేరమును ఒప్పుకొని వ్రాసియిచ్చినందున, మరియిద్దరిని కూడ అలాగ తీసుకొనుటకు అట్లు చేయవలసి వచ్చినది, 8 వ ముద్దాయి అగు అబ్దుల్ ఖాదరుకు గాని, 10 వ ముద్దాయికిగాని యింతిపూర్వము ముద్దాయిగానుండి ఆప్రూవరుగా తీసుకొనబడిన మాదిగ హుసేనుకుగాని అప్రూవరుగా తీసుకొనదలి నేను మాటయివ్వలేదు. ఆప్రూవరుగా తీసుకొనుటకుగాను నలుగురు పేర్లను నాపై అధికారులకు సూచించితిని వారుమాదిగ హుసేనునుమాత్రం అప్రూవరుగా యెందుకు తీసుకొనిరో నాకు తెలియదు

నేను కేసు విచారణకు రాకపూర్వమె హత్య జరిగిన స్థలములోనున్న కొలిదరుతులను ఫోటోతీసియుండిరి. చనిపోయిన వెంకటసుబ్బయ్య భూమి అయినపిదప యెచ్చట పడియుండెనో, ఆ స్థలముయొక్క స్కెచ్చును గొని, అధునుల గుర్తుగాని తియలేదు. నేరము జరిగిన స్థలముయొక్క స్కెచ్చును సబ్‌యిన్‌స్పెక్టరు తీయారుచేసెను. 11 వ తేది 7 వ ముద్దాయి కావలసియున్నప్పటికిన్ని అతనిపట్లా నాకు దొరకలేదు. రికార్డులో 13 వ తేదిని, 7 వ ముద్దాయియొక్క కాలి గుర్తుల తిరునెల్లలో తీసుకొన్నట్లు కనబరచియున్నప్పటికిన్ని యీ విషయము నాకు తెలియదు.

పోలీసు కాన్‌స్టేబిలు లక్ష్మయ్య 23వ తేది 7 వ ముద్దాయి, 10 వ ముద్దాయిల యొక్క కాలి గుర్తులను. తీయు నప్పుడు నేను అచ్చట నుంటిని. దానిని అదనపు మేజిస్ట్రేటుకు పంపబడెను.

11 వ ముద్దాయి ఆగస్టు 11 వ నుండి 22 వ వరకు పోలీసుస్టేషనులోనే నున్నాడని చెప్పుట అబద్ధము. అతనిని నిర్బంధించినారని చెప్పుట కూడ అబద్ధము. అతనికి రెండు పండ్లు పూడినవని చెప్పుట పొరపాటు. 8, 11 ముద్దాయిలను పశపరదుల్లోనుటకుగాను పంపీరుఖానుసహాయము పొందలేదు. ఆప్రూవరు నుండి నేరము ఒప్పుకొను నట్లు చేయుటకుగాను 8 వ ముద్దాయిని నేను బెదిరించుచు తోలేదు. 22 వ తేది నేను అరెస్టు చేయువరకు 7 వ ముద్దాయియు నాతో నుండలేదు. 7 వ ముద్దాయి అన్న అతని విషయమై జాయింటు మేజిస్ట్రేటుకు అర్జి పెట్టినది నాకు తెలియదు. యింతకు పూర్వము భూమి జరిగినస్థలములో దొరికిన యీటెను పోలీసుస్టేషనులో కి తంచితిరని చెప్పినది తప్పనియు, దానిని ఆ దినమే మేజిస్ట్రేటుకు పంపితిననియు తెలిపెను.

కేసు యింకను జరుగుచున్నది.

పోస్టుమాస్టరుకు రెండు సంవత్సరముల కఠినశిక్ష

తాడేపల్లిగూడెం, మార్చి 12:— తాడేపల్లిగూడెము తాలూకా ఉంగుటూరు పోస్టుమాస్టరు తురిచా లక్ష్మీపతిగారు ప్రభుత్వధనమును దుర్వినియోగపరచెనని (సె. 409 ఐ. పి. సి.) లోనగు ఒకసంగతులకు శిక్షనుతీర్చి పంపినారు. సబు డి జనలు మేజిస్ట్రేటు జరాబు మహమ్మదు అబ్దుల్ అజీజు సాహెబు బహదూరుగారు నిన్న కేసు తీర్పు నుగింపుతో అతనికి సెక్షను 409 క్రింద 2 సంవత్సరముల కఠినశిక్ష విధించిరి. (స్వ. వి.)

శేరుమెల్లతాలూకా హరిజన మహాసభ

కాంగ్రెసువారందు విశ్వాసము

(స్వకీయవిలేఖరి)

నందిగామ, మార్చి 10:— నందిగామ, శేరుమెల్ల తాలూకాల హరిజనుల సభ నిన్న మున్నటి దినములందు శ్రీ మహానందిక్షేత్రమున సమావేశమయ్యెను. శ్రీమతి యలమూరు సుబ్బరత్నమ్మగారు అధ్యక్షత వహించిరి. శ్రీయుతులు నాగూ సుబ్బారావు పంతులు గారు మహాసభను ప్రారంభించిరి.

మహాసభను ప్రారంభించుచు శ్రీయుతి దేశపాండ్య సుబ్బారావు పంతులుగారు అనాదినుండియును సవర్ణహిందువులచే, సాంఘికముగాను, ఆర్థికముగాను, హరిజనులు పొందుచున్న ఇబ్బందులను వివరించి, కడకు నేటికి తిమ పాపఫలితములను గ్రహించి యుండిరనియు, హరిజనసేవద్వారా ఆ పాపపరిహారమునకై కృషిసల్పుచుండిరనియు వివరించిరి. శ్రీ మహాత్మా గాంధిగారు హరిజనాభ్యుదయమునకై జూపుచున్న శ్రద్ధకును వారి నిరంతరకృషిని ప్రస్తుతించిరి.

హరిజనులు తమలో అంతరభేదములను విడనాడి, మహాత్మాగాంధిగారి నిర్మాణకార్యక్రమము ననుసరించుచూ తోడ్పడుడనియు కోరిరి.

గ్రామపరిశ్రమలు, ఖద్దరునుగూర్చి శ్రీయుతులు కూరు యల్లయ్య శెట్టిగారును, హరిజనుల అభ్యున్నతినిగూర్చి శ్రీయుత రాయసం శేషగిరిరావుగారును వుపన్యసించిరి.

నిన్నటిరోజున మహాసభను నందిగామ పురపాలక సంఘ వుపాధ్యక్షులను శ్రీయుత రాజా పెద్ద సుబ్బాయుడుగారు అధ్యక్షత వహించిరి. హరిజనులు ఎట్లు బాధపడుచున్నదియు, స్థానిక సంస్థలద్వారా వారల కెట్లు మేలుచేయవలసినదియును వివరించి,తమ సాంఘిక ఆర్థిక హక్కుల కై ఐక్యతతో ఆందోళనసల్పి, వాటిని సాధించుగోరిరి. అవాదిగా నుండి హరిజనులను సవర్ణులు పెట్టిన బాధలు, వాటి పరిష్కారమునకై పూర్వము సృష్టించిన శాస్త్రములను ఖండించిరి.

శ్రీ కోడి నరసింహంగారు, హరిజనుల వారి ప్రస్తుతి, ప్రస్తుత యుద్ధములనుగూర్చి వుపన్యసించిరి.

తరువాత పెక్కు తీర్మానములు సభవారిచే గావించబడెను. కాంగ్రెసు మహాసభయందు తమ విశ్వాసము జెలిబుచ్చుచు, తమదైనందిన యిబ్బందులను పేర్కొని, వాటి నివారణ గోరిరి. హరిజన విద్యార్థులు కనుమూలుగా జిల్లాయందద్భుటచ్చట వుచితవసతిగృహముల నేర్పరచవలసినదనియు, స్థానిక సంస్థలందును,యితర ప్రభుత్వ వుద్యోగములందును హరిజనులకు తగు వుద్యోగముల నివ్వవలసిన దనియు, బంజరుభూములను సాగు జేసుకొన హరిజనులు కనుగ్రహించవలసిన దనియు, సర్వెంటు కమీషను పరీక్షల నుండి హరిజనులను మినహాయించవలసినదనియు ప్రభుత్వమువారిని కోరును తీర్మానములు గావించబడెను.

మహాసభాసమావేశకర్త యగు శ్రీయుత టి. వెంకయ్యగారి అంత్యవందనములతో సమావేశము నిలుపబడెను.

గూడూరు తాలూకా

రైతుజన ద్వితీయ సభ

పైసభ ఈనెల 30 వ తేదీన జరుపుటకు ఆహ్వానసంఘంవారు నిర్ణయించుచు, అధ్యక్షపదవికి గిద్దలూరు వేంకటాచలపతి గారిని సూచించిరి. (జ. వి.)

కీ॥ శే॥ దేశిరాజు వెదబాపయ్యగారు

32 వ వర్ధంతి

రాజమహేంద్రవరము, మార్చి 11:— విద్యాధికుడును, ఫిలిప్రదాయణుడును, సంఘసంస్కర్తయు, దేశభక్తుడునై మిత్ర, సాంఘిక, రాజకీయాది సకలోద్యమములందు సర్వతోముఖ కార్యశ్రద్ధాసక్తి కనబరచి, శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారికిని, శ్రీ రఘుపతి వెంకటరత్నమునాయుడుగారికిని అనుచరుడును, అగ్రసరుడునునను ఆంధ్రాభ్యుదయమునకు పాటుపడి, అన జీవితము ఈశ్వరార్పితము జేసికొని, త్యాగపూర్వకమయిన ఉత్తమసేవాదర్శము జూపి ఆంధ్రయువకులకు మార్గదర్శియయి ధన్యాత్ముడైన శ్రీ దేశిరాజు వెదబాపయ్య మహాశయుని 32 వ వర్ధంతి 9- తేదిని రాజమహేంద్రవరములో, ప్రార్థనసమాజమువారి యాజమాన్యమున, జయప్రదముగా జరుపబడెను.

నాటి ఉదయము శ్రీ వీరేశలింగం పంతులుగారి తోటలో బాపయ్యగారి సమాధివద్ద ఈశ్వరోపాసన జరిగెను. శ్రీ నాభి జగన్నాథరావుగారు ఈశ్వరోపాసనను జరిపిరి.

సాయంకాలము వీరేశలింగం హైస్కూలులో సభ జరిగెను. ఈ సభకు శ్రీమతి ఐ. యస్. ఆశ్వీర్వాదంగారు అధ్యక్షత వహించిరి. శ్రీయుతులు కొండపల్లి కల్యాణస్వామి, కూర్మా సూర్యనారాయణమూర్తి, తల్లాప్రగడప్రకాశరాయుడు, చిలకపూడి లక్ష్మీనరసింహం, కుందూరి వెంకటరత్నం, అరవ ఆదినారాయణమూర్తిగార్లు, రావూరి సుబ్బన్నగార్లు సభలో నుపన్యసించిరి. శ్రీ రాచకొండ గౌరీపతిగారు వందనము లర్పించిన పిమ్మట సభ ముగిసెను.

నాటిరాత్రి 8 గంటలకు విందుతో ఉత్సవము ముగిసెను. (స్వ. వి.)

కైకలూరు తాలూకా

ఆయకట్టు నజరానా రైతులసభ

పైసభ కైకలూరు ట్రానెలర్సు ఖంగళాలో 17 తేదీన కామినేని వెంకటప్పయ్యగారి అధ్యక్షతను సమావేశమై, ఈనెలాఖరులోగా నజరానా చెల్లించవలెనను ప్రభుత్వపు ఉత్తరువును గురించి చర్చించును. (జ. వి)

గుంటూరుజిల్లా కేంద్రరయితుపాఠశాల

శ్రీసుభాష్ బోసుగారు ప్రారంభింపనుండుట

కలకత్తా, మార్చి 13:— గుంటూరు జిల్లా ఈదుపలపాడు నందు రాబోవు ఏప్రిల్ 1 తారీఖున శ్రీయుత బాబు సుభాష్‌చంద్రబోసుగారు సప్తమ కేంద్రరయితు పాఠశాలా ప్రారంభోత్సవము జరిపెదరు. ఈపాఠశాల ఒకసమారోహము జరుగును. పాఠశాలకు ఆచార్య ఎన్. జి. రంగాగారు అధ్యక్షులు. (యు. పె.)

మహాసూర్యావర్తి
మైత్రీరోగాలకుమందిది
యాకరు5-
ఆర్థరసాయనశాలముఖ్యాల



డిఫెన్సు చట్టక్రింద విద్యార్థిపై కేసు

కాకినాడ, మార్చి 13:—

గతజనవరి 26 నాడిన స్వాతంత్ర్య దినోత్సవ సభలో కమ్యూనిస్టుపార్టీ కరపత్రములు దగ్గర యుంచుకొని నాడను కేరుతుపై శ్రీ నందూరి మార్తాండ వెంకట నలపతిరావు (వ్యవసాయ విద్యార్థి) మీద పోలీసువారు కేసుపెట్టిరి.

నిన్నటిరోజున ప్రాసిక్యూషను తరపున సి. ఎ. డి. రిపోర్టరు, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టరు, రెవిన్యూ ఇన్‌స్పెక్టరు, పోలీసు కానిస్టేబిల్ సాక్ష్యమొసంగిరి.

ఈరోజున సబుడివిజనలు మేజిస్ట్రేటుగారు ఎక్సప్లొజివ్ సబ్‌స్టెన్సీస్ పదగ్నఆక్టు 18 (1) క్రింద డిఫెన్సు ఆఫ్ ఇండియా ఆక్టు 34 (6) డి. సి. ఆర్. పి. (88 రూలతోకలిపి) రూలు 39 (బి) క్రింద ముద్దాయిని ఛార్జి చేసిరి.

ముద్దాయి నలపతిరావుగారు తాను నిర్దోషినని తెలియజేసెను. ముద్దాయి తరపున వకీలు శ్రీ యల్లాజోశ్యుల వెంకటేశ్వర్లుగారు కోరిన ప్రకారము డిఫెన్సు యేర్పాటు నిమిత్తము ఏప్రెలు 2 వ తేదీకి కేసువాయిదా వేయబడెను.

(స్వ. వి.)

టాజ్‌మహాలు మరమ్మతు

తగు జాగ్రత్త వహింతుమని ప్రభుత్వ సమాధానము

న్యూఢిల్లీ, మార్చి 13:—

టాజ్ మహాలు మరమ్మతును గురించి జియాఉద్దీను గారు భారత శాసనసభలో ప్రశ్నించిరి. పూర్తి పరిశీలన మీద గాని ఏ విధముగా మరమ్మతు చేయవలెనో నిర్ణయించు కొన వీలులేదని ఇండియా ప్రభుత్వమువారి పబ్లికు వర్కు శాఖవారు నిర్ధరించుటవలన, ఆ పరిశీలన కొంత కాలము పట్టుననియు త్వరలో ప్రారంభమవుననియు బాజ్‌పాయిగారు బదులు చెప్పిరి.

ప్రపంచ విఖ్యాతికల ఈ కట్టడము యొక్క అందము పాడుగాకుండ తగిన జాగ్రత్త గైకొనబడుననియు, పరిశీలన పూర్తియై పబ్లికు వర్కు శాఖ నివేదిక పంపగానే ప్రభుత్వమువారు ప్రకటన గావించు మాట యోచింతురనియు, చెప్పిరి.

టాజ్ మహాలును నిర్మించిన ఇంజనీర్ల చాకచక్య మెట్లు లభించునని అడుగగా, వారిని బ్రతికించి తీసికొని వచ్చుట తమకు చేతిలేని పని కాదనిరి. (అ. ప్రె.)

క్విసైన్

ఉష్ణదేశ ప్రయాణము

అత్యుష్ణ దేశాల్లో క్విసైను లేకుండా ప్రయాణించుటం దుర్గ్రాహ్యం

ఏ పర్యటన సల్పవాడో తనతో తెచ్చిన ఛాయాపట సముదాయం చూసినప్పుడు మనం కూడా ఆ దేశాలు ఎప్పుడు పర్యటన చేస్తామా అని అనిపిస్తూంటుంది. ఛాయాపటాలు ఆ దేశాలు స్వర్గతుల్యాలనిపింపజేస్తాయి. కాని అది అంతా మీడియందు సమాచారం. కృత్రిమ స్వర్గాలైన ఆ అత్యుష్ణదేశాలు మలేరియా దోమలుమున్నగు అనేకవిషక్రిములకు నిలయాలు.

అప్పటికీ మనం ఫోటోల మోజుతో బైలుదేరితే జ్వరం పట్టుకున్న మొదటిరోజునే మోజంతా మాయమౌతుంది.

అచ్చట ఉండే అందమైన స్థలాల్లో ఆనందించేందుకు వీల్లేదు. ఎందుచేతనంటే వాటివెనకే ఘోర వ్యాధులకు మూలములైన దోమలు మున్నగునవి పొంచివుంటాయి.

క్విసైను లేకుండా అత్యుష్ణ దేశాల్లో ప్రయాణించడం నిజంగా దుర్గ్రాహ్యం. ఒకవేళ వెంట క్విసైనుంటే ఆ ప్రదేశాల్లో ఉండి, తిరుగవచ్చును. మలేరియా ఋతువులో జ్వరం రాకుండా వుండుటకుగాను రోజుకు 6 గ్రైనుల క్విసైను, జ్వరం తిగ్గిపోవుటకుగాను 5 లేక 7 రోజులు 15 నుండి 20 గ్రైనుల క్విసైను తీసుకొనవలెను. మలేరియా కమిషన్ వారు ఇలవిచ్చినట్లు మలేరియా నిరోధ కామధాల్లో క్విసైను అగ్రస్థానం వహిస్తుంది.

అత్యుష్ణదేశాల్లో ప్రకృతిలోనే క్విసైను ఉండటం చాల గొప్ప విషయం.

M. No. 211.

బోదజ్వర నివారిణి (రిజిస్టర్డు)

(FILARIAL CURE)

(ఈ జ్వరరోగులకు కాళ్లుగాని, చేతులుగాని వాచుట, అండములు వృద్ధియగుట, గజ్జలలో బిళ్లలుకట్టుట మొదలయిన లక్షణములు కలిగియుండును.)

ఈ బోదగడ సేవించినచో సకలవిధములయిన బోదజ్వరములు (Filarial Fevers) ఆమోఘముగా నివారణ మగును. అనేకమంది ఇంగ్లీషు డాక్టర్లచే కూడ దర్శింపబడని జ్వరములు మామందు సేవించుటచే పూర్తిగా కుదిరెను.

తరతరాలనుండి వున్న జ్వరమైనను యీ బోదజ్వరనివారిణి (Filarial Cure) వాడినచో తప్పక నివారించి తిరిగి యీ జ్వర మెన్నడు రాదని ఘంటాపథముగ చెప్పుట కెంతయో సంతసించుచున్నాము. ఈ బోదజ్వరములచే అనేకులు పడుబాధ అమితము. దీనినుండి తప్పించుకొని సుఖపడుట కిదియే బ్రహ్మాస్త్రమని చెప్పుటకు సందియములేదు. అనేకులు దీనిని సేవించి సుఖపడిరి.

10 రోజులకు మందు రు 3-0-0
20 రోజులకు మందు రు 5-0-0

ధన్వంతరి ఔషధాలయం, కాకినాడ.

సరిహద్దున గొప్ప యుద్ధం

శత్రువులు 16 గురి మరణము,

చాలమంది గాయపడిరి

బన్నూ, మార్చి 13:—

నిన్న బహరాంఖేలు వద్ద శత్రుజాతుల వైన్యమునకును సరిహద్దు పోలీసుదళమునకును జరిగిన యుద్ధములో శత్రుజాతులవారు 16 గురు మరణించిరి. యుద్ధము 8 గంటలకాలము జరిగెను. శత్రువైన్యములో బ్రిటిష్ ప్రాంతము నుండి పారిపోయిన సుప్రసిద్ధ విప్లవకారులు షేరాలీమర్వతీ, జర్కాకు, భిట్టానీ, షాల్వాలీమర్వతీ అనువారలు కలరని నిశ్చయముగా తెలిసినది. ఈ 16 మందిగాక మరి యొక సుప్రసిద్ధ విద్రోహి యగు మార్జామిసారంగఖేలు తీవ్రముగా గాయపడెననియు, బహరాంఖేలు గ్రామములో దాగుకొని యున్నాడనియు తెలియుచున్నది. ఇంకా చాలమందికి గాయములు తగిలెను. వారు కొండలలో పడియుండురని పోలీసులు వారికొరకు వెదకుచున్నారు. ఇది గాక బ్రిటిషు పోలీసులు 5 గురిని ఖయిదీలుగా పట్టుకొనిరి. ఈ 5 గురును టబారీ పోలీసు స్టేషనుకు గొంపోబడిరి. బన్నూకు తీసికొనిరాబడుదురు. చనిపోయినవారిలో భిట్టానీయందలి విద్రోహిబెజారీవార్ధారీ యననతడుగూడకలడు. ఈతడు సరిహద్దులో అనేకదుర్మార్గములు చేయుచుండెను.

బ్రిటిష్‌వారిపక్షమున ఒక అశ్వికునకు గాయములు తగిలెను. చనిపోయిన 16 మందిగాక యింకా 12 మంది బ్రిటిష్‌వారిశత్రుశ్రేణులచే మరణించిరనియు, వారికళేబరములను కొండజాతులవారు తమతో తీసికొని పోయిరనియు తెలియుచున్నది. బ్రిటిష్‌వారి కాల్పులు చాల తీవ్రముగా నుండుటచేత శత్రువులలో దెబ్బలు తిననివాడు లేడని తెలియుచున్నది. (అ. ప్రె.)

షేక్ బడీన్ యుద్ధములో గాయపడినవారు

షేక్ బడీన్‌వద్ద నిటీవల జరిగినయుద్ధములో గాయపడిన సైనికాధికారి ఏ. సి. ఫ్రెయర్ గారికి గాయములు నయమగుచున్నవి. అని ఫ్రెయర్ తండ్రికి పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలు తంతివార్తనం పెను. ఫ్రెయర్‌గారికి బన్నూమిలిటరీ ఆసుపత్రిలో ఆపరేషను జరిగెను. ఆయనకు అపాయస్థితి యింకను తొలగలేదని చెప్పబడుచున్నది.

షేక్ బడీన్ యుద్ధములో శత్రుజాతులవారు గాయపడిన యిరువురిని వదలి వెళ్లిపోయిరి. వీరికి అనేక గుండెదెబ్బలు తగిలియుండెను. వీరికి జైలులో ఆపరేషను జరిగెను.

మరియొక ముఠా దాగియుండుట

టాంకులో గిన్ని అను చోట మరియొక శత్రుముఠా దాగియున్నదని తెలియుచున్నది. వీరు యుద్ధమునకు మ్రొగ్గుటలేదు.

బాంబు ప్రేలుట

పెషావరు, మార్చి 13:—

నేడు సుంబట్టేరోడ్డుమీద ఒకలారీ వెళ్లుచుండ, బాంబుప్రేలెను. నష్టమేమియు జరుగలేదని తెలియుచున్నది.

పశువులను కాపరులను అపహరించుట

పెషావరు, మార్చి 13:—

నిన్న కోహాట్‌జిల్లాలో యిరువురు పశువుల కాపర్లు తమ మందలను పొలములలో మేపుచుండగా, 9 మంది వజీరుజాతులవారు వచ్చి కాపరులను పశువులను గూడ యెత్తుకొని పోయిరని తెలియుచున్నది. కాపరులు నేడు ఉదయము విడుదల చేయబడిరి. కాని పశువులు కుర్రుమ్ ఏజన్సీవైపు తోలివేయబడినవి. (అ. ప్రె)

* * *

రజ్మకు వద్ద మరియొక యుద్ధము

శత్రువులలో నొకడు మరణించుట

బన్నూ, మార్చి 13:—

నిన్న రజ్మక్‌వద్ద శత్రుజాతులవారు రోడ్లను రక్షించుచున్న బ్రిటిషు సైనికులపై దూరమునుండి తుపాకులు కాల్చిరి. రజ్మక్ క్యాంపుకు అత్యవసరవార్త పంపగా సైనికులు వెళ్లి 4 గంటలసేపు తుపాకులు కాల్చగా శత్రువులు చెల్లాచెదరై పోయిరి. నిన్నరాత్రి డిండిల్ వద్ద కొంతమంది గుట్టలమీద విడుగగొట్ట బ్రయత్నించిన శత్రుజాతులవారిపై ప్రభుత్వ సైన్యములు తుపాకులు కాల్చిరి. శత్రువులలో నొకడు మరణించెను. ఆతడెవడో స్థిరముగా తెలియలేదు. (అ. ప్రె.)



కాంగ్రెసు అసెంబ్లీసభ్యులు ఢిల్లీ అసెంబ్లీసమావేశమునకు హాజరగుట. పీ రీ సమావేశమునకు హాజరగుట కిదే మొదలు.

హిందూ ముస్లింలీగుపార్టీల సమ్మేళనం

అల్లాబక్సు మంత్రివర్గమును పడగొట్టుటకు

నేడుఫలితం తేలును

కరాచి, మార్చి 13:—

హిందూ ఇండిపెండెంటుపార్టీ ముస్లింలీగు పార్టీ కలిసి నేషనలిస్టుపార్టీగా ఏర్పడెను. రేపు బడ్జెటుగ్రాంటుల చర్చసమయమున అల్లాబక్షుమంత్రివర్గమును పడగొట్టుటకు ఈ పార్టీ ప్రయత్నించును. పోలీసుశాఖకు సంబంధించిన గ్రాంటుపై చర్చ ముగియగానే మిగిలిన గ్రాంటులు చర్చ లేకుండనే వోటుకు పెట్టబడును. వాటిని నిరాకరించుట ఈ పార్టీయొక్క ఉద్దేశ్యము. అల్లాబక్షు పక్షీయులలో కొందరు తమవైపు తిరుగుదురని ఈ పార్టీవారాలోచించుచున్నారు. 24 మంది స్వపక్షీయులు, ఇద్దరు ఇండిపెండెంట్లు, ముస్లిం ఆంగ్లసభ్యులు వీరిసహాయము మూలంగా ఇంతవరకు అల్లాబక్షు గారధికసంఖ్య సంపాదించగలిగిరి. ఇప్పుడును వారిసహాయము లభించునని వీరికి ధైర్యమే.

సింధులో హిందువులభద్రత, స్థానికసంస్థలకు సమష్టినియోజకములు మంజూరు సమస్యను గురించి నిష్పక్షపాతమగు విచారణ సుక్కూరు జిల్లాకు సరిపడ్డ నిబంధనలను వర్తింపచేయుట ఈ కోరికలకు ముస్లింలీగుపార్టీ అంగీకరించుటవలన హిందూపార్టీతో ఒడంబడిక కుదిరెను. అల్లాబక్షు మంత్రివర్గము పడిపోయినచో ఈసమష్టిపార్టీ మంత్రివర్గమును ఏర్పరుచును.

ఇల్లాబక్సు రాజీనామా

కరాచి, మార్చి 14:—

నేడు సింధు అసెంబ్లీ సమావేశమయేలోపున, విద్యాశాఖ మంత్రి పీరు ఇల్లాబక్సుగారు తమ పదవికి రాజీనామాను ప్రధానికొసంగి, మరి ఐదుగురు సభ్యులతోగలసి, క్రొత్తగ ఏర్పడిన జాతీయ పక్షంలో చేరిరి, (యు. ప్రె.)

కాంగ్రెసుసోషలిస్టుపార్టీ కార్యసంఘసభ

భారతకాంగ్రెసు కార్యసంఘంవారు చేసినతీర్మానము లామోదించుట

లక్నో, మార్చి 13:—

ఈవారాంతమందుగల భారతకాంగ్రెసు సోషలిస్టు పార్టీ కార్యసంఘంవారి మూడవరోజు సభజరిగింది. దీనితో యీసభ యిక్కడ ముగిసింది.

"పాట్నాలో భారతకాంగ్రెసు కార్యసంఘ సభలో స్వరాజ్యమునుగురించి చేయబడిన తీర్మానం సర్వవిధములా సంతృప్తికరంగావుంది ప్రస్తుతస్థితిలో వెంటనే సత్యాగ్రహమును ప్రారంభించాలిగాని యిటుపైని యెంతమాత్రం ఆలస్యం చెయ్యగూడదు. కాబట్టి యీదిగువ కార్యక్రమం రాంఘరు కాంగ్రెసుమహాసభలో ఆమోదించబడవలెను.

1. దేశంలో అన్ని కాంగ్రెసుసంఘాలున్నూ వెంటనే మిక్కిలి చురుకుగా పనిచేయడానికి ప్రారంభించవలెను. 2. ముస్లిములు మొదలైన అన్ని అల్పసంఖ్యాకసంఘాల ప్రజలకున్నూ నిజస్థితిని తెలిపేనిమిత్తం ప్రచారం అధికంకావు జరుగవలెను. 3. దేశమందంతటా ప్రతిగ్రామంలోను కూడా వలంటీరుదళముల నేర్పరచి వలంటీరులకు ట్రెయినింగు నియ్యవలెను. 4. విద్యార్థులు కూడా సత్యాగ్రహంలో పాల్గొనవలెనని వారికి బోధించడానికి కూడా బాగా ప్రచారం చెయ్యవలెను. 5 రైతులు కార్మికులూ వేలకొలదిగా సత్యాగ్రహంలో చేరడానికి తగిన దేర్పాటులను చెయ్యవలెను. 6. బ్రిటిషు దేశమునుంచి వచ్చేసరుకులను భారతీయులెవరూ బహిష్కరించే నిమిత్తంకూడా ప్రచారం చెయ్యవలెను. 7. పన్నులను శిస్తులు (రెంటు) చెల్లించగూడదని ప్రజలకు బోధించవలెను. కార్మికులు జనరలస్ట్రయికు చెయ్యవలెను. రాజకీయులుగాకూడా స్ట్రయికుచెయ్యవలెను." నిర్మాణ కార్యక్రమము జరుగుచూనానో యీ కార్యక్రమమును కూడా జరుపవలెను." అనే తీర్మానం ఆమోదింపబడినది

భారత కాంగ్రెసుసంఘ సభలో మంత్రివర్గమును గురించిన తీర్మానాలు

రాంఘరు, మార్చి 14:—

"1. సింధులో సుక్కూరు అల్లరులు, మంజల్గాను గురించి సింధు దౌరతనం వారిపద్ధతి పీటివల్ల సింధులో ప్రజల అర్థప్రాణాలకు యిపుడు రక్షణ యెంతమాత్రం లేదు. 2 సింధు అసెంబ్లీ కాంగ్రెసు పార్టీవారు అవసరమయితే జాతీయ పార్టీవారితో గాని ప్రజాపార్టీవారితో గాని కలిసి స్థిరమయిన మంత్రివర్గము నేర్పరచవలెను. సింధులో ప్రత్యేకపరిస్థితిని తేర్పడ్డవిగనుక సింధు కాంగ్రెసువారు అవసరమయితే మంత్రిపదవులనుకూడా స్వీకరించవలెను.

3. కనీసం సంవత్సరానికి పక్కసారయిన సింధులో భారత కాంగ్రెసు సంఘసభ జరుగవలెను." అనే తీర్మానాలను రాంఘరులో భారత కాంగ్రెసు సంఘసభలో వుపపాదిస్తానని సింధు అసెంబ్లీ కాంగ్రెసు సభ్యులలో వకలైన పమానిగారు భారత కాంగ్రెసు కార్యాలయం వారికి వ్రాశారు. (అ. ప్రె.)

పట్టుమిల్లు సమ్మెముగియుట

బొంబాయి, మార్చి 14:—

బొంబాయి పట్టుమిల్లు పనివాండ్రు, ధరల వృద్ధి అలవెన్సుకొరకు చేసిన సమ్మెకట్టు నేడు ముగిసెను. తగవు మధ్యవర్తుల పరిష్కారమునకు పంపబడినందున పనివారు సంతృప్తిచెందిరి. కొని ఒకమిల్లులో యజమానులు, పనివారు ఆరు నెలలలోగా తిరిగి సమ్మెకట్టరని నాగ్దానము చేసినగాని పనిలో చేర్చుకొనమన్నందున పనివారు పనిలో చేరలేదు.

నేతిపనివారి జనరలుసమ్మెకట్టు ఆపేలోనసాగుచున్నది. ఒక్కడు మాత్రము నిరాటంకచేయుచున్నందున పోలీసువారిచే అరెస్టుచేయబడెను. (అ. ప్రె)

మైసూరు కాంగ్రెసువాదులపై చర్య

బెంగుళూరు, మార్చి 13:—

మైసూరు హైకోర్టు ప్రధానన్యాయమూర్తి సర్ డి. రలీగారు, కె. పట్టాభిరాముని, కె. సంగిరామయ్యగార్లు అర్జీ కేట్లు మేజిస్ట్రేటు ఉత్తరువులను ఉల్లంఘించినందుకు, వారిచేర్పును న్యాయవాదులజాబితానుండి తొలగించిరి.

పీరిరువురు మైసూరు కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు. వీరిరువురు శాసనోల్లంఘనమే కార్యవిధానముగాగల రాజకీయపక్షమునకు చెందినవారనుటచే, యిక్కడుండు మేజస్ట్రేటు ఉత్తరువులను ఉల్లంఘించమని వాగ్దానము కోరితినియు, వారు అంగీకరించనందున యిట్లు చేయవలసి వచ్చినదనియు ప్రధాన్యాయమూర్తిగారు తెలిపిరి. (అ. ప్రె.)

జర్మనీ-ఇటలీ బొగ్గు ఒడంబడిక

రోము, మార్చి 13:—

సీలియరు ముసులోని వానరి చెనుటాపుల సంప్రదింపుల ఫలితంగ జర్మనీ ఇటలీకు బొగ్గును గూర్చి ఒడంబడిక కుదిరెనని ప్రభుత్వమువారు ప్రకటించిరి. ఇకముందు జర్మనీనుండి బొగ్గు ఇటలీకి రైలుబండిగ వచ్చును. కావలసినదంతా జర్మనీనుండియే వచ్చును. (రూటరు)

లాహోరు, మార్చి 13:—

రష్యా పరిపాలనక్రింద నున్న బోలందు నందు ప్రజలు క్రొత్తగా అనాటి పరిస్థితులకు అలవాటు పడుచున్నారని కామ్రేడ్ సర్దారు బల్వంతుగారు తెలిపిరి

ఈపథకు ఆచార్య సత్యేంద్రనాథుగారు అధ్యక్షత వహించారు. (అ. ప్రె.)

నాజీ అధికారం అంతరించాలి

(*)

అంతవరకు యూరోపులో స్వేచ్ఛ యుండదు

లండను, మార్చి 13:—

సర్ బాసు సైమనుగారు చేసినలు లిబరలు పెడరేషను క్లబ్బునందు ఉపన్యసించుచు, మేము పునాదివేశామని చెప్పేవరకు యూరోపులో భావిశాంతి సౌధమును నిర్మించుటగూర్చి ప్రజలు ఊరక నమ్మించి శక్తివృథాచేసుకొనరాదని హెచ్చరించిరి. నాజీ అధికారం అణచివేయబడిన గాని యూరోపులో యికముందు స్వేచ్ఛాజీవి యుండజేరదు జక్కులకు, పోలండుదేశీయులకు స్వాతంత్ర్యమొసంగిన గాని శాంతి యుండదు. ఇకముందు నాజీ దురాక్రమణ జరుగదను ఆభయముండదు. హిట్లరు యిదివరకు వాగ్దానములు తప్పెనుగావున నీయిపుడు నోటిమాటలు చాలవు. కావున హిట్లరు అతని అనుచరులు అధికారంలో ఉన్నంతకాలము యెట్టి ఒడంబడికయు కుదురు" దని మనలో అత్యంతమితవాదిగూడ చెప్పగలడు! అని నుడివిరి. (రూటరు)

సైనికుని అపీలు

లండను, మార్చి 13:—

హెర్బర్టు రోనాల్డు సాండు ఫర్డు అను సైన్యంలో ఇంజనీరు 1934 లో పోర్జరీ, మోసము చున్నను ఐదు నేరములకై కోర్టు మార్షలు శిక్ష, ఉద్యోగమునుండి తొలగింపబడెను. దానిపై అర్మీ కౌన్సిలుకి అపీలు చేయగా నాల్గు నేరములు తొలగించి, ఐదో, నేరంపై శిక్ష ఖాయపరచెను. దానిపై అపీలు కోర్టులో నేడు అపీలుచేయగా తమకు తీర్పు చెప్పఅధికారం లేదని నిరాకరించబడెను. నాల్గు నేరములు తొలగింపబడినందున శిక్ష తగ్గింపవలెనని.- అతని తరపున వాదించబడెను.

(రూటరు)

రష్యా-జపాను సంబంధములు

ఇకముందు చీనాలో యుద్ధం అతిశయించును

టోకియో, మార్చి 13:—

రష్యా-ఫిన్లాండు ఒడంబడిక ఫలితంగా దూర ప్రాచ్యదేశమున జాపాను-రష్యా సంధి రాయబారములు స్తంభించి పోవును. జపాను యింకముందుచట తీక్షముగ పనిచేయునని నిచినిచి షింభూము పత్రిక దెల్పుచున్నది.

రష్యా యికముందు చీనాలోని చంగకింసు ప్రభుత్వమునకు ఎక్కువ తోడ్పడునని చోగాపో పోగియో పత్రిక సూచించుచున్నది.

ప్రధానిప్రకటన

జపాను ప్రధాని జపాను చీనా మంచూకో దేశములకు యికముందుండు సంబంధము గూర్చి వీర్ఘ ప్రకటన గావించిరి. ఈ మూడు దేశములు ఆర్థిక సహకారముతో కమ్యూనిస్టుల దాడిని ఎదుర్కొనుటకు సమర్థతగ నుండగలవు. చీనా స్వాతంత్ర్యమును స్వేచ్ఛను జపాను గౌరవించును

టోకియో, మార్చి 13:—

ఫిన్లాండు, రష్యా చేయుంగ కాయిచేకుగారి ప్రభుత్వముపై దాడిమాత్రము, చీనాలోని కమ్యూనిస్టు అనుకూలురు జపాను ప్రతికూలురు కట్లు తెరచి నిజం తెలుసుకొన గల్గునంతవరకు, కొనసాగును" అని ప్రధాని తెలిపెను.

ఫెంచివారి జప్తు

"కైకౌనుమారు" అను 5350 టన్ జపాను స్టీమరు బాంగకాకు నుండి టపాలు తెచ్చుచుండగ, ఫ్రెంచి అధికారులు పైగాను పడ్డదానిపై జప్తుచేసి టపాలు తీసుకొని పోయిరి. (రూటరు)

4 లక్షల మంది నిరాశ్రయులైరి

హెల్సింకి, మార్చి 14:—

సిన్నిషు యుద్ధమువలనను, సంధివలనను 4 లక్షలమంది నివసించుటకు గృహములు లేక అల్లాడుచున్నారని అంచనా వేయబడెను. (రూటరు)

శ్రీ భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ

భద్రాచలం, మార్చి 13:—

ఈసంవత్సరం తుపానుగాలికి శ్రీరాములవారి ధ్వజస్తంభము పడిపోయినందున బందరుపట్టణ వాసులయిన సు. రా. శ్రీ జల్లు వెంకటసుబ్బారావుగారనే వైశ్యపుంగవులు తిరిగి నూతన ధ్వజప్రతిష్ఠను జరిపించుచున్నారు. యీ ప్రతిష్ఠ శ్రీ ప్రమాది సం॥ర ఫాల్గుణ శుద్ధ పాడ్యమి ఆదివారం ప్రారంభముగా పంచరుండలివిధానముతో పంచాహ్నికదీక్షగా జరుపబడుచున్నది. శ్రీ ఫాల్గుణ శు 6 శుక్రవారం (ది 15-3-40 తేదీ) ఉదయం గడియల 9-58 లకు (సరిఆయిన గం. 1-2) లకు రోహిణీనక్షత్ర యుక్త వృషభలగ్నమందు స్థంభ ప్రతిష్ఠ జరుగగలదు. కాన భక్తులసువారందరు తన్మయమయమున కిచ్చటికి విచ్చేసి, పుణ్యవమును చేతనందుగా సేవించి యజమాని వారిశ్వదించి శ్రీరాములవారి కృపవలన సర్వాభీష్టములను యిహపరసౌఖ్యములనుపొంది తరించెదరుగాక యని మిక్కిలి ప్రార్థించుచున్నాము. అని దేవాలయ అధికారి చెలుకూరు శాయన్నగారు వ్రాయుచున్నారు.

92 యేండ్ల యువతి

ఇంకను ఆరోగ్యముగా నుండుట

ప్రతి ఉదయము క్రూశ్చెక్ సాల్టు వేసుకొనును

"క్రూషన్ సాల్టువలన నాతండ్రి పొందిన ఫలితములకు" అని శ్రీమతి ఏ. కే. డబ్లియు. వ్రాయుచున్నది. "కృతజ్ఞత తెలియజేయుట నావిధి యని తలంచుచున్నాను. అది నిజముగా యింద్రజాలము వంటిది. నాతండ్రికి వయసు 92 యేండ్లు అయినను అతడికను మంచి ఆరోగ్యముగా నున్నాడు. అతడు అటునిటు చాల చురుకుగా నడవగలడు. మెట్లమీదినుండి క్రిందికి పైకి పరుగెత్తును. అతడు యెల్లప్పుడు ఉత్సాహముగానుండి ఒకసారియైన బలహీనత చెందకుండుటకు అతనిస్నేహితులు ఆశ్చర్య మొందెదరు. ప్రతిఉదయము నెందటి టీ కప్పులో క్రమము తప్పకుండా క్రూషన్ సాల్టు నిత్యమోతాదు కారణమని అతడు వారికి బదులు చెప్పుచుండును. మేము మా స్నేహితు లందరికి క్రూషన్ సాల్టు శిఫారసు చేయుచున్నాము. నా ఉద్యోగములో యేకుటుంబము కూడ క్రూషన్ సాల్టు లేకుండ యుండగూడదు."—(శ్రీమతి) ఏ. జే. డబ్లియు.

చాలమంది అకాలవృద్ధాప్యము చెందెదరు. ఎందువల్లననగా, వారు ఆరోగ్యమునకు ఒక ముఖ్యమైన విషయమునుగురించి నిర్లక్ష్యమొనర్చెదరు. అది దేహములోని మలినమును పోగొట్టుకొనకుండుట.

తరువాత వారు క్రూషన్ సాల్టు అభ్యాసమును ప్రారంభింతురు. వారి జీవితములో బహుశః మొదటిసారి దేహములోనున్న మలినమునంతయు ప్రతిదినము పోగొట్టుకొనుచుందురు. రక్తనాళములు శుభ్రపడును. లివర్ మూత్రకోశములు చురుకుగా పనిచేయు మొదలుపెట్టును. ఆరోగ్యప్రదమైన క్రొత్తసెత్తురు దేహములో ప్రవహింపదొడగును. శరీరములోని ప్రతిభాగమునకు ఆరోగ్యము బలము చేకూరును.

క్రూశ్చెక్ సాల్టును ప్రతి మందుల దుకాణములోను స్టోరులోను బజారులోను దొరకును.

శ్రీ॥ శ్రీ॥ మైనంపాటి నరసింహంపంతులుగారు

ఒంగోలు, మార్చి 12:—

ఒంగోలు న్యాయవాదిసంఘాధ్యక్షులగు శ్రీయుత మైనంపాటి నరసింహంపంతులుగారు నిన్నసాయంత్రం 4½ గంటలకు వారి ఇంటివద్ద 57వ సంవత్సరమున అకస్మాత్తుగా స్వర్గస్థులైరి. వీరు 1912 సం॥లో ఒంగోలు ప్లీడరుగా ప్రవేశించిరి. ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశంపంతులుగారి మేనల్లుడు. గుంటూరుమండలమున మోగాభ్యాసములో వీరికి శిష్యగణము చాలామంది విద్యార్థులు గలరు. ప్లీడరీలో చేరకమున్న ఉపాధ్యాయ వృత్తిలోనుండి విజ్ఞానచంద్రికా గ్రంథమండలివారి ప్రచురణలలోని "భౌతికశాస్త్రము"ను శాస్త్రగ్రంథమును తెలుగున రచించిరి.

వీరి గౌరవార్థము స్థానిక సి. వి. ఎన్. క్లబ్బు మూయబడెను. నేడు న్యాయవాది సంఘమువారును, పైక్లబ్బువారును సమావేశమయి పరామర్శ తీర్మానములుచేసిరి. మునసఫుకోర్టులో బ్రహ్మశ్రీ జడ్డు లింగయ్యపంతులుగారి ఎదుట శ్రీ ఒంగోలు ముని సుబ్రహ్మణ్యంగారు, ప్రేమరసింహంగారి అకస్మిక మరణమునకు పరితాపమును సెలిపుచ్చగా కోర్టువారుకూడ తమపంతాపమును తెలిపిరి.

శ్రీ నరసింహంగారికి భార్య నల్గురుపుత్రులు నల్గురు పుత్రికలు, సోదరులు కలరు. నేటిఉదయము దహనసంస్కారము జరిగెను. పెక్కురు న్యాయవాదులు, పురప్రముఖులు, అనురాగమును గౌరవమును ప్రకటించిరి. (స్వ. వి.)

ఆంధ్రరాష్ట్ర ఉత్కర్షసమావేశము

పాలకొండ, మార్చి 12:—

నిన్నటి రాత్రి 8 గంటలకు ఆంధ్రరాష్ట్ర ఉత్కర్ష సమావేశ కార్యనిర్వాహకవర్గ సభ్యులు శ్రీ. వై. వి. ఎ. భాస్కరరావు మహాశయులు. వారి అధ్యక్షతను సమావేశమై ప్రస్తుతము మద్రాసు పరగణాలో ఉన్నటువంటి ఒరియా ప్రాంతములను ఒరిస్సా పరగణాలో చేర్పించగలందులకు వచ్చే రాంఘరు కాంగ్రెసుమహాసభవారినికోరిరి. ఒరియా భాషకూడ యిటుపైని కరెన్సీనోట్లపై ముద్రించబడునందు భాషలలో చేర్పించ గలందులకు రిజర్వు బ్యాంకు గవర్నరు వారిని కోరిరి. (స్వ. వి.)

ఇటలీసైన్యం వృద్ధి

రోము, మార్చి 13:—

ఛేంబరులో యుద్ధవ్యయము గూర్చిన ప్రతిపాదనపై మాట్లాడుచు, యుద్ధావసరమునను పరించి లిబియాపరిహద్దుల రక్షణ ఘట్టి చేయబడును. 10 లక్షలమంది సైనికులు ఎక్కడికంటే అక్కడికి పోవుటకు సిద్ధముగ నుంచబడుదురని సీనరు పొడ్డుగారు తెలిపిరి. (రూటరు)

మంగళగిరి చందాదారుల కొక మనవి

మా ఆంధ్రదైనిక పత్రిక - సచిత్ర వారపత్రిక మరి భారతి మాస పత్రికలను వారి స్వంతబాధ్యతపై పైస్థలమున విక్రయించుటకు శ్రీయుత పి. విశ్వేశ్వరరావుగారి స్థానే శ్రీయుత వెనిగండ్ల శేషతారామయ్యగారిని 14-3-40-వ తేది మొదలు మా న్యూస్ వెండరుగ నియమించి నారమని తెలియ చేయడమైనది.

మేనేజరు.

ఆంధ్రపత్రిక
1940 వ సం॥ మార్చి నెల 14 వ తేదీ
గురువారము

ఫిన్లాండు సంధి

ఫిన్లాండు యుద్ధము ముగిసినది. మూడు నెలలకుపైగా అసమాన ధైర్య సాహస పరాక్రమములతో శత్రుల నిలువరించి పోరాడిన ఫిన్నిషు ప్రజలు తుదకు లొంగిపోక తప్పినది గాదు. ఫిన్లాండు 35 లక్షలు ప్రజలు మాత్రమే గల చిన్న దేశము. దీని నెదిర్చిన రష్యా 17 కోట్ల జనాభాగల విశాల మగు దేశము. ఇదిగాక, రష్యాకుగల ఆర్థిక సంపత్తి ఆయుధసామగ్రి అనల్పము. ఫిన్లాండును కట్టివిలేవు. ఇట్టి అసమపోరాటమున, ఫలితమును గురించి సంశయమున కెవుడును అవకాశముండజాలదు. ఈ విషయము ఫిన్నిషు నాయకులూహించజాలనిదిగాదు. అట్టిదారి వీరసలీ యుద్ధమునకు దిగుటయే ఆశ్చర్యకరమగు విషయము. ఫిన్నిషు విదేశాంగ మంత్రి టానరు గారు నిన్న వెల్లడించినటుల, రష్యా నిజముగ యుద్ధమునకుదిగదను నమ్మకమే, ఫిన్నిషు ప్రభుత్వము అవలంబించినవైఖరికి కారణమై యుండును.

ఈ పోరాటమువలన ఫిన్లాండునకు అపారమైననష్టము గల్గినదని అంగీకరింపకతప్పదు. అనవసరముగ వేలకొలది యువకులుహతులైరి. పట్టణములన్నియు నాశనమైపోయెను. పరిశ్రమ లన్నియు శిథిలమయ్యెను. భగ్నదృశ్యము తప్ప దేశమునం దేచటను జీవము గన్పించుట లేదు. తుదకు మొదట అడిగిన దానికంటె ఎక్కువయైనగి, యుద్ధమునుండి తప్పించుకొని బయటపడవలసి వచ్చెను. ఇట్టి అసమ పోరాటమునకు సిద్ధపడినందులకు ఫిన్నుల సాహస ధైర్యముల నితరులు ప్రశంసింపవచ్చును. స్వాతంత్ర్య తృష్ణానిరతిని సంస్తుతింపవచ్చును. వీరి శౌర్యపరాక్రమముల భావితరముల వారు సంస్మరించెదరని పల్కవచ్చును. కాని నేడు భగ్నశేషములై యున్న ఫిన్నిషు ప్రజల కివి ఎంతవరకుసంతృప్తి నొసగగలదనువిషయము సందేహము.

ఫిన్లాండు ఈ విధముగ లొంగిపోవలసివచ్చుటకు స్వీడను అవలంబించిన వైఖరియే కారణమని తెలుపబడుచున్నది. ఫిన్లాండున కింత పరకును ఆంగ్ల, పరాసు దేశములు అపారమగు యుద్ధసామగ్రిని సహాయము మొనర్చుచుండెను. అది చాలదని తలయంగనే తమ సైన్యముల నంపుటకుసూడ సిద్ధపడెను. ఇందుకు ఆంగ్ల, పరాసు దేశము లెంత ఆతురతతో నుండినదియు పరాసు ప్రధాని ప్రకటనవలన దెలియగలదు. కాని ఆసైన్యములను తమ దేశమునుండ బోవిచ్చుటకు స్వీడను అంగీకరింపలేదు. ఇందుకు స్వీడనును సంరక్షణమునుటకు ముందు ఈసందర్భమున స్వీడనుయొక్క చిత్తము సూడ గమనించవలసియున్నది. ఆంగ్లపరాసు సైన్యములను తమ దేశము నుండ పోనిచ్చినయెడల, ఫిన్నిషు యుద్ధము, మిత్రమండలి- రష్యా యుద్ధముగ పరిగణింపబడవచ్చును. జర్మనీ అపుడు తటస్థముగ నుండజాలదు. అట్టి పరిస్థితులలో తాను రష్యావైపున చేరి ఫిన్నిషు యుద్ధమున జోక్యము గల్గించుకొనవలసి వచ్చునని జర్మనీ ఇదివరకే ప్రకటించెను. వీనిఫలితముగ స్వీడను నార్వేలు యుద్ధమున కీడ్వబడుటయె గాక, ఆదేశములే యుద్ధరంగములగు పరిస్థితు లేర్పడును. తమ దేశమంతయు భస్మీపటలమగును. స్వీడను ఇట్టి ఉపద్రవమును దెచ్చిపెట్టుకొనుటకు అంగీకరింపనిదో, నిందించుటకు వీలులేదు. ఈ చిక్కులకుదోడు ఆంగ్లపరాసుప్రభుత్వములు ఫిన్లండునకు సైనికసహాయ మొనర్చుటకు గావించిన ప్రయత్నములు, ఉత్తరరంగమున మిత్రమండలివారు తమ స్వంత యుద్ధమును సాగించు ప్రయత్నములుగ అనుమానింపబడుట విషాదకరము.

సోవియటు - ఫిన్నిషు సంధివలన ప్రపంచ రాజకీయ పరిస్థితులను ఏరోపామహాసంగ్రామము వ్యవహారములును ఎక్కువగ మార్పు చెందునని చెప్పుటకు వీలులేదు. దీని ఫలితముగ, ఫిన్లాండును, స్కాండినేవియా రాష్ట్రములును, రష్యా జర్మనీల చేతులలో నిదివరకు కంటె నెక్కువగ చిక్కుకొనిన వను విషయము నిజమే. అందుచే నీదేశములనుండి జర్మనీకి ముడి సరకులు లభింపవచ్చును. యుద్ధమునుండి విముక్తమైన రష్యా, తన కిక కావలసిన సరకుల నన్నిటిని ధారాళముగ సమకూర్చుకొనగలదని హిట్లరు సంతసింపవచ్చును. కాని ఈ యాశలు పూర్తిగ ఫలప్రదములగునని భావించుటకు వీలులేదు. యుద్ధమున రష్యా విజయ మందినను అయుధసామగ్రి మందును, సైనికబలమునందును అపారముగ నష్ట మందినది. సైనిక ఆర్థిక నిర్మాణమున అనేకలోటులు బయల్పడినవి. వీనిని సవరించుకొనినసేగాని రష్యా జర్మనీ కెక్కువ సహాయ మొనర్చజాలదు. అందుకింకను చాలకాలము పట్టును. రష్యా ఆ విధముగ కార్యనిమగ్నమై యుండుటచే ఈ సంధివలన బాల్కను రాష్ట్రముల వ్యవహారములందుగూడ మరికొంత కాలమువరకెక్కువ మార్పు లుండవని తలంపవచ్చును.

సంధిషరతుల గాంచిన యెడల, రష్యా ఫిన్లాండును తేలికగ వదలిపెట్టలేదని స్పష్టపడగలదు. దీనివలన ఫిన్లాండునందలి పదవభాగమును రష్యా తీసుకొనుచున్నది. ఈప్రాంతము లన్నియు, రష్యాదేశపు ఆత్మరక్షణ కవసరమైనవనియు, అందుచే తీసుకొనుచుంటిమి గాని, రాజ్యవాంఛతో గాదనియు, సోవియటులు దెలుపుచున్నారు. అవి రష్యారక్షణకు అవసర మనుట నిజమే గావచ్చును. అంతమాత్రమున ఇతరుల దేశము నాక్రమింప దలపెట్టుట సమర్థనీయము గాజాలదు. ఫిన్నిషు దండయాత్రయందు రష్యా విజయమును సాధించుకొనినను, ప్రపంచమునం దిదివరకున్న ప్రతిష్ఠను అభిమానమును చాలవరకు గోల్పోయెను. ఈ విషయమును గమనించినయెడల, రష్యాకీ యుద్ధమున సమకూడిన లాభముకంటె నష్టమే యధికమని అంగీకరింపక తప్పదు. ఏది యెటులైనను ఈ సంధివలన మరికొంత అనవసర రక్తపాతము తప్పినందులకు ఎంతయు సంతసింపవలసియున్నది. ఇకనైనను ఫిన్లండు ప్రజలు తమ శక్తినంతను నిరాందోళనగ దేశ పునర్నిర్మాణమునకు వినియోగించుకొను నవకాశమును భగవంతుడు ప్రసాదించునని ఆశించెదము.

శ్రీనివాసఅయ్యంగారి ఆరోపణలు

శ్రీమాన్ యస్. శ్రీనివాస అయ్యంగారు మొన్న బందరులో గావించిన ఉపన్యాసమునందు అనేక ముఖ్య సమస్యలనుగూర్చి చర్చించిరి. అందులో కాంగ్రెసును విమర్శించిరి. కాంగ్రెసువారు మంత్రిపదవులకు వచ్చినతర్వాత మత కక్షలు, పార్టీకక్షలు హెచ్చు చేసిరనిరి. ఇది సత్యదూరము. ఇతరులు కొంత మంది మతముపేరిట అలజడి జరిపిన మాటనిజమే. కాని, అది కాంగ్రెసువారి పరిపాలనావిధానమువల్ల జరిగినదనుట న్యాయము కాదు. కాంగ్రెసువారు మంత్రిపదవులు ఆక్రమించుటకు పూర్వము, కొంతమంది వ్యక్తులు అధికారము చలాయించుచుండిరి. వీరు పూర్తిగ కులతత్వముల పేరుతో పరిపాలన సాగించిరి. కాంగ్రెసువారు అధికారమునకు రావడముతోడనే వీరికి అధికారప్రాబల్యము తగ్గి, అనామకులవుటకు సిద్ధమైరి. ఆయపాయము తొలగించుకొనుటకు మతవిద్వేషముల వ్యాపింపచేయుటకు ప్రారంభించిరి కాంగ్రెసు మంత్రివర్గముల పరిపాలనాకార్యముల వాని నంటగట్టిరి.

శ్రీమాన్ అయ్యంగారు కాంగ్రెసు మంత్రివర్గములపై ఇంకనూ ఎన్నెన్నో నిందలు మోపినారు అది చేయలేదు, ఇది చేయలేదని విమర్శించిరి. కాంగ్రెసువారు అధికారమునందున్నది బహుకొద్దికాలము. దేశమునందున్న లోపము లన్నియు ఒక్కసారిగ మంత్రరూపముగ మాయము చేయుటకు వారు దేవతలుకారు. శ్రీనివాస అయ్యంగారి రిట్టి ప్రచారమునకు సిద్ధపడుటమాత్రము భావ్యముగ లేదు.

లండను దురంతము

నిన్నటిరాత్రి లండను నందలి కాక్స్టను హాలునందు జరిగిన దురంతమును గూర్చి విచారింపనిభారతీయు డుండడు. ఈ చర్యలో హంతకుని ఉద్దేశ మేమై యుండునో తెలియదు. అది రాజకీయము మాత్రము కాదని నమ్మెదము. అట్లయిన, ఈపద్ధతులు భారతసమస్యా పరిష్కారమునకు ఏ మాత్రము తోడ్పడజాలవు. అంతేగాక మోసు మిక్కిలి హానికరముకూడను. దౌర్జన్య పద్ధతులను, ముఖ్యముగా నిన్న జరిగిన దురంతమును భారతీయులందరు, ఖండించెదరు. ఈ కృత్య మొనర్చినయతను మతిభ్రమణ కలిగినవా డై యుండవచ్చును. లేని ఎడల ఇట్టి పని చేయజాలడు. ఇంగ్లండు ప్రభువు మొదలైనవారు త్వరలో ఆరోగ్యమును పొందెదరని ఆశించెదము.

సర్ మైకేలు ఓడ్వయరు హత్య

ఇండియామంత్రి జెట్లెండుకు తుపాకిగుండు దెబ్బ

మరి ఇద్దరు పూర్వగవర్నరులకు గాయములు

ఇండియా ఆసోసియేషను సభలో భారతీయుని అకార్యము

లండను, మార్చి 13: —

ఇదివరకు పంజాబు గవర్నరుగా నుండిన సర్ మైకేలు ఓడయర్ గారు నేటి రాత్రి ఇండియా ఆసోసియేషను సభలో భారతీయునిచే కాల్చి చంపబడెను. తుపాకిగుండ్ల వలన ఇండియా మంత్రి జెట్లెండు ప్రభువుకు గూడ గాయములు తగిలెను. జెట్లెండు తుపాకి గుండ్లు రాచుకొని పోవుటవలన స్వల్పగాయములు మాత్రము తగిలెను. ఇదివరకు పంజాబు లెఫ్టినెంటు గవర్నరుగా నుండిన సర్ లూయీడెన్ గారును బొంబాయి గవర్నరుగా నుండిన లామింగ్టన్ ప్రభువును కొద్దిగా గాయపడిరి. జెట్లెండు ప్రభువు ప్రక్కన నిలుచుండియున్న బ్రిగేడియర్-జనరల్ సర్ హెన్రీ సైక్సు గారు గాయపడలేదు. లండను నందలి కాక్స్టన్ హాలు సభలో ఈ దురంతము జరిగెను.

నల్లని పొట్టి కురుచ భారతీయు డొకడు పత్రికా ప్రతినిధులు కూర్చుండిన బల్లవద్దకు వచ్చుట గానవచ్చెను. వరుసగా నాల్గు గుండ్లు కాల్చబడెను. సర్ మైకేలు ఓడయరుకు వక్షస్థలముపై బలముగ గాయములు తగిలి పడిపోయెను. జెట్లెండు ప్రభువు తన అధ్యక్షపీఠము ప్రక్కన వ్రాలెను. లామింగ్టన్ గారికిని, సర్ లూయీడెను గారికిని గాయములు తగిలెను.

తుపాకి పట్టుకొన్న ఒకడు 'దారివదలుడు' అని యరచుచు క్రిక్కిరిసి యున్న జనముగుండ క్రిందతలుపు వద్దకు త్వరితగతిని వెళ్లెను. ఒక్క నిమిషము త్రొక్కిడిజరిగెను. కాని యిరువురు అతనిపై దుముకి పట్టుకొనిరి. సభలో 150 మంది యుండిరి. 2½ గంటలవరకు వారిని బయటికి వెళ్లి నివ్వలేదు. టెలిఫోను ద్వారా మాట్లాడనివ్వలేదు సభచుట్టు పోలీసులు కాపలాయుండి సభలోనున్న అందరినుండి వాఙ్మూలములు పుచ్చుకొనిరి.

జట్లండు ప్రభువు
(ఇండియామంత్రి గుండుదెబ్బచే గాయపడెను.)

జెట్లెండు ప్రభువు యిట్లు చెప్పెను:—

నాకు దగ్గరగా చప్పుడయ్యెను. తరువాత ప్రక్కయొకలలో నొప్పి పుట్టెను. నేను పడిపోతిని పడిపోయిన తరువాత యింకొ తుపాకుల మ్రోత నాకు వినబడెను. ఆ సభ్యత్రికి వెళ్లిన తరువాత జెట్లెండు ప్రభువు ధరించిన వస్త్రములలో నొక తుపాకిగుండు కనబడెను.

హత్య వివరములు

నేటి సాయంకాలము కాక్స్టన్ హాలులో ఈస్టిండియా ఆసోసియేషను సభ జరిగెను. సభకు జెట్లెండుప్రభువు అధ్యక్షతవహించెను. ముఖ్య ప్రాధ్యక్షదేశముల వ్యవహారములలో బాగుగా తెలిసిన సర్ హెన్రీ సైక్సు ఆఫ్గనిస్థానమునుగూర్చి ఉపన్యసించుచుండెను. ఉపన్యాసము పూర్తియై వందనసమర్పణము గూడ పైన తరువాత 4, 5 తుపాకిగుండ్లు ప్రేల్చబడెను. మొదట ఈ గుండ్లు వేదికమీదికి కాల్చబడెను. తరువాత సభలోనున్నవారిపై కాల్చబడెను. కాల్పులు జరిగిన తరువాత నేను చూచిన అతడు పారిపో బ్రయత్నించెను. కాని ఐరోపీయులతనిపైబడి క్రిందనోరిరి. పోరాటము జరిగెను. చాలమంది అతనిపై కూర్చుండిరి. తరువాత సభికులు మరియొకగదిలోనికి తీసుకొని పోబడిరి.

హంతకుని అడ్డగించిన ఆంగ్లబాలిక ధీరత్వమును సర్ హన్రీసైక్సుగారు చాల కొనియాడిరి. సభికుల నిబ్బరమును గూడ ఆయన కొనియాడెను. హంతకు డేని చెప్పబడు నతడు గూర్ఖావారు లచే పరివృతుడై పోలీసుకారులో కానన్ గో పోలీసుస్టేషనుకు గొంపోబడెను.

సర్ మైకేలు ఆఖరుమాటలు

సభలో అపుడు 12 మంది భారతీయులుండిరి సభ పూర్తియనువరకు నేమియు జరుగలేదు సర్ లూయీడెనుగారు స్వల్ప గాయములతో వెస్టుమినిస్టరు ఆసుపత్రికి తీసికొనిపోబడిరి. మైకేలు ఓడయరుగారు వక్షస్థలములో రెండుగుండ్లు తగిలెను. తన యిల్లు వచ్చివెళ్లుటకు మూడు వల్లివచ్చెదను, 5 గంటలకు ఫలహారమున కైవత్తుము అని సర్ మైకేలు చెప్పిపోయెను. 3½ అడుగుల ఎత్తు వేదికపై నుండి ఉపన్యాసకులు ఉపన్యసించు నుండిరి రివాల్వరునుండి పడిన వట్టిపోటాలు పోలీసుల వశము చేయబడెను. తరువాత జరిగిన విచారణలో స్కాట్లెండు యార్డు అధికారు లందరు వాల్గొనిరి. సర్ మైకేలు ఓడయరుశవపరీక్ష లేపు జరుగును. సర్ మైకేలుగారి ఏకైకపుత్రుడు కాలిఫోర్నియాలో నున్నాడు. సర్ మైకేలు ఓడయరు మిత్రుడొకడు ఓడయరుగారి భార్యకు టెలిఫోను చేయగా నామె వెంటనే తన యింటినుండి వెస్టుమినిస్టరుకు వెళ్లెను.

సభలోనున్న వైద్యులు చెప్పిన విషయములు

ఈ దురంతముజరిగినప్పుడు సభలో చాల మంది యుండిరి. జట్లెండుపు రెండు గుండుగుర్తులుండెనని వారిలో నొకడు చెప్పెను. ఒకటి చాల పైగాపోయెను. మరియొకటి చాలలోతుగా గ్రుచ్చుకొనలేదు. లామింగ్టనుకు చేతిలో దెబ్బ తగిలెను. వెంటనే సభలోనివారు రక్తము యెక్కువగాపోకుండ కట్టుకట్టిరి. సర్ లూయీడెనుగారికిగూడ చేతిలో దెబ్బతగిలెను. సర్ హన్రీ సైక్సుగారిపై తప్ప తక్కినవారందరిపైనను తుపాకిగుండ్లు గురిచేయబడెను.

గాయపడినవారి స్థితి

జెట్లెండుప్రభువు, లామింగ్టన్ ప్రభువు, సర్ లూయీడెనుగారలు సుఖముగానున్నారని ఆసుపత్రివారు ప్రకటన గావించిరి. లామింగ్టన్ ప్రభువు కుడిచేయి బ్రద్దలయ్యెను. అతడు సుఖముగా నున్నాడనియు, ఆరోగ్యాభివృద్ధి కలుగుచున్నదనియు తెలియుచున్నది. గాయములకు మందువేసిన తరువాత లామింగ్టన్ ప్రభువు యింటికి వెళ్లగలిగెను. ముదుసలి యైనను గుండు దెబ్బ తాకిడికి ఆయన నిలువగలిగెను.

* * * *

సర్ ఫిరోజ్ ఖానునూన్ సంతాపము

లండను, మార్చి 13:—

సర్ ఫిరోజుఖాన్ నూన్ గారు సభలో నుండిరి. కాని సభ పూర్తి గాకమునుపే వెళ్లిపోయెను. కాల్పుల విషయమై అతనికి తెలుపగా, అతనికి దుఃఖము కలిగెను.

లండను భారతీయుల సంతాపము

ఈ దురంతము విషయమై లండనులోని భారతీయులు సంతాపము దెలుపుచు ప్రకటన గావించిరి. ప్రకటనలో డా॥ కొటియాలు, డా॥ సకేత్ మహమూన్, డా. పి. పి. భండార్కీ, డా॥ వి. ఆర్. దెంగేరీ, ఐరోపాలోని హిందూఅసోసియేషను కార్యదర్శి సంతకములుచేసిరి. ప్రకటనలో నిట్లుకలదు:—

"సర్ మైకేల్ ఓడయరు రాజకీయాభిప్రాయములపను మా అభిప్రాయములకును చాలభేదములున్నను దురంతమునకు మేము సంతాపము దెలుపకప్పదు. ఈవార్త మావలె కాంగ్రెసువారులకుగూడ సంతాపము కలిగించుననుట తథ్యము భారతీయులందరును ఈదుర్మార్గమును తీవ్రముగా ఖండింతురనుటనిశ్చయము.

కామన్సు సభ్యుల సంతాపము

ఇండియా అసోసియేషను కొల్పుల విషయం పార్లమెంటు కామన్సు సభ్యులకు తెలిసినప్పుడు అన్నిపక్షములవారును సంతాపము దెలిపిరి. ఇట్టి అకార్యమును తీవ్రముగా ఖండించిరి. భారతీయులందరును ఈ అకార్యమును ఖండింతురని వారు ఆశించిరి.

మహాత్ముని తీవ్రఖండనము

పూనా ఘాట్, మార్చి 14 —

సర్ మైకేలు ఓడ్వయరు మరణించెనను వార్తయు, జెట్లెండు ప్రభువుకు, లామింగ్టన్ ప్రభువుకు సర్ లూయీడెనుకు గాయములు తగిలెనన్నవార్తయు నాకు అపరిమితమగు దుఃఖము కలిగించినవి." అని కాక్స్టన్ హాలు దుర్మార్గము విషయమై అసోసియేటెడ్ ప్రెస్‌వారు మహాత్మునికి తెలియజేసినప్పుడు గాంధిమహాత్ముడు దెప్పెను.

'సర్ మైకేలుగారి మరణమునకు నేను బాగు భూతి తెలుపుచున్నాను. మరణించినవారు త్వరలో ఆరోగ్యము పొందుదురుగాక యని ఆశించుచున్నాను' అని ఆయన దెప్పెను.

'ఈ పని పిచ్చివాని పనియని నా అభిప్రాయము. ఏ ఉద్దేశ్యముతో చేయబడుచున్నదో అట్టి ఉద్దేశ్యములకు ఈ పనులు విముఖతను కలిగించునని ఋజువైనది. ఈపని రాజకీయ వివేకమునకు భంగకారి కాకుండుగాక యని కోరుచున్నాను.

* * *

అలహాబాదు, మార్చి 14:—

సర్ మైకేలు ఓడయరుగారి హత్యవార్త తెలుపగనే "వినాశకాలే విపరీతబుద్ధి" అని పండిత జవహరిలాలు నెహ్రూగారు నుడిసిరి. (అ. ప్రె)

"చంపదలచలేదు"

లండను, మార్చి 14:—

ఓడయరును హత్యగావించిన అజాదు ఇంజనీరును, హత్య నేరముపై బోస్టిస్ట్రీటుమేజిస్ట్రేటు నారమురోజులు రిమాండులో నుంచబడెను. "నేను చంపదలచలేదు, నిరపరాధ తెల్పుటకట్లు చేసితిని" అని అతడు పోలీసువానితో అనెను.

ఢిల్లీలో సంతాపము

న్యూఢిల్లీ, మార్చి 14:—

కాక్స్టన్ హాలు దురంతమునకు అధికారులును, అనధికారులును గూడ చాల దుఃఖించిరి. అందరును ఈ విషయమే చెప్పుకొనుచున్నారు. రష్యా-ఫిన్నిష్ సంధి చాల ముఖ్యమైనను దాని విషయమై యెవ్వరు మాట్లాడుట లేదు. పంజాబులో సర్ మైకేలు ఓడయరు గవర్నరుగా నుండిన నాటి సంగతులు మరవక, దేశము శాంతముగానున్న సమయమున నిట్టి ఉదంతము జరుగుట కందరును సంతాపించుచున్నారు. సర్ మైకేల్ ఓడయరువంటి సమర్థులు యిట్టిగుర్తు తిపాలసులకు అధికారులు చింతిల్లుచున్నారు. ఇందువిషయమై గాంధీగారు కాంగ్రెసువా రేమందురోయని అందరు తెదురుచూచుచున్నారు.

(అ. ప్రె.)

లండనుపత్రికల ఆగ్రహము

సర్ మైకేల్ ఓడయరు హత్యకును ఇతరుల గాయములకును పత్రికలన్నియు ఆగ్రహముప్రకటించినవి. ఈదురంతమునకును భారతదేశరాజకీయములకును సంబంధము లేదని పత్రికలు వ్రాసినవి.

డెయిలీ మెయిలు

ఈస్టిండియా అసోసియేషను భారతీయులకును భారతదేశములో శ్రద్ధగలఆంగ్లేయులకును మిత్రభావముకలిగించు నుద్దేశ్యముతో స్థాపింపబడెను. ప్రస్తుతము భారతదేశస్థితి శాంతముగా నున్నది. దౌర్జన్యసేవ లేవియు లేవు. విభేదములు మిత్రభావమున ప్రకటింపబడుచున్నవి. ఇట్టి సమయమున నిట్టి ఆకార్యము జరుగుట రాజభక్తికలవారందరికిని సంతాపాతిశయము కలిగించునని డెయిలీ మెయిలు వ్రాయుచున్నది.

డెయిలీ టెలిగ్రాఫు

ఈస్టిండియా అసోసియేషను నిష్కళంక మిత్రభావపూరిత మైనది. ఎవ్వరును ఈ సంఘ సభలో దుర్మార్గము శంకింపపోవుటవలన హంతకునికి అవకాశముకలిగెను- అని డెయిలీటెలిగ్రాఫు పత్రిక వ్రాయుచున్నది. సర్ మైకేలు ఇండియా బిల్లును ప్రతిఘటించిన వారిలో మేటి. అతడు గొప్ప ఉద్యోగి, పెద్దమనిషి అని పత్రిక వ్రాయుచు ఆయనమరణమునకు సంతాపము దెలుపుచున్నది.

డెయిలీ హెరాల్డు

యుద్ధ ప్రారంభమునుండియు భారతదేశములో రాజకీయ వివాదములు యిరుపక్షముల వారి చేతను బాధ్యతతోడను, నియమ నిగ్రహములతోడను జరుపబడుచున్నవి. కాల్పుల పిచ్చివాని పని యను నీకార్యము భారతదేశములో గాని, ఆంగ్లదేశములోగాని గొప్పచేయబడదు. ఇది ఘోరమగు కార్యము, పిచ్చివాని కార్యము-అని డెయిలీ హెరాల్డుపత్రిక వ్రాయుచున్నది.

టైమ్సు పత్రిక

రాజకీయోద్రేకమును పెంచువదేమియు ఉపన్యాసములలో లేకుండెను. నాయకులను హత్యచేయు ప్రయత్నములు ఆంగ్లదేశములో చాల అరుదుగా జరుగుచుండుట అదృష్టము. 80 సంవత్సరములక్రిందట సర్ కర్జన్ వైలీ చంపబడెను. తరువాత యిప్పుడు ఈ హత్య జరిగినది. ఈ అకార్యము ఈ దేశములో తీవ్రముగా ఖండింపబడినట్లు భారతదేశములోగూడ ఖండింపబడునంటి తథ్యము-అని టైమ్సుపత్రిక వ్రాయుచున్నది.

సర్ మైకేలు గుణప్రశంస

సర్ మైకేల్ ఓడయరుగారు సభలో చేసిన ఉపన్యాసమును సర్ ఫ్రాంకోబ్రౌనుగారు ప్రశంసించుచున్నారు. భారతదేశము నేడలసర్ మైకేలు పట్ల చాల ప్రేమ యుండెనని యును, తనకు ఉత్తమమని తోచిన పద్ధతులద్వారా ఆయన భారతదేశమునకు సేవచేయ ప్రయత్నించుచుండెనని ఆయన చెప్పుచున్నారు. సర్ మైకేలు గుణగణములను సర్ పాట్రిక్ ఫ్రగన్ గారు గూడ ప్రస్తుతించుచున్నారు. (యాటలు)

బొంబాయి పత్రికల ఖండనము

బొంబాయి, మార్చి 14: —

ఇండియా అసోసియేషను సభలో జరిగిన దుర్మార్గమును పత్రికలు ప్రముఖులును తీవ్రముగా ఖండించుచున్నారు. ఇట్టి దౌర్జన్యము భారతదేశమంతట తీవ్రముగా ఖండింపబడునని బొంబాయి క్రానికల్ పత్రిక దెప్పుచున్నది. జెట్లెండు మన్నుసవారు దైవవశమున తప్పించుకొన్నందుకు పత్రిక సంతసించుచున్నది.

(6 వ పేజీ చూడుడు)

మహోపద్రవమును తప్పించుకొనుటకు ఫిన్లాండు సంధిని అంగీకరించెను

స్కాండినేవియా రాజ్యముల అసహాయము

కఠినమగు సంధిషరతులను అంగీకరించుటకు కారణము

మంత్రి టానరు బ్రాడ్‌కాస్టు సందేశము

రాజీవార్త ఫిన్లండుప్రజలను నిశ్చాంతపరచినది

హెలిసింకి, మార్చి 13:—.

నేటిదినము ఉదయం 11 గంటలకు సంధి ఒడంబడిక అమలునం దుంచబడెను. అన్ని యుద్ధరంగములందును యుద్ధము మానివేయబడెను. కఠినమగు సంధిషరతులను అంగీకరించుటకు స్కాండినేవియా రాజ్యముల అసహాయమే కారణమని సూచించుచు ప్రభుత్వనిర్ణయమును సమర్థించుచు ఫిన్లాండు విదేశాంగ మంత్రి టానరుగారు బ్రాడ్‌కాస్టుద్వారా ఒకసందేశమును ప్రకటించిరి.

విదేశాంగ మంత్రి బ్రాడ్‌కాస్టు ప్రకటన

లండను, మార్చి 13:—

ఫిన్లాండు ప్రభుత్వమువారు సంధిషరతులను అంగీకరించిరని తెలుపుచు విదేశాంగమంత్రి టానరుగారు బ్రాడ్‌కాస్టు ద్వారా ఈ క్రింది సందేశమును ప్రకటించిరి:—

ఫిన్లండుప్రభుత్వమువారు అంగీకరించిన ఈ సంధిషరతులను ఫిన్లాండు పార్లమెంటువారు అంగీకరింపవలసియున్నది. చిన్నదగు ఫిన్లండుదేశము పెద్దదగురష్యాతో యుద్ధముసలుపవలసివచ్చెను. మొదటినుండియు ప్రతిపక్షము బలము అధికముగను మన బలము అల్పముగను యుండుటచే యుద్ధము ఒకవైపునకే మొగ్గియుండెను. ఈ యుద్ధమునకు ఫిన్లాండు ప్రజలెంతమాత్రము కారకులుకారు. మేము మొదటినుండియు యుద్ధమునకు విముఖులముగ నుంటిమి. అయినను యుద్ధము ప్రారంభమయ్యెను. దేశసంరక్షణమునకు ఫిన్లండు ప్రజలు యుద్ధము సలుపవలసివచ్చెను. ఫిన్లాండునకు మొదటనుండియు అంగబలము, ఆయుధబలము తక్కువగనుండెను. ఇతరదేశములనుండి కొంతసహాయము వచ్చినదిగాని ఈ సహాయము చాలలేదు.

స్వీడను వైఖరి

ఫిన్లాండునకు సైనికులనుపంప సంసిద్ధతను ప్రకటించుచు ఇటీవల పాశ్చాత్య రాజ్యములు కొన్ని సూచనలను గావించినవి. ఫిన్లాండు సైనికాధికారులు ఈ సూచనలను పరిశీలించిరి. సైనికులనుపంపుటకు పాశ్చాత్యరాజ్యములు సిద్ధముగ నున్నను ఆ సేనలు ఫిన్లాండును చేరుటకు మార్గములేకుండెను. ఈ సేనలకు దారి ఇవ్వవలయునని స్వీడనుప్రభుత్వమువారిని కోరిరి. ఈ కోరికను స్వీడనుప్రభుత్వమువారు నిరాకరించుటచే పాశ్చాత్యరాజ్యముల సహాయము నుపయోగించుకొనుటకు ఫిన్లాండునకు అవకాశమే లేకపోయెను. ఈపరిస్థితులలో ఫిన్లాండుబలము సంపూర్ణముగ నష్టమైపోవుటకుముందే సంధి చేసికొనుట ఉచితమని ఫిన్లండుప్రభుత్వమునకు తోచెను. కావున నిన్నరాత్రి సంధిబడంబడికపై ప్రభుత్వపు ప్రతినిధులు సంతకముచేసిరి. సంధి చేసికొనుట తప్పనియు. యుద్ధము సాగించుటయే ఉచితమనియు కొందరు వాదింపవచ్చును. నిజముగ సంధి షరతులు మిసుల కఠినముగనున్నవి. యుద్ధము ప్రారంభమునుటకు పూర్వము రష్యా ప్రభుత్వమువారు కోరిన కోరికలకన్న ఎక్కువ కోరికలను ఈ సంధిపత్రమునగారు కోరియున్నారు. ఈ యుద్ధమున మనము విజయము గాంచగలమను నమ్మకమే లేనప్పుడు, యుద్ధము సాగించుటకన్న ఏదోఒక విధమగు సంధికి అంగీకరించుట శ్రేయస్కరమని ప్రభుత్వమువారు తలచిరి. దేశీయాంగ వ్యవహారములందు ఫిన్లండు స్వాతంత్ర్యమును నిరోధించు షరతు సంధిపత్రమున లేదు. ఈసంధి మన కింతమాత్రము అనుకూలమైనది కాదు. మంచి చెడ్డలను బాగుగ ఆలోచించి విధిలేక ప్రభుత్వమువారు ఈసంధిని అంగీకరింపవలసివచ్చెను ఏదోఒక విధముగ శాంతి ఏర్పడినందున ఫిన్లాండు ప్రజలందరు తీవ్రదీక్షతో ఫిన్లాండు పునర్నిర్మాణ కార్యమునకు పూనుకొనవలెను. మనము గడచినదానిని మరచి భవిష్యత్తుపై దృష్టియుంచుట భావ్యము.

ప్రభుత్వపు ప్రకటన

హెలిసింకి, మార్చి 13:—

ఫిన్లాండు ప్రభుత్వము వారి క్రింది ప్రకటన గావించిరి:— ఈసంధిషరతులు కఠినమైనవని ప్రభుత్వమువారికి తెలియును. కాని ఇంకను గొప్పదగు ఉపద్రవమును తప్పించుకొనుటకై ప్రభుత్వమువారీ సంధిని అంగీకరించిరి. ఫిన్లండు స్వాతంత్ర్యము ను నిరోధించు షరతు సంధిపత్రమున లేదు. ఈసంధి మన కింతమాత్రము అనుకూలమైనది కాదు. మంచి చెడ్డలను ఆలోచించి విధిలేక ప్రభుత్వమువారు ఈసంధిని అంగీకరింపవలసివచ్చెను ఏదోఒక విధముగ శాంతి ఏర్పడినందున ఫిన్లాండు ప్రజలందరు తీవ్రదీక్షతో ఫిన్లాండు పునర్నిర్మాణ కార్యమునకు పూనుకొనవలెను. మనము గడచినదానిని మరచి భవిష్యత్తుపై దృష్టియుంచుట భావ్యము.

ఫిన్లండు ప్రజలు నిశ్చాంత పోవుట

హెలిసింకి, మార్చి 13:—

సంధి షరతులను ప్రభుత్వమువారు అంగీకరించిరని విదేశాంగ మంత్రి టానరుగారు గావించిన ప్రకటన ఫిన్లండు ప్రజలను నిశ్చాంత పరచినది. హెలిసింకి నగరమునందలి స్త్రీలు పురుషులు ఈ ప్రకటన విని కన్నీరుగార్చిరి. ఒక విధమగు నిరుత్సాహము దేశమంతటను వ్యాపించినది. కుదిరినదనియు, యుద్ధశాంతియు మానికే యవలయనియు ప్రభుత్వమువారు పంపిన ఉత్తరువులు యుద్ధరంగములందలి ఫిన్లండు సైనికులకు అచ్చోటనే కలుగజేసినది.

కొన్నిదినములనుండి ఎట్టివిశ్రాంతిలేక పోరాటము సలుపుచుండిన సైనికులకు ఆ సంధివార్త కొంత తృప్తినికలుగజేసినది.

టానరుగారి బ్రాడ్‌కాస్టు సందేశము ముగియగనే హెలిసింకి నగరమునందలి అన్ని ప్రభుత్వ భవనములమీదను దుఃఖమును సూచించుచు ఫిన్లండు జాతీయపతాకము సగమువరకు మాత్రమే ఎగురవేయబడెను.

పార్లమెంటు సమావేశము

హెలిసింకి, మార్చి 13:—

నిన్నటిదినమురాత్రి ఫిన్లండు ప్రభుత్వమువారు సంధిషరతులను అంగీకరించి సంధిపత్రముపై సంతకములు చేసిరి.

నేటిదినము ఉదయము విదేశాంగమంత్రి టానరుగారు సంధి షరతులను వివరించుచు ఒక బ్రాడ్‌కాస్టు ప్రకటన గావించిరి.

ఉదయము 11 గంటలకు సంధి ఒడంబడికన అమలునకు తేబడెను. అన్ని యుద్ధరంగములందును యుద్ధము ఆపివేయబడెను. ఈ ఒడంబడికను ఆమోదించుటకై ఫిన్లండుపార్లమెంటు సమావేశము జరుపబడినది. పార్లమెంటులో ఇంకను ఈ విషయమై చర్చ జరుగుచున్నది. సంధి షరతులను అంగీకరింపవలెనందున ప్రభుత్వ వర్గమునందలి విద్యాశాఖామంత్రి సంరక్షణశాఖామంత్రి తమ మంత్రిపదవులకు రాజీనామా ఇచ్చిరని ఒక అధికారప్రకటన గావింపబడినది.

సంధి షరతులు

బర్లిను, మార్చి 13:—

ఫిన్లండు రష్యా సంధి షరతుల వివరములను తెలుపుచు మాస్కోలో ప్రకటింపబడు ప్రవాదపత్రిక ఇట్లు వ్రాసినది:—

రష్యా ఫిన్లాండులకు కుదిరిన ఒడంబడిక ఫలితముగ కొత్త సరిహద్దులు ఏర్పడును. ఈసరిహద్దు పీటర్సుకు పడమటగ 80 మైళ్లమేరమున ప్రారంభమై లడోగసరస్సు ఉత్తరపుతీరమువరకు వ్యాపించి యుండును. పీటర్సుబర్గు వాల రైలుమార్గము రష్యా రాజ్యభాగమున చేరియుండును. ఉత్తరమున పెట్సమో ప్రాంతమున కొంత రాజ్యభాగము రష్యాకు ఇవ్వబడినది. వైసాకులో 1721 సంవత్సరమున జరిగిన శాంతి మహోపథ్యమందు నిర్ణయింపబడిన సరిహద్దులు నేటికి అమలునకు వచ్చినవని ప్రవాదపత్రిక వ్రాయుచున్నది.

ఈవిధమున ఫిన్లండు రాజ్యములో పదియవ వంతుభాగము అనగా 15 వేల చదరపుమైళ్ల విస్తీర్ణముగల ప్రదేశము రష్యాకు ఇవ్వబడినది. రష్యాకు ఇవ్వబడిన రాజ్యభాగములోని ఫిన్లండు సైనికులు దినమునకు 5 మైళ్ల చొప్పున వెనుకకు నడచి క్రమముగ ఫిన్లండు కొత్త సరిహద్దులను చేరవలసి యుండును.

సైనికులకు మానరుహీం సందేశము

హెలిసింకి, మార్చి 13:—

సంధి కుదిరినదనువార్తను ప్రకటించుచు ఫిన్లండు సేనాని జెనరలు మానరుహీంగారు ఫిన్లండు సైనికులకు ఈక్రింది సందేశమొసగిరి.

ఫిన్లండు స్వాతంత్ర్యమును సంరక్షించుటకై 15 వేల మంది ఫిన్లండు ప్రజలు తమ ప్రాణములను ధారపోసిరి. ఫిన్లండు సైనికులు వణ్ణింపకుండుటకు వీలులేని కష్టములనుభవించినను యుద్ధరంగములందెన్నటను అపజయము గాంచలేదు. వందలకొలది సంవత్సరములు మన స్వాధీనమునందున్న రాజ్యభాగములను ఇతరుల పరమొనర్చుట ఎంతో కష్టమైన కార్యము. పాశ్చాత్యరాజ్యములు ఇవ్వవలచిన సహాయము ఫిన్లాండుకు చేరలేదు. మన ప్రక్కనున్న స్వీడను నార్వే రాజ్యములు తమ దేశముల విషయమునే దృష్టియందుంచుకొని పాశ్చాత్యరాజ్యముల సేనలకు దారి ఇవ్వనందున మనకీగతి పట్టినది."

ఫిన్లాండుకు కలిగిన నష్టము

ఆస్లో, మార్చి 13:—

ఈ యుద్ధమున 17 వేలమంది ఫిన్లాండు సైనికులు మరణించిరనియు వీరిలో 2000 మంది సైనికోద్యోగులున్నారనియు దాదాపు 80 లక్షల పౌండ్ల విలువగల యుద్ధసామగ్రి నష్టమైనదనియు ఆర్బీడెరుబ్లాడెటుపత్రిక వ్రాయుచున్నది. యుద్ధకాలమునకు సహాయము చేయుచున్నదానికన్న శాంతి ఏర్పడినపిమ్మట స్కాండినేవియా రాజ్యములు ఫిన్లాండుకు సహాయపడుట ఇంకను అవసరమని ఈ పత్రిక సూచించుచున్నది.

స్వీడనులో ఫిన్లండు సహాయనిధి ఇంకను పనిచేయుచుండునని తెలియుచున్నది.

కుసినెనుకు మరణదండన

లోపెను హేగను, మార్చి 13:—

రష్యా ప్రభుత్వపు ఆదరణను పొందియున్న ఫిన్లండు ప్రభువు అధ్యక్షుడు ఆటో కుసినెనుగారు మాస్కోలో ఉరితీయబడిరని ఎస్టోనియా టెలిగ్రాఫు పత్రిక ఒకవార్త ప్రకటించినది. ఫిన్లండుతో యుద్ధము సలుపవలయునని స్టాలిను ప్రోత్సహించి నందులకు స్టాలినుగారే స్వయముగ ఉరిశిక్ష విధించిరని ఈ వార్తయందు సూచింపబడినది.

ఫిన్నుల ధైర్య సాహసములను మెచ్చుకొనుట

బ్రిటిషు ప్రధానిగారి ఉపన్యాసము

రష్యా-ఫిన్లాండు సంధిగురించిన చర్చ

(యూటరు)

లండను, మార్చి 13:—

కామన్సుసభలో రష్యా-ఫిన్లాండు సంధిని గురించి బ్రిటిషు ప్రధానమంత్రి నెవిలు ఛాంబర్లేనుగారు ఉపన్యాసమునియ్యుటకు లేచినప్పుడు సోవియటు రాయబారి మెయిస్కీగారు రాజకీయపేత్రల గాలరీలో కూర్చొనియుండిరి.

నిన్నరాత్రి మాస్కోలో సోవియటు ఫిన్నిషు సంధిషరతులు సంతకములు చేయబడినవనియు, ఇవాళ ఫిన్నిషుకాలము ప్రకారము 11 గంటలకు ఉభయసైన్యములకు మధ్య యుద్ధవిరామము అంగీకరింపబడినదనియు ఫిన్నిషు విదేశాంగమంత్రి హెల్సింకీలో నున్న బ్రిటిషుమంత్రికి తెలిపెనని నెవిలు ఛాంబర్లేనుగారు చెప్పిరి.

ప్రధానిగారు ఇంకా ఇట్లనుపల్కిరి:—

"సోవియటు-ఫిన్నిషు సమరము జరుపకాలములో, బ్రిటిషు ప్రభుత్వము ఫ్రెంచి ప్రభుత్వముతో కలసి యుద్ధ సామగ్రి అన్నిరకముల వస్తువులను ఫిన్నులకు ఎక్కువగా యిచ్చినారు. (హర్షధ్వనులు) దురాక్రమణను ప్రతిఘటిస్తూ (గొప్ప హర్షధ్వనులు) ఫిన్నులు సాగించుచుండిన వీర సమరములో సాధ్యమైన సహాయ మంతా ఇవ్వడానికి బ్రిటిషు ప్రభుత్వము సిద్ధముగా నున్నదని స్పష్టము చేయబడినది. నేను ఈ సభవారికి సోమవారమునాడు చెప్పినట్లు, ఫిన్నిషు ప్రభుత్వమువారు కోరినవారని తెలియగానే మనకు అందుబాటులోనున్న సంపత్తియావత్తువారిపక్షమున వినియోగించుటకు సన్నాహములు చేసినాము. అన్ని సంగతులు గమనించి, తమకు ఏది క్షేమమో నిర్ణయించుకొను భారము ఫిన్నిషు ప్రభుత్వమందే యని అందరు గ్రహించిన సంగతే. వారేది నిర్ణయించుకున్నాసరే, వారు తమశక్తికిమించిన ఆడ్డంకులనెదుర్కొని ఇంతకాలము యుద్ధము సాగించి, చూపినధైర్య సాహసములను ఈదేశపు ప్రజలు మెచ్చుకొని హర్షిస్తూ, వారికి తప్పని పరిస్థితియందు వారి పట్ల సానుభూతి తెలుపుచున్నారు. వారిచరిత్రలో ఈమహత్తరగాథ పేర్కొనబడును. అన్ని దేశముల ప్రజలు జ్ఞాపకముంచుకొనెదరు."

ఆట్లీగారి ఉపన్యాసము

ఫిన్లాండు సాగించిన పోరాటమును మెచ్చుకొనుటలో అందరు ఏకాభిప్రాయము కలిగియున్నారని ఆట్లీగారు పల్కిరి. మారణహోమము ఆగిపోయినదనితృప్తిచెందినా, దురాక్రమణజయము పొందినదని అందరు మిక్కిలి విచారిస్తున్నారు. (గొప్ప హర్షధ్వనులు) అకారణ సమరమునందు కలిగిన నష్టమును చక్కజేసుకొనుటకు ఫిన్లాండుకు సాధ్యమైన సహాయమునంతను బ్రిటను ఇవ్వవలసినదని ఆట్లీగారు పల్కిరి.

హోరు బెలీషాగారి ప్రశ్న

ఫిన్నులతో సానుభూతి తెలుపునిమిత్తం తాను కూడా ఇతరులతో ఏకీభవిస్తూ నాననిపల్కుచూ, ఈ వ్యవహారము మహత్తు, దీని ఫలిత విస్తారమును గమనించి చూడగా, మిత్రమండలివారు తమ అలసతనకు ఒక లెక్కిలకు కారణమును చెప్పుట విచారించవలసిన విషయము కాదాయని హోరు బెలీషాగారడిగిరి. మంత్రివర్గ పక్షమువారు ఆక్షేపణ కేకలు వేసిరి. ఈ వ్యవహారములో దృష్టితో, యుద్ధ నిర్వహణమున అన్ని సంగతులు గురించి చర్చించుటానికి అవకాశము ఇవ్వవలసినదని హోరు బెలీషాగారు అడిగిరి.

ప్రధానమంత్రి గారు మర్యాద కొద్దీ చేసుకొని ఇట్లనిరి:—

"ఫిన్నిషు ప్రభుత్వము పదేపదే విజ్ఞప్తులు చేసెనంటే సరికాదు. సామగ్రి కావలెనని ఫిన్నిషు ప్రభుత్వము పదేపదే విజ్ఞప్తి చేసినది. ప్రతిదానికి బదులుగా సామగ్రి పంపబడినది. ఫిబ్రవరి 25 వ తేదినాటికే వారు అడిగినచో మనుష్యులను సామగ్రిని పంపెదమనిన్నీ, పంపుటకు సన్నాహములు చేస్తున్నామని ఫిన్నిషుప్రభుత్వమునకు తెలుపబడినది. తమరాజ్యములు ఫిన్లాండుకు సహాయపడుట ఇంకను అవసరమని ఈ పత్రిక సూచించుచున్నది.

స్వీడనులో ఫిన్లండు సహాయనిధి ఇంకను పనిచేయుచుండునని తెలియుచున్నది.

సాలీనా 50,000 వైమానికులశిక్షణ

బ్రిటనుకు సామ్రాజ్య సహాయం

(యూటరు)

లండను, మార్చి 13:—

సామ్రాజ్యము చేయుచున్న సహాయమునకు చరిత్రలో ఎక్కువను సాన్యము లేదు అదిపూర్తిగ చేయూరినచో యుద్ధము పైపలయినట్లే. అని ఆంగ్లోని ఈడెనుగారు విదేశ విలేఖకుల సభలో తెలిపిరి. సామ్రాజ్యమందు వైమానికుల శిక్షణయే న్యూటులు పూర్తియైనచో సాలీనా 50000 వైమానికులు తయారగుదురు. ఆస్ట్రేలియా కెనాడా దక్షిణఆఫ్రికాలు తమదేశం విడిచి ఎంతోదూరాన పనిచేయుచున్నవి.

"హిట్లరుతోనే మాట్లాడినదానిబట్టి ఆయనికి స్వతంత్ర ప్రజా పాలనతత్వం ఎట్లుండునో తెలియదని తోచుచున్నది. యుద్ధం ఏలా పరిణమించినా, రాజీ అన్నది యుండదు. ఆవిషయంలో అనుమానం లేదు" అని ఈడెను గారనుడివిరి

సమ్నరువెల్సుగారు

లాయడు జార్జిగారిని సందర్శించుట

భారతీయుల విన్నపము

లండను, మార్చి 18:—

సమ్నరువెల్సుగారును శ్రీ సెర్కెన్నెడీగారును నేడుసాయంకాలము ప్రధానమంత్రి కార్యాలయమున వారితోను, హాలిఫాక్సు ప్రభువుగారితో మరొకసారి 1½ గంట మాట్లాడిరి. నేడు రాత్రి ప్రధానితో విందారగించిరి.

లాయడు జార్జిగారితో 80 నిముసములు మాట్లాడిరి. ఇంకట ఆలశ్యమయిందున వెల్సుగారు యితర కార్యక్రమములు మార్చుకొనవలసి వచ్చెను.

వెల్సుగారు తరువాత ఆస్ట్రేలియను హైకమిషనరును చూచి తరువాత ఈడెనుగారిని వారి కార్యాలయమునందును, మెక్సనుగారిని చూచిరి.

భారతీయుల విన్నపం

లండనులో నివాసమున్న భారతీయులు నేటొక విన్నపమును సంతకంచేసి అమెరికా రాయబారి కార్యాలయమునందు దాఖలుచేసిరి. పలువురు అందు సంతకములుచేసిరి. అమెరికను అధ్యక్షుడు రూజ్‌వెల్టుగారుఇండియాను, చీనాకు శాంతిరాయబారమును సంపవలెననియు, ఆరెండు ప్రాచీన నాగరక శేషముల నాయకులు శాంతిని గూర్చి ఏమనెదెవరో తెలుసుకొనవలెననియు, బలముగలవానిదే రాజ్యమను న్యాయము పనికిరాదని యూరోపు అధికారవర్గములు గుర్తించి, స్వయం నిర్ణయ సూత్ర మంగీకరించి అమలు జరిపిన గాని యూరోపులో శాంతి యుండదనియు ఆవిన్నపము నందు సూచింపబడెను.

సమ్నరువెల్సుగారు రేపు లండను విడచుట. వారున్న మూడు రోజులలో వివిధ రాజకీయ పక్షములకు చెందినవారు యుద్ధములో మిత్ర మండలికి తోడ్పడు విషయమున చూపిన వైముఖ్యభావమునకు ఆశ్చర్యము పొంది యుందురు. బ్రిటిషు మంత్రుల మర్యాదయు, దాపరికము లేకుండ మాట్లాడుటయు వెల్సుగారికి నచ్చియుండును.

(యూటరు.)

పరిస్థితులలో అలా విజ్ఞప్తిచేయగూడదని వారు నిర్ణయించుకొన్నారు." పంపినదానికి చేరిన దానికి వ్యత్యాసము గమనించవలెనని ఛాంబర్లేనుగారు పల్కిరి. సామగ్రి ఫిన్లాండు చేరుటకు కొంతికాలము పట్టుచుండెనని.

ఎప్పుడు కూడా స్వీడను, నార్వే దేశముల తాటస్థ్యమును భంగపరచ బ్రిటిషుప్రభుత్వము తెగరించలేదని స్పష్టముగా చెప్పమని ఛాంబర్లేనుగారిని అర్థరు హాలిఫాక్సనగారు అడిగిరి.

"నిజముగా, మే మెప్పుడును అలా చేస్తామని తెగరించలేదు" అని ప్రధానమంత్రిగారు జవాబిచ్చిరి.

50 వేలమంది ఫ్రెంచి సైనికులు అంతికంటె ఎక్కువమంది బ్రిటిషు సైనికులు ఫిన్లాండుకు పంపుటకు సిద్ధముగా నుండిరని డలాడియరుగారు చెప్పినమాట నిజమేనాయని హోరు బెలీషాగారు ప్రధానిని అడిగి, ఫిన్లాండుకు పంపెదమని వాగ్దానమునుచేసిన ఈ సైన్య నివహములను వినియోగించుట గురించి ఏవైనా నిర్బంధములు విధింపబడినవా, ఆ నిర్బంధములవల్ల అవి రష్యను దాడిని తోలుటకు చాలినవికావని ఫిన్లాండు తలచెనా యని హోరు బెలీషాగారు ఇంకొ ప్రశ్నించిరి. ఫ్రెంచి ప్రధాని డలాడీయరుగారు చెప్పిన సంగతి ఉన్నదున్నట్లు తెలుసుకొనవలానికి ప్రయత్నిస్తున్నారు. అది వచ్చేటంత ఏమి వ్యాఖ్యా చేయ నిచ్ఛగించను, అని ప్రధానిగారు పల్కిరి.

ఈ వ్యవహార నిర్వహణము గురించి చర్చించుటకు సభవారి రహస్య సమావేశము జరుపవలసినదనికన్న ద్వైటివుపక్షము హెగాల్టు మాక్మిలనుగారు అడిగిరి. కాని ఆ విషయమును ఈ సభా స్థానమున చర్చించజాలదని ఛాంబర్లేనుగారు పల్కిరి.

సప్లిమెంటరీ ప్రశ్నలు అయిన తర్వాత రష్యను రాయబారి మెయిస్కీ గారు జెర్మనీబోయిరి.

స్వీడను తాటస్థ్యమునకు కారణములు

మంత్రిగంధరుప్రకటన

జర్మనీలో సంతృప్తి

ఫిన్లాండు ప్రజలను రూజ్‌వాల్టు అభినందించుట

స్వీడను పార్లమెంటు సమావేశము

స్టాకుహోల్మ్, మార్చి 13:—

నేటిదినము జరిగిన స్వీడను పార్లమెంటు సమావేశములో మంత్రి సంతకుగారు ఫిన్లండు రష్యాలకు కుదిరిన సంధి గురించి ఈ క్రింది ప్రకటన గావించిరి:—

రష్యాతో సంప్రదించినపిమ్మట స్వీడను ప్రభుత్వమువారు ఫిన్లండు ప్రభుత్వమునకు కొన్ని సంధి మరతులను తెలిపిరి. ఈ మరతులయందు సూచింపబడిన రాజ్యభాగమునకన్న ఎక్కువ రాజ్యభాగము ఇప్పుడు కుదిరిన సంధినుసరించి ఫిన్లండు ప్రభుత్వమువారు రష్యా కొసగియున్నారు. రష్యాతో ఏవిధముగనైనను సంధిచేసికొనవలయునని స్వీడను ప్రభుత్వమువారు ఫిన్లండుకు ఒత్తిడి కలుగజేయలేదు. ఐరోపా రాజకీయ పరిస్థితులననుసరించి ఫిన్లండుకు స్వీడను ప్రభుత్వము ప్రత్యక్షముగ సైనిక సహాయము సమకూర్చుటకుగాని, పాశ్చాత్య రాజ్యములనేవలు ఫిన్లండు చేరుటకుదారి ఇచ్చుటకుగాని వీలులేకపోయినది. స్వీడను ప్రభుత్వమువారు ఇట్లు చేసియుండిన స్కాండినేవియా రాజ్యములకు మహాసంగ్రామము వ్యాపించి యుండెడిది. పెద్ద రాజ్యములు తమకు అనుకూలమగు విధమున స్కాండినేవియా రాజ్యములను పయోగించుకొని యుండెడివి. ఇట్టి ఉపద్రవమునకు గురికాకూడదను ఉద్దేశముతో సంపూర్ణముగ తటస్థముగ నుండవలయునని నార్వే స్వీడను ప్రభుత్వములు నిర్ణయించుకొనినవి. ఈమార్గమును ఫిన్లండు ప్రజలు గ్రహింపలేనందున స్కాండినేవియా రాజ్యముల సహాయమునుగాని పాశ్చాత్యరాజ్యముల సైనిక సహాయముగాని ఫిన్లండు పొందగలుగుట అసంభవమని స్పష్టముగ ఒక ప్రకటన కావింపవలసి వచ్చెను.

ఫిన్లాండు విదేశాంగమంత్రి ప్రకటన

హెలిసింకి, మార్చి 13:—

స్కాండినేవియా రాజ్యముల సరిహద్దుల సంరక్షణ విషయమై పరస్పరము పూచీలనిచ్చుకొను విషయమై నార్వే స్వీడను ఫిన్లండు రాజ్యముల ప్రతినిధుల సంభాషణలు జరుపుచుండిరి. కాని స్వీడనుపై ఖరి విషయమై ఫిన్లండులో ఒక విధమగు అసంతృప్తి ఏర్పడినందున ఆ సంభాషణలు ఇకమీద సానుట అసంభవ మని తోచుచున్నది.

లండను అభిప్రాయము

లండను, మార్చి 13:—

రష్యా ఫిన్లండు ఒడంబడికకు మిత్రమండలి రాజ్యములకు కలిగిన అపజయముగ పరిగణింపబడెనని జర్మనిపత్రికలు ప్రకటించుచున్న విమర్శలు పాటింపతగినవని కావలి లండను ప్రముఖులు అభిప్రాయపడుచున్నారు. నీతినియమములను పాటింపని ఒక బలవంతమైన రాజ్యము ఒక చిన్నరాజ్యమును అణగద్రొక్కినది. తటస్థరాజ్యముల ఐక్యత నామమాత్రావశిష్టమైనది ఇంతమాత్రమునకే మిత్రమండలి రాజ్యములకు అపజయము కలిగినదని చెప్పుటకు వీలులేదు. ఫిన్లాండు సహాయార్థమై కొంతమంది సైనికులను పంప బ్రిటిషు ప్రభుత్వమువారు అన్ని ఏర్పాటులు చేయుచుండిరి. కాని స్కాండినేవియా రాజ్యములు దారి యిచ్చుటకు అంగీకరింపనందువల్లను ఫిన్లాండు ప్రభుత్వమువారు ప్రత్యక్షముగ సహాయముకోరనందువల్లను సైనికులను పంపు ప్రయత్నములు ఫ్రాన్సు విరమించుకొనవలసివచ్చెను. దీనివల్ల ఫిన్లాండుకు నష్టము కలిగినదిగాని బ్రిటను ఫ్రాన్సులకు నష్టము కలుగలేదు. ఫిన్లండు యుద్ధము ముగియుటచే రష్యా ప్రభుత్వము జర్మనీకి సహాయపడవచ్చును కాని ఫిన్లండులో రష్యాకు కలిగిన నష్టము ఫలితముకొంతకాలమువరకు జర్మనికి రష్యాగా పట్టి సహాయము చేయజాలదనియే తోచుచున్నది. అంతేకాక పరస్పరము సహాయము గావించుకొనవలయునను ఒడంబడిక రష్యా జర్మనీలకు లేదు. రష్యా సహాయమునకై జర్మని ఎదురుచూచుచున్నను మాస్కో పరిస్థితులు తెలిసినవారు జర్మనికి రష్యా సహాయము పంపుట అసంభవమని గ్రహింపగలదని రూటరు రాజకీయ విలేఖరి తెలుపుచున్నారు.

రూజ్‌వాల్టు ప్రకటన

వాషింగటను, మార్చి 13:—

అమెరికా అధ్యక్షుడు రూజ్‌వాల్టుగారి క్రింది ప్రకటన గావించిరి:-

బలవంతముగ కొర్యములవల్ల చిన్న రాజ్యముల స్వాతంత్ర్యమునకు భంగము కలుగకూడదను సూత్రము రష్యా ఫిన్లండు ఒడంబడికవల్ల నిర్ధారణ కాలేదు. ఫిన్లాండు ప్రజలు అసమానమగు ధైర్య సాహసములతో యుద్ధము సలిపి ప్రపంచములో స్వతంత్ర రాజ్యముగ్గయుండుటకుతమకు గల హక్కును స్థాపించుకొనిరి. ఫిన్లండు ప్రజల పట్ల అమెరికాలోనికల గౌరవభావము నుండింతో అధికమైనది.

జర్మని సంతృప్తి

ఆంస్టరుడాం, మార్చి 13:—

రష్యాఫిన్లండులకు సంధి కుదిరినందులకు తమకే విజయము కలిగిన విధమున బర్లిను ప్రజలుత్సవములు జరుపుచున్నారు. ఫిన్లండు యుద్ధము రష్యాకు అనుకూలముగ ముగియుటవల్ల జర్మనీల నాజీప్రభుత్వపు ప్రతిష్ఠ అధికమగుటకాగలదు. అంతేకాక రష్యావల్ల జర్మనికి ఎంతో సహాయము కలుగునని జర్మనులు తలచుచున్నారు. ఉత్తరమున రష్యా విజయముగాంచిన విధమునే దక్షిణమున జర్మని విజయము గాంచునని మాస్కోలోను బర్లినులోను ప్రముఖులు అభిప్రాయము తెలుపుచున్నారు. ఫిన్లండుయుద్ధము ముగియుటచే రష్యా జర్మనీలు కలసి శాంతిఏర్పరచుటకు మరల ప్రయత్నించునని కొందరు తెలుపుచున్నారు.

హాలెండు అభిప్రాయము

ఆంస్టరుడం, మార్చి 13:—

ఫిన్లండులో శాంతి ఏర్పడినందులకు ఒక వైపున సంతోషము కలిగినను సంధి షరతులను అంగీకరింపవలసివచ్చినందులకు విచారమును ప్రముఖులు తెలుపుచున్నారు. హంగోలో రష్యావారు నావికా కేంద్రము నేర్పరచుకొనుటవల్ల స్వీడనుకు అపాయము కలుగునని కొందరు అభిప్రాయము తెలుపుచున్నారు.

డెన్మార్కు అభిప్రాయము

కోపెను హేగ్రను, మార్చి 13:—

సంధి కుదిరినదనువార్త డెన్మార్కు ప్రముఖులకు సంతృప్తి కలుగజేసినది.

ఎవ్వరు మాట ఫిన్లాండుకు ఒత్తిడి కలుగజేయు లేదని డెన్మార్కు ప్రముఖులు చెప్పుచున్నారు.

* * *

రష్యా ఫిన్లండు సంధిపై వివిధదేశ పత్రికల వ్యాఖ్యలు

పైస్సుపత్రిక వ్యాఖ్య

ఇకముందైనను ఇతరతటస్థదేశముల స్వాతంత్ర్యము భంగపరచుటకు ప్రయత్నించినపుడు పత్రికమండలివారు ఫిన్లండు సందర్భమునవలె సహాయసంపత్తుల చేయుటకు వెనుదీయరాదు అని పైస్సు పత్రిక రష్యా, ఫిన్లండుసంధిపై వ్రాయుచున్నది.

హంగరీ పత్రికలు

హంగరీ పత్రికలు రష్యా, ఫిన్లండు సంధికి సంతసమును తెలుపుచు ఇది జర్మను సునిశిత రాజనీతి విశారదతను తెలుపుచున్న దనుచున్నవి. వామపక్షపత్రికలు ఫిన్లండుపతనమునకు ఆక్రోశతర్పణములు విడచుచున్నవి. ధైర్యసాహసములుగలిగినచో ఎంత పెద్దదైనకాని నిరహంకారులు కలిగిన రష్యాదేశమువంటిదైననూ చిన్నదేశములు ఎదుర్కొని ఆత్మరక్షణకు గడంగవచ్చును అని పెస్టిహిర్లాప్ అను పత్రిక వ్రాయుచున్నది.

రష్యా పత్రికలు

"రష్యా మనోరథ మీడేరినది" అని రష్యా కమ్యూనిస్టు ప్రచారపత్రిక "ప్రవాద" వ్రాయుచున్నది. రష్యా నాయకవ్యవస్థరక్షణ సురక్షితమైనదనిన్ గ్రాడ్ విషయమై భయము తప్పినది. చేదు పోరాటము ముగిసినదని తెలిసినపుడు రష్యాప్రజలు అపార సంతృప్తాంతరంగులగుచున్నారు. ఈసంధి ఇరుదేశములకు నిరంతర శాంతి సంబంధమునకు సుభ ప్రారంభమగుగాలదు.

ఇటలీ పత్రికలు

బాల్టిక్ సముద్రము తిరిగి రష్యాసముద్రముగా మారినది అని గాయర్నేల్ డి ఇటాలియా అను ఇటాలియన్ పత్రిక వ్రాయుచున్నది. చిన్నదేశముల ఆత్మరక్షణకు చేసుకొను సంధి యొడంబడికలు వృథాయనియు, జాతిసమితి చర్యల అసంబంధతను ఈ సంధిచాటుచున్నది. ప్రజాస్వామ్యములకు ఇది తీరనిదెబ్బ. ఈనాడు తాటస్థసంధిగారి విజయోపేతయైనదనియు ఇటలీ పత్రికలు వ్రాయుచున్నవి. బాటికన్ పత్రిక 'అబ్జర్‌వేటరీ రొమానో' సంధిని తీవ్రముగ నిరసించుచు, దౌర్జన్యము అన్యాయము విజయమును తాత్కాలికముగ చేకొన్నవనూ ఈ సంధివలన స్కాండినేవియా దేశములస్వాతంత్ర్యంభంగపడినదీలేనిదీ కాలమే తెలుపగలదని వ్రాయుచున్నది.

ఫ్రెంచిపత్రికలు

ఫిన్లండుసంధి మరియొకఆహుతి అని లిపెటిట్ పారిసియన్ పత్రికయు లిరెనోవెల్లి అనుపత్రిక డలాడియర్ ఛాంబర్లేన్ మంత్రులప్రకటనల ప్రశంసించుచు స్వీడన్ సోమలిస్టుప్రభుత్వము ఏమియుచేయకపోగా పొరుగువారికి సహాయమునకు ఆటంకములు కలిపించెనని వ్రాయుచున్

భారతశాసనసభ

యుద్ధలాభముల బిల్లు

సెలెక్టుకమిటీ మార్పులపై చర్చ

"బ్యాంకులకు సినిమాలకు వర్తించరాదు"

"40 వేలలోపు లాభములకు పన్నుకాయరాదు"

క్రొత్తఢిల్లీ, మార్చి 13:—

సెలెక్టుకమిటీ చేసినమార్పులతో యుద్ధలాభముల బిల్లు చర్చించవలసినదని ఆర్థికసభ్యులు సర్ జెరిమీ రైసిమాన్‌గారు ప్రతిపాదించుచు కమిటీ చేసిన మార్పులమూలంగా బిల్లు ఆమోదార్హమైనదని.

సెలెక్టుకమిటీచేసినముఖ్యమైనమార్పులు

సెలెక్టుకమిటీ చేసినమార్పుల ప్రాముఖ్యమును రైసిమాన్‌గారు రిట్లు వివరించిరి:—

"1937-38లోను 1938-39 వచ్చినలాభములను బట్టిచూచునప్పుడు ఒక సంవత్సరమునకు ఎంతలాభము వచ్చినట్లగునో లెక్కలట్టి ఆలాభమును ప్రమాణలాభముగా నిర్ణయించుకొనుటకు సెలెక్టుకమిటీ అవకాశ మిచ్చుచున్నది. ఈ సంవత్సరములలో కంపెనీలకు హెచ్చులాభములు వచ్చెను. కనుక పగటులెక్కవల్ల ప్రమాణలాభము హెచ్చుగా తేలును. ప్రమాణలాభముకన్న అదనముగావచ్చు లాభముపైనే పన్ను విధింపబడును గనుక, ఏ మొత్తము మీద పన్ను విధింపబడునో ఆ మొత్తము చాలా స్వల్పముగా నుండును. సెలెక్టు కమిటీ ఏర్పాటుచేసిన ఈ క్రొత్త అవకాశము మూలంగా, పన్నుమూలంగా వసూలగునని అనుకొన్న మొత్తము కొంత తగ్గునుగాని జయాయుద్దీనుగారు తెలిపినంతగా, అనగా రెండు మూడు కోట్లు తగ్గదు.

20 వేలలోపులాభములమీద పన్ను విధించరని బిల్లులో నుండెనుగాని 30 వేలలోపు లాభముల మీద పన్నువిధించరని సెలెక్టు కమిటీ మార్పుచేసినది. అనేకమగు చిన్నకంపెనీలు ఇందువలన పన్ను తప్పించుకొనుచున్నవి.

'యుద్ధ లాభములు' అను పదముయొక్క నిర్వచనమును సవరించను లాభములో సగపాలు కన్న ఎక్కువపాలు పన్నుగా వసూలుచేయుటకు తగినకారణము కనుపించును. యుద్ధపరిస్థితుల మూలంగాచేకురెనని నిర్ధారించదగ్గ అదనపులాభములో హెచ్చుభాగము యుద్ధ వ్యయమునకు గాను వసూలుచేయుటకు అన్ని దేశముల ప్రభుత్వములకు అధికారమున్నది."

సినిమాలకు బ్యాంకులకు వర్తించరాదు

అఖిలచంద్రదత్తగారు రిట్లు తమ అభిప్రాయమును జెల్లడించిరి:—

యుద్ధ లాభముల మీద పన్ను విధించుటే బిల్లుయొక్క ఉద్దేశ్యమని బిల్లుయొక్క పీఠికలో సెలెక్టు కమిటీ స్పష్టీకరించెనుగాని క్లాజులలో తెదనమనుటమును మార్పులు చెయ్యలేదు. ఈమార్పులకవరము. భీమాకంపెనీలకు, పన్నులేకుండ సెలెక్టుకమిటీవేసెను. సినిమా కంపెనీలకు బ్యాంకులకు గూడ పన్నులేకుండజేయుట అవసరము. అదనపు లాభములకు యుద్ధపరిస్థితులు కారణమా కాదా అని పండితుడుచుట కవకాశమున్నట్టి కంపెనీలకు పన్ను విధించరాదు. పన్ను విధించక వదలిపెట్టు లాభము 20 వేలకంటె హెచ్చుగా నిర్ణయించవలెను."

పన్నురేటుకు ఆంగ్లసభ్యుని సమ్మతి

1940-41 లో 3 కోట్లు వచ్చునని ఆర్థిక సభ్యుడు వేసిన అంచనా పరిధైనదని గనుక, అదనపు లాభములో సగపాలు విధించుట కంగీకరించినది కి కోట్ల ఆదాయము సమకూరదనియు, ఆ రేటును ఒప్పుకొనవలెననియు ఆంగ్లపక్షనాయకులైన ఎయిర్కెనుగారు సమర్థించిరి. ఇదుకతో నింపుటకు పనికివచ్చు జనుము గోతములకు యుద్ధావసరములకుగాను ఆ ముక్కపు కాంట్రాక్టులు వచ్చెను. కాని శత్రువులనుండి రక్షణకు ఇప్పుడు ఇసుకతో నింపిన జనుము గోతియు లడ్డుపెట్టుటలేదు. వాటి వరకు కాంక్రీటు గోడలనే కట్టుచున్నారు. కనుక ఈ ఇసుక గోతములను గతయుద్ధములో తెప్పించుకొన్నంతవరిదిగా వాటి రిపుడు తెప్పించుకొనుట లేదు. కాబట్టి ఇండియాలోని జనసుపరిక్రమకు సాధారణ పరిమితికన్న హెచ్చుగ లాభములు రావు. బిల్లుమూలంగా నిండుసంవత్సరములో 9 కోట్ల లాభము మాత్రమేవచ్చును. 1940-41 లో 3 కోట్లు మాత్రమేవచ్చును." అని ఎయిర్కెనుగారివాదము.

యుద్ధము పూర్తికాగానే బిల్లు రద్దుకావలెనని హజారీలాల్‌గారి కోరిక. కంపెనీచట్టంలోను స్పెక్టేటరీచట్టంలోను కంపెనీస్పెక్టేటరీ ఉన్న నిర్వచనమును బిల్లు అవలంబించుటలేదు. ఎక్కువ కంపెనీలను స్పెక్టేటరీలను పన్నులక్రిందికి తీసికొనిపన్నుటకొరకే ఆచట్టములలోని నిర్వచనముల నవలంబించక క్రొత్తనిర్వచనముల వలంబించుచున్నదని పీఠికలోనిది.

జయాటికోశములలో పన్నుకుచేయు భారతీయవస్తువులను ఎట్టిపాయమును చేయక పన్ను విధించుటకు ముందుకువచ్చుట ఖండనార్హమని హుసేన్సేనభాయిలాల్జీగారి అభిప్రాయము. పెద్ద బ్యాంకులదగ్గర గాక చిన్నబ్యాంకులదగ్గరనుండి వ్యక్తులకు ఋణదాతలనుండి తీసికొనుటప్పుడే అనేకమగు కంపెనీలకు పెట్టుబడిలో ముఖ్యమగు భాగముగ నున్నవిగనుక అలప్పులనుగూడ పెట్టుబడిక్రింద చేర్చుటకంగీకరింపవలెనని వీరు విజ్ఞాపించిరి.

పన్నురేటు చాలఎక్కువ

కావలసినది మూడుకోట్లే గనుక సగపాలు పన్నుగా వసూలుచేయవలసిన అగత్యములేదనియు, అంతకన్న తక్కువ రేటును నిర్ణయింపవచ్చుననియు, లెక్కల అతిశీఘ్రముగా నుండును గనుక పన్ను 1939 ఆక్టోబరు 1 వ తేదీ నుండి విధించవలెనుగాని, సెప్టెంబరు 1 వ తేదీ నుండి విధించరాదనియు రిజిస్టరైన ఫర్మొయొక్క భాగస్వాములమీద సమష్టిగా పన్నువిధించరాదనియు, బిల్లులో తెలిపిన శిక్షలను తగ్గించవలెననియు బజోరియాగారు సూచించిరి.

ఒకటేరేటు పనికిరాదు

సగపాలు అని, అన్నిలాభములకు ఒకటేరేటు చొప్పున పన్ను విధించరాదనియు, పెద్దలాభములకు హెచ్చురేటు, చిన్నలాభములకు తక్కువరేటు- ఈ ప్రకారము పన్ను విధించవలెననియు, నౌమెనుగారి సూచన.

కనీసపరిమితి 40 వేలు

40 వేలలోపు లాభములకు పన్ను విధించరాదని వీరు సలహా యిచ్చిరి. అట్టి ఏర్పాటున కంగీకరించుచో చిన్నకంపెనీలకు కష్టముండదనిరి.

"ఆదాయపుపన్ను చట్టము గూడ అవసర చట్టముగానే తీసికొనివచ్చిరి. కాని అది శాశ్వత చట్టమైనది. ప్రతిఏడు ఆపన్ను విధించుచున్నారు. యుద్ధముతీరగానే ఈబిల్లు ఆభరణమా? లేక ఎల్లకాలము ఈపన్నుగూడ విధించుచుందురా?" అని నవజ్రాయి గారు ప్రశ్నించిరి. బుద్ధిపూర్వకముగా తక్కువగా ఆదాయము అంచనావేయుట వలన కలిగిన లోటును భర్తీ చేయవలసిన అవసరము వీరు గనుక పన్ను మూలంగా చేకూరిన అదాయమును దేశాభివృద్ధికి వినియోగించవలెననిరి.

సభలో నిర్ణీతసంఖ్యా లేకపోవుటవలన చర్చను అంతటితో ముగించి సభను అపుచేయవలసి వచ్చెను. చర్చ రేపు కొనసాగును. (అ. ప్రె.)

పంజాబు అసెంబ్లీ:

నీటితీరువ తగ్గింపు

మంత్రిగారి అసమ్మతి

లాహోరు, మార్చి 12:—

నీటిపారుదల శాఖమీద వ్యయమునకు ఇండిపెండెంటు సభ్యులను మీయూను నూరుల్లా గారు కోత ప్రతిపాదించిరి. నీటితీరువ తగ్గించవలెనని తెలియజెప్పుట ఈ ప్రతిపాదనలయొక్క ఉద్దేశ్యము. నీటిపారుదల ప్రాజెక్టులమీద మాటికి 25 కన్న ఎక్కువలాభము వచ్చుచో ఆ లాభము ప్రభుత్వానికి మరియు భూమి యజమానుల కిచ్చివేయవలెనని నూరుల్లా గారును పెట్టుబడికన్న మూడింతలు సంపాదించి యు ప్రభుత్వంవారు తృప్తిపడుటలేదని కాంగ్రెసు సభ్యులను అనతిసేసగారును తెలిపిరి.

నీటి పారుదల శాఖకు సలహా యిచ్చుటకు గాను అవధికారుల కమిటీ నియమించ వలెనని యు రాబర్ట్సుగారు సూచించిరి.

నీటి తీరువ తగ్గించుచో నీటి పారుదలనిరాణములకు అడ్డు ఏర్పడునని లెనిన్యాయంత్రిగారి సమాధానము.

కోత ప్రతి పాదన 74-40 వోట్లతో వీడెను.

బెంగాలు కౌన్సిలు

ఉద్యోగపు పన్నుకు సమ్మతి

ఆర్థిక బిల్లుపై చర్చ

కలకత్తా, మార్చి 12:—

ఉద్యోగములు వృత్తులు, ఇత్యాదులమీద పన్ను విధించు 1940 వ సంవత్సరపు ఆర్థిక బిల్లును బెంగాలు కౌన్సిలు ఆమోదించెను. ఈ పన్ను విధించుట కిది రెండవసంవత్సరము. పన్ను తగ్గింపు సౌకర్యములకు సంబంధించిన నిబంధనల ప్రభుత్వంవారు తయారుచేసి ప్రకటింతురనియు చర్చ జరుగవచ్చునని యు మంత్రిగా రెరిగించిరి.

ఆదాయపుపన్నుచెల్లించుటకు తగిన ఆదాయము బొటాబొటిగా ఉండువారికిని ఆదాయపు పన్నును పొరపాటున విధించినవారికిని పన్ను విషయమున సౌకర్యము చూపునట్లు మంత్రిగారు వాగ్దాన మొనరించిరి. (అ. ప్రె.)

బెంగాలు అసెంబ్లీ:

నెమియర్ నిర్ణయము

రద్దు చేసినందుకు అసమ్మతి

ప్రభుత్వంవారు కూడ కలియుట

కలకత్తా, మార్చి 14:—

నెమియర్ నిర్ణయము రద్దుకు అసమ్మతి తెలుపు తీర్మానమును మాజీ మంత్రి నళినీరంజన సర్కారుగారు బెంగాలు అసెంబ్లీలో ప్రవేశపెట్టిరి. ఈ అనధికార తీర్మానమును మంత్రి సుహ్రావర్దీగారు బలపరిచిరి. ప్రభుత్వ వైశ్యుల లాభమును కేంద్ర ప్రభుత్వమువారు గుంచుకొనవచ్చును. గాని ఆదాయపు పన్ను వసూళ్లలో రాష్ట్ర ప్రభుత్వములకు పంచిపెట్టవలసిన భాగములో 4½ లక్షలు లుంచుకొనుట న్యాయము కాదని ఆంగ్ల సభ్యులను స్మెయిలీగారు తీర్మానము పట్ల అనుకూలతను జెల్లడించిరి. తీర్మానము నెగ్గెను. (అ. ప్రె.)

విధించుటకు ముందుకువచ్చుట ఖండనార్హమని హుసేన్సేనభాయిలాల్జీగారి అభిప్రాయము. పెద్ద బ్యాంకులదగ్గర గాక చిన్నబ్యాంకులదగ్గరనుండి వ్యక్తులకు ఋణదాతలనుండి తీసికొనుటప్పుడే అనేకమగు కంపెనీలకు పెట్టుబడిలో ముఖ్యమగు భాగముగ నున్నవిగనుక అలప్పులనుగూడ పెట్టుబడిక్రింద చేర్చుటకంగీకరింపవలెనని వీరు విజ్ఞాపించిరి.

పన్నురేటు కంగీకరించు

ఒకటేరేటు పనికిరాదు

సగపాలు అని, అన్నిలాభములకు ఒకటేరేటు చొప్పున పన్ను విధించరాదనియు, పెద్దలాభములకు హెచ్చురేటు, చిన్నలాభములకు తక్కువరేటు- ఈ ప్రకారము పన్ను విధించవలెననియు, నౌమెనుగారి సూచన.

కనీసపరిమితి 40 వేలు

40 వేలలోపు లాభములకు పన్ను విధించరాదని వీరు సలహా యిచ్చిరి. అట్టి ఏర్పాటున కంగీకరించుచో చిన్నకంపెనీలకు కష్టముండదనిరి.

"ఆదాయపుపన్ను చట్టము గూడ అవసర చట్టముగానే తీసికొనివచ్చిరి. కాని అది శాశ్వత చట్టమైనది. ప్రతిఏడు ఆపన్ను విధించుచున్నారు. యుద్ధముతీరగానే ఈబిల్లు ఆభరణమా? లేక ఎల్లకాలము ఈపన్నుగూడ విధించుచుందురా?" అని నవజ్రాయి గారు ప్రశ్నించిరి. బుద్ధిపూర్వకముగా తక్కువగా ఆదాయము అంచనావేయుట వలన కలిగిన లోటును భర్తీ చేయవలసిన అవసరము వీరు గనుక పన్ను మూలంగా చేకూరిన అదాయమును దేశాభివృద్ధికి వినియోగించవలెననిరి.

సభలో నిర్ణీతసంఖ్యా లేకపోవుటవలన చర్చను అంతటితో ముగించి సభను అపుచేయవలసి వచ్చెను. చర్చ రేపు కొనసాగును. (అ. ప్రె.)

'పన్నులు నిక్కచ్చిగ వసూలుచేయవలెను'

బడ్జెటు చర్చలో కార్పొరేషనుసభ్యుల సూచనలు

చెన్నపురి, మార్చి 14:—

మేయరు సత్యమూర్తిగారి అధ్యక్షతను మద్రాసుకార్పొరేషను నిన్నటి సమావేశమై 1940-41 సం॥పు బడ్జెటుపై చర్చ సాగించెను.

టి. ఆర్. కోదండరామ మొదలియారుగారు, ఆదాయము విషయమై శ్రద్ధయుంచినను, లేకపోయినను ఖర్చువిషయమై పట్టులతో ఆఫీసువారు పనిచేయుదురు రనియు, త్యాగరాయనగరములో అన్ని సౌకర్యములనూర్చినను అభివృద్ధిసుంకము చేల విధింపరా దనియూ, ఎంతమంది కమిషనరు మేయర్లు వచ్చినను కార్పొరేషనువుద్యోగులు సంస్థాలో మార్పుండదనిరి.

మే. కె. పుష్పరాజుగారు ఆడియార్ వంటి ప్రాంతములో వైద్యసహాయము లేకపోవుట హాస్యాస్పద మనియు, లెజెన్యూలు సక్రమముగా వసూలుచేసి యుక్తముగ ఖర్చుపెట్టవలె ననిరి.

టి. జి. లక్ష్మణస్వామిమొదల్యారుగారు నగరమును సుందరతర మొనర్చవలెననియూ, వీదులకు హెచ్చు సౌకర్యములగూర్చి, నగరములో వసములనేర్పరచి, కూనసీజలమును డా॥ ఫౌలర్ తెలిపినటులు శుభ్రముచేయవలె ననిరి.

ఎన్. రాజగోపాలన్ గారు ప్రసంగించుచూ, లాభసాటి కార్యములపై ధనము వెచ్చించుచుండవలెననియూ, నిబంధనల ననుసరించి పన్నులు గట్టిగా వసూలు చేయవలెననియు, ప్రభుత్వము నుండి తెచ్చిన ఋణమునకు సరిదైనవడ్డీ వచ్చునటుల చూచి యున్నతముగ ఖర్చు చేయవలె ననియు, మేయరుగారు ఆడంభరములు మాత్రము కారని ఆశించుచున్నామనిరి.

సి. తాడులింగ మొదల్యారుగారు పనులోగనివారణకు పాటుపడవలెననుచూ, పనువునకు ఒకరూపాయి చొ॥న పన్ను వసూలు చేయవలెననియు, 6, 8, తరగతులు రద్దుచేసి, ప్రాథమిక విద్యావ్యాప్తికి ఆ ధనము వెచ్చించవలెననిరి.

ఎం. రాధాకృష్ణ పిళ్ళగారు రెవెన్యూశాఖలో హెచ్చు వుద్యోగ లవసరమనియూ, క్రొత్త ఉద్యోగుల నియామకముకన్న పాతివారు పొసగ పని చెయునటుల చూడవలెననిరి.

మురుగేశన్ గారు మురికి గూడెముల బాగు చేయవలెననిరి.

ఆల్బర్ట్ దేసుదాసన్ గారు కార్పొరేషను వివిధశాఖలయందు సహకారావశ్యకతను తెలుపుచూ, భాగ్యవంతులకుగాక వీదులకు కార్పొరేషను ఉపయోగపడునట్లు చూడవలెననిరి.

డా॥ అనంగరాచారిగారు, ఉద్యోగపు పన్ను, రైల్వే, ప్రభుత్వోద్యోగుల వద్దనుండి తప్ప, ఇతరుల నుండి సరిగా వసూలగుట లేదనియూ, లైసెన్సునిచ్చు ఉద్యోగులపై పక్కా తనిఖీ యుండవలెననియు, ప్రతి విషయములో కార్పొరేషనులో జరుగు ఆలస్యము అంతమవవలెనను టతో నాటికి చర్చ ముగిసెను.

నిన్న జరిగిన కార్పొరేషను సామాన్య సమావేశములో పార్థసారథి కుప్పం గృహనిర్మాణ స్కీము సందర్భమున ఉద్యోగులగడవు ఒకసెల హెచ్చించుచు శ్రీ బచ్చు జగన్నాథదాసుగారు తెచ్చిన తీర్మానము ఆమోదింపబడెను.

నిన్నటిచర్చ

మద్రాసు, మార్చి 13:—

నిన్నటి సమావేశములో 1940 41 బడ్జెటుపై చర్చ ప్రారంభించుచూ ఎన్. వి. నారాయణ అయ్యరుగారు నగరమునం దన్ని భాగములకు అయా ప్రాంతముల అవసరములను పరిస్థితులను బట్టి ధనము వెచ్చింపవలె ననిరి.

ఎన్. శంకరన్, చక్కరయ్యచెట్టిగారలు ఆస్తిపన్ను హెచ్చించుట న్యాయము కాదనిరి.

బి. సెల్వపతిచెట్టి, ఎన్. సుబ్రహ్మణ్య అయ్యరుగారలు వీదులకు గృహవసతి నిర్మాణము ఇతర సౌకర్యములు చేయవలె ననిరి.

ఎ. ఆర్. వి. ఆచారిగారు కార్పొరేషను వుద్యోగుల పనిలో అభివృద్ధి చూపింపవలె ననిరి.

డా॥ పయ్యాడు నియంత్రుల్లాగారు పైకిలు లైసెన్సులు, ప్రకటనల పన్నులు నిక్కచ్చిగా వసూలుచేయవలె ననుచూ క్రొత్త పన్నులు అన్యాయ మనిరి.

ఎ. కృష్ణయ్యరుగారు పన్నులు కొంతమంది ఎగవేయుచున్నారనగా కమిషనర్‌గారు అట్టి వారిని తమ నోటీసులోని కెంచుకుతేగూడదనిరి.

డా॥ నియంతుల్లా:—వారుఅట్లుచేయరు!

అట్టియెడ ఆటపంటి ఆక్షేపణలుచేయుట అయుక్తము అని కమిషనరుగారనిరి. అంతటితో నాటిదస్థ ముగిసెను.

ఢిల్లీలో అఖిల భారత నాయిబ్రాహ్మణ సమావేశం

తొమ్మిదవ అఖిల భారత నాయిబ్రాహ్మణ సమావేశము ఢిల్లీలో దినానుహోలువందు యీస్టరు సెలవులు మార్చి 22, 23, 24 తేదీలందు పండిత ఈశ్వరచంద్రదాయిశర్మగారి అధ్యక్షతను జరుగును. సంఘనాయకులసభ మార్చి 23, 24 తేదీలందు పండిత రామేశ్వర ప్రసాద శర్మగారి అధ్యక్షతను జరుగును. రాజకీయసభ మార్చి 23 వ తేదీని శ్రీ యస్. అమృతకర్ ఆమోత్ఖండరుగారి అధ్యక్షతను విద్యావిషయక సమావేశము పండిత రామప్రసాదగారి అధ్యక్షతను, కవులసభ బాలకృష్ణశాస్త్రిగారి అధ్యక్షతను మార్చి 22 తేదీనను జరుగును.

స్థానికవార్తలు

కిసాన్ మజ్దూర్

శ్రీ యన్. జి. రంగా నుండి రూ 1500 ధరావతు కోరబడుట

మదరాసు, మార్చి 12:—

ఆంధ్రము, తమిళము, తెలుగు భాషలలో కిసాను సుజ్దూరు అనే వారపత్రికల ప్రచురణ కర్తగా మరియు ఉద్దేశించిన శ్రీ యన్. జి. రంగాగారి నుండి రాజధాని ప్రధాన మేజిస్ట్రేటు వారి ఒక్కొక్క పత్రికకు రూ 500 ధరావతు కెట్టించవలెనని కోరిరి.

శ్రీ సమర్థ సంప్రదాయ భజన సభ:— పై సభ యాజమాన్యమున, మదరాసు గోవిందప్ప నాయుని వీధిలో నుండు శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానపు సత్రములో 1940 సంవత్సరము మార్చి నెల 15 వ తేది శుక్రవారము సాయంత్రము 6 గంటలకు శ్రీమతి రాజం, సరస్వతి, సోదరీలచే భజన క్రక్క వాద్యములతో సంగీత ప్రదర్శనము జరగబడును.

చెన్నపురిలో ఆరోగ్యము

మదరాసు, మార్చి 13:—

మార్చి 9 వ తేదీతో అంతమైన వారములో చెన్నపురియందు సంవత్సరము సగటున వెయ్యింటికి 29, 3 చావులు సంభవించెను. తత్పూర్వ వారమందు వెయ్యింటికి 33, 7 సంభవించెను. నిరుడు యిదే వారమున వెయ్యింటికి 47, 7 మరణములు సంభవించి యుండెను.

విజయలక్ష్మి జనరలు అప్యూరెన్సు కంపెనీ మేనేజరుకు విందు

మదరాసు, మార్చి 10:—

విజయలక్ష్మి కంపెనీ మేనేజరు పదవినుండి విరమించిన శ్రీ. ఇ. యం. కృష్ణయ్యరుగారిని సన్మానించుటకై కంపెనీ మేనేజింగు ఏజెంటు శ్రీ. వి. వి. పున్నయ్య యం. యల్. సి. గారు, గత 6 వ తేదీ సాయంకాలము విందు ఏర్పాటు చేసిరి. శ్రీయుతులు సి. వాసుదేవన్ బి. పురుషోత్తం, డా॥ కే. యం. కుర్మా, మద్దిసుందర్శనం మున్నగువారు విందుకు విచ్చేసిరి. శ్రీ పున్నయ్య డా॥ కుర్మాగార్లు, కంపెనీకి శ్రీ కృష్ణయ్యరుచేసిన సేవను కొనియాడుచు మాట్లాడిరి. అందుకు శ్రీ కృష్ణయ్యరుగారు తగురీతిని ప్రత్యుత్తర మొసగిరి. అనంతరము భోజనాటము నైకొనబడెను.

ఫోర్టుసెంటు జార్జిగెజటు

(12—3—40)

స్పెషలు

ఎఫ్. డబ్ల్యూ. స్టూవర్టుగారు సెలవునుండి రాగానే రివిన్యూ బోర్డు రెండవ సభ్యుడుగను లాండు రివిన్యూ కమిషనరుగను టి. ఆస్టిన్‌గారి బదులు నియమింపబడిరి. టి. ఆస్టిన్‌గారు రివిన్యూ బోర్డు తాత్కాలిక రెండవ సభ్యుడు తాత్కాలికముగ మూడవ సభ్యుడుగా నియమింపబడిరి.

శ్రీ యస్. వి. రామమూర్తి ఐ. సి. యస్. గారు రివిన్యూబోర్డు తాత్కాలిక మూడవ సభ్యుడు తాత్కాలికముగా నాల్గవ సభ్యుడుగా నియమింపబడిరి.

జి. డబ్ల్యూ. స్ట్రీట్లీగారు మదరాసు కలెక్టరుగానుండి నియమింపబడిరి.

శ్రీ ఆర్. బాలసుబ్రహ్మణ్య అయ్యరు దక్షిణార్కాడు తాత్కాలిక జిల్లా జడ్జి కడపజిల్లా జడ్జిగా మార్చబడిరి.

హోం డిపార్టుమెంటు

శ్రీ రా॥ బి॥ కే. పి. జనార్దనరావుగారు పోలీసు జిల్లాసూపర్నెంటు సెలవునుండి రాగానే చిత్తూరుజిల్లా పోలీసు సూపర్నెంటుగా నియమింపబడిరి.

శ్రీ ఏ. వి. పాత్రోగారు సేలం సబ్‌డివిజను పోలీసు అసిస్టెంటు సూపర్నెంటు అనంతపూరు జిల్లా పోలీసు సూపర్నెంటుగా మార్చబడిరి.

యం. పీరాజుద్దీన్ సాహేబుగారు రాజమండ్రి సబ్‌డివిజను అసిస్టెంటు పోలీసు సూపర్నెంటు విశాఖపట్నంజిల్లా పోలీసు సూపర్నెంటుగా మార్చబడిరి.

షట్లూ. ఇ. మిడిల్టన్ గారు మలబారు స్పెషలు పోలీసుదళాధికారి, కడపజిల్లా పోలీసు సూపర్నెంటుగా నియమింపబడిరి.

రెవిన్యూశాఖ

శ్రీ బి. మాధవరావునాయుడుగారు తూర్పు గోదావరి తహసీల్దారు తాత్కాలికముగా నెల్లూరు జనరలుమజ్యాటి డిప్యుటీకలెక్టరుగా నియమింపబడిరి.

మహ్మద్ సుల్తాన్ మొహిద్దీన్ హుసేను సాహేబుగారు డిప్యుటీకలెక్టరు నెల్లూరు జనరలు మజ్యాతినుండి ప్రేమరీకి మార్చబడిరి.

ఉత్తర వీహారులో స్ట్రైకు

పాట్నా, మార్చి 12:—

ఉత్తర వీహారులోని చెట్టిగూలో స్ట్రైకు వ్యాపించియున్నదనుచు నిర్వంధముగా ఇనాకులేకను చేయుచుండుటవలన విషయములనరించి ఒక ప్రత్యేక లెజ్యులేషను ప్రచురింపబడినది. అది 31-5-1940 వరకు అమలులో నుండును.

మార్చి 2 వ పక్షమున రెవుకు కనీసమునర 0-9-9 లుగా ప్రభుత్వమువారు నిర్ణయించారు.

హైదరాబాదు జాతీయసభ

అక్రమసంఘముగనుటచే రద్దగుట

హైదరాబాదు, మార్చి 13:—

హైదరాబాదు జాతీయసభ అధ్యక్షులు గోవిందరావునన్నాలు గారు యిట్లు అంతిమవార్త నంపుచున్నారు:—

ఈసభను హైదరాబాదు ప్రభుత్వమువారు యింకను అక్రమ సంఘంగా గమనించుచున్నందున, ప్రస్తుత పరిస్థితులను గమనించి, యీసంస్థను కార్యవర్గమువారు రద్దుచేయుటకు నిశ్చయించిరి. (అ. ప్రె.)

(5 వ పేజి తరువాయి)

లోని ఏపురుషుడుగాని స్త్రీగాని, అవమానముగ నెంచి, తిలపంచక, హర్షించగలడు? నిన్నటిదినము స్కాండినేవియా దేశముల మరింతబలహీనతకు దారిద్ర్యతకు శిలాక్షరములచే వ్రాయబడిన రోజుగ నెంచవచ్చును' అని బెర్లింగ్స్కిటైడెండ్ అనుపత్రిక వ్రాయుచున్నది.

స్వీడిష్ పత్రికలు

'బెన్స్కా దగ్బ్లాడ్' పత్రిక స్టాక్‌హోం:—

'భవిష్యత్తును అంధకారబంధుర మొనర్చుటకు జరులు సంగ్రామాంతమే నాంధనీయమని స్వీడన్ ప్రజాభిప్రాయము తెలుపుచున్నది. ప్రపంచము తన నుందగమనమును నరకు మూసింపకుండ యుక్తమైన చర్య వైకొని ప్రస్తుతము ఫిన్లండుతో గల సంధిని బలపరచుటకు రక్షణ సైనికసంధిని గావించుకొనుట యుక్తము' అని వెన్స్కాదగ్బ్లాడ్ అను పత్రిక వ్రాయుచున్నది.

అమెరికన్ పత్రికలు

వాషింగ్టన్‌నుండి వెలువడు న్యూయార్కు టైమ్సు:-స్కాండినేవియా సామ్రాజ్య దేశములు తటస్థమయినవైనవి. భవిష్యత్తును ఆలోచింపవలెను. ఇజలీప్రాముఖ్యము ఇందువలన హెచ్చినది. బ్రిటను ఫ్రాన్సుల కిది గట్టిదెబ్బ.

సంధికి పూర్వ మీపత్రిక వ్రాయుచు మిత్రమండలిగాని స్కాండినేవియాను గాని దగ్గరవారుగాని దూరపువారు గాని దూషించుటకు ఆధారములేదు.- అని వ్రాసెను.

హెరాల్డు ట్రిబ్యూన్ పత్రిక

బలవత్తరమగు ప్రజాస్వామ్యముల సహాయసంపద లేమిచే మరియొక చిన్నదేశము అపజయము పొందినది. ఈ స్థితికి అమెరికా ఖండవాసులు ఇంకొక ప్రజాస్వామ్యమును పెక్కిరింప నవసరములేదు.

స్వీడిష్ పత్రికలు

'పైడెంజన్' అను స్వీడిష్‌పత్రిక ఇటుల వ్రాయుచున్నది:—

సంధియంతయు పైపై మెరుగులు. లోలోపల మోసము, నోరు దెత్తలేక. అంచితసంతాపముతో మనసోదరదేశము ఎట్టి అమర్యాదకరమగు సంధికి పాల్పడుచుండెనో అట్టి పరిస్థితులు ఇప్పుడు దీనికి ప్రాప్తింప నున్నదనుటకు సందేహమేల యుండవలెను? బంగోపాలోనిఅల్పరాజ్యము అష్టముంచు చున్నది. అకలంక జాతీయ స్వాతంత్ర్యవాదులకు అసల్పమైన అపజయము సంప్రాప్తించు చున్నది. తటస్థ దేశములలో నీకు కల్పింపబడిన విశ్వాసము నీస్థగారు దున్నది.

(గూటరు)

మంతెన వెంకటరాజుగారు

గుంటూరుజిల్లా కాంగ్రెసు సంఘస్థానమునకు తిరిగి ఎన్నుకొనబడిన యువకులు.

ఫ్రాంసు-ఇంగ్లాండుసఖ్యత

పార్లమెంటుల సమష్టిసమావేశ మనవసరం

సామ్రాజ్యాల సైన్యం కలయిక

లండను, మార్చి 13:—

బ్రిటిషు ఫ్రాంసు దేశముల రాజకీయ సఖ్యత స్పష్టముగా వెల్లడించుటకు రెండు దేశముల పార్లమెంటుల సమష్టిసమావేశములు జరుపరాదా యని కామన్సు సభలో సూచింపగ, రెండు దేశముల సహకారము పూర్తిగ చేకూరుచున్నందున సమష్టిసమావేశము అనవసరమని ఆర్. ఎ. బట్లరుగారు నుడివిరి.

ఆఫ్రికాలోనున్న బ్రిటిషు ఫ్రెంచివలసరాజ్యముల సైన్యములు కలసి మెలసి పనిచేయుటకు తగు నేర్పాటులు రెండు దేశముల వలసరాజ్యముల మంత్రులు కలసి తయారుచేసిరి పశ్చిమరంగమున రెండు దేశముల సైన్యములు ఎట్లు కలసిమెలసి యున్నవో అట్లు దూరమగనున్న వలసరాజ్యములందు సైన్యములుగూడ యుండవలెనని, ఆర్థిక సంపదలు కలియబోసుకొని సమష్టి సాంఘికాభివృద్ధిచేకూర్చుటకు రెండుసామ్రాజ్యములు ఒకటిగ పనిచేయుటకును ఉద్దేశింపిరి. (రూటరు)

దినమునకు 65 లక్షల పౌనులు

కామన్సుసభలో నౌకాదళమునకు, విమానదళమునకు సప్లయి మంత్రి కార్యాలయమునకు 700,000,000 పౌనుల అరువుచేయుట కనుమతి ప్రతిపాదించుచు సర్ జాన్ సైమన్‌గారు ప్రస్తుతము జరుగుచున్న వ్యయము అన్నిబాపతు ఋణముఖర్చులు అన్ని కలుపుకొని దినమున 65 లక్షలు వ్యయమగుచున్నదని తెలిపిరి.

(రూటరు)

మంగళవారం చేంబర్లెను ఉపన్యాసం

లండను, మార్చి 13:—

కామన్సుసభలో మంగళవారంనాడు యుద్ధం గూర్చి చర్చజరుగును. చేంబర్లేను ప్రధానిగారు ఉపన్యసింతురు. ఫిన్లాండుగూర్చి గూడ చర్చింపబడును. (రూటరు)

పశ్చిమరంగం

పారిస్, మార్చి 13:—

పశ్చిమరంగ మంతటను నేడు ప్రశాంతముగా నున్నదని ప్రకటించబడెను.

కాక్స్టన్‌హాల్ దురంతము

(4-వ పేజి తరువాయి)

ఫ్రీప్రెస్ జర్నలు

బ్రిటిష్ రిపబ్లిక్ సద్భక్తులను హంతకుడు అనుకరించెనని ఫ్రీప్రెస్ జర్నలు పొగుడుచున్నవి. సూటిగ భారత స్వాతంత్ర్యమునకు అపకారము చేసెను. సర్ మైకెల్ విరమరణము నొందెను. అని పత్రిక వ్రాయుచున్నది.

బి. జి. ఖేరుగారు

కాక్స్టన్‌హాలు దురంతమునకు మాజీప్రధాని శ్రీ బాలగంగాధరఖేరుగారు దుఃఖము ప్రకటించిరి. ఇట్టి దుర్వార్త తాను విని చాలకాలమైనదని ఆయన పెప్పెను. ఈ దుర్మార్గమును కాంగ్రెస్ వారులందరు తీవ్రముగా ఖండింతురని ఆయన చెప్పెను. "19 సంవత్సరములక్రిందట సర్ మైకేలు ఉద్యోగము చాలించుకొని వెళ్లిపోయెను. అప్పుడాయన భారతదేశమునకు అపకారము చేసినను ప్రజలు తమ అసమ్మతిని తెలుపుటచే నాగరిక ప్రపంచములో అతనికి చిన్నతనము మాయెను. 19 సంవత్సరము లైనతరువాత ఆయన ధైర్యవంతుడున్నప్పుడు ఆయనను యిట్లుచంపుట ఘోరము, అక్రమము" అని బి. జి. ఖేరుగారు చెప్పిరి.

బెంగాలు ప్రధాని సంతాపము

కలకత్తా, మార్చి 14:—

కాక్స్టనుహాలు దుర్మార్గమునకు బెంగాలు ప్రధాని ఫజ్లుల్‌హక్కుగారు సంతాపము తెలుపుచు నాన్నారు. "లండనులో జరిగిన దురాగతము నకు ఒక్క భారతదేశము మాత్రము గాక నాగరిక ప్రపంచమంతయు విస్మయము జెందియున్నది. అత్యంత నీచమగు నీ కార్యమును భారతీయు లందరును ఖండింతురని". అని హకుగారు చెప్పిరి. ఇండియా మంత్రిజెట్లాండు ప్రభుత్వ తప్పిదమని నందులకు ఆయన సంతాపము తెలియచ్చి ఈ

లండను మార్కెట్టు

(రూ. పై. కబిలో)

లండన్, మార్చి 13.—

ఫ్లాండరు, పోలియల్లో యుద్ధశాంతివార్తల వల్ల స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారము ఆశ్చర్యకరంగా నుండి ధరలు తిన్నగా త్రిప్పారెను. క్రొత్త ఋణము బుణము చందాలు పున్నుకొనుట సాయంకాలం 4 గంటలకు ముగిసెను. ఈ బుణపుపత్రము కొనువారి నుత చందాలు లభించియుండునని యెంచబడు చున్నది. వాల్ స్ట్రీటు వ్యాపారము నిలుకడతో ప్రారంభమయ్యెను.

నిత్య ధరలు

(రూటరు ప్రత్యేకచిత్రము)

లండను వెండి బంగారు

	లండను, మార్చి 13	
	కడపటి ధర	క్రిందటి
[illegible]	20 13/16	20-5/8
[illegible]	20-13/16	20-5/8
[illegible] బంగారు	3.8-0	3.8-0

లండను స్టాక్ మార్కెటు

	లండను, మార్చి 13		
	కడపటిధర	క్రిందట	
జాపాను బుణపత్రములు	3½%	పా 68⅞	69⅛
కెనడా పోల్సు	2½%	పా 73⅞	73½
దక్షిణ సుంకాలు	3½	1961	98¾ 98¼
యుద్ధబుణపత్రములు	3½	1952	పా 99¾ 99¼
కంటీనులలో	4%	1960/90	112¾ 112¼
రష్యన్ బాండ్లు	4%		పా 11[illegible]/- 109¾
బార్క్లేబ్యాంకి			పా 93¾ 93¼
ఈస్టర్నుబ్యాంకి			పా 4¾ 4-15/16
హాంగ్ కాంగ్ ప్యాంగ్ బ్యాంకు			పా 93 - 91½
కెనడియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా			పా 30½ 30⅞

లండను మార్కెటు

	లండను, మార్చి 13	
	కడపటిధర	క్రిందటి
[illegible] న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
	టు -4.03½	టు -4.03½
లండను ప్యారిసుకు	176-1/2	176-1/2
	టు -176¾	టు -176¾
,, జెర్మనుకు	—	—
,, బ్రూడీడీ	18.00	89.00
,, మాంట్రియల్	4.48/4.47	4.48/4.47
,, అమ్స్టర్డామ్	7.58/7.58	7.58/7.58
,, బ్యూనస్ ఐరిసుకు	28.60/28.75	28.60/28.75
,, మిలాన్	76.00	74 50
,, బర్లిన్	17.95/17.95	17.95/17.95
బొంబాయి (రూ)	1 6-31 32	1/6-31/32
[illegible] (పై)	1/32	1/6-1/32

వేరుసెనగ

(రూటరు) లండను, మార్చి 13

సెప్టెంబరు తీరపు	కడపటిధర	క్రిందట
[illegible] టన్ను 1-8		
	15-7-6 మార్చి	15-7-6
	Quoted	Quoted
	15-7-6 ఏప్రిల్	15 7-6
	Quoted	Quoted

న్యూయార్కు దూదిపంట

న్యూయార్కు, మార్చి 13

	కడపటిధర	క్రిందట
,,	10.82	1 .76
	10.70	10.59
,,	10.42	10 30
గ్రేడు మిడ్లింగు	10.96	10 82

నూనెగింజలు

అలిసినూనె

లండను, మార్చి 18

	కడపటిధర	క్రిందట
[illegible] లండన్-హాంబ్రిడ్ జైటు		
[illegible]	42/6	42/6

లండన్ ధాన్యాదులు

(రూటరు) లండను, మార్చి 13

గోధుమ, బోరియా	కడపటి	క్రిందట
[illegible]	16 0-0 మార్చి-ఏప్రిల్	16-0-0
	Quoted	Quoted
అమెరికా దిగుమతి బొంబాయి టన్ను		
	పా॥ 20-7-6 మార్చి-ఏప్రిల్	20-7 6
	Quoted	Quoted
ప్రత్యేకగింజలు		
ఈజిప్టు నల్లనివి	8-11-8 మార్చి-ఏప్రిల్	8 11 3
	Quoted	Quoted

కలకత్తా షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, మార్చి 13 —

నారమలలు మందముగా నిలుకడతోనుండెను. జూట్లలధర తక్కువగానుండెను. తేయాకు లు మందముగానుండెను. స్టెర్లింగ్ యిచ్చుట్టు చల కొంత బాగానుండెను. డబ్లర్ రబ్బరు టిటఫుర్ చేపలలకు గిరాకీయుండి ధరలు పెరిగెను. గవర్నమెంటు సెక్యూరిటీలు నిలుకడతో నుండెను.

బొంబయి షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, మార్చి 13.—

స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారము మందముగా నుండి ధరలుమాత్రము నిలుకడగా నుండెను. ముగింపువేళకు ధరలు స్థిరముగా నుండెను. బి. పి. నిలుకడతో నుండెను.

మూరకట్టు

తంతిద్వారా (తయారు)		పి 1/6-31 32
డిమాండు బ్యాంకిబిల్లు		పి 1/6-31/32
న్యూయార్కు టి, టి.		1/6-7/32
నిలుకడ		333

ఎస్టేటికస్టమ్సు సోజన్ వడ్డీ 2%

బంగారు వెండి ధరలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, మార్చి 13:—

వెండి 100 తులములకు తయారు	57 6-0
మొదటి వాయిదా (డ్యూటితో)	57 9-0
రెండవ వాయిదా ,,	57-13-0
బంకరాల బంగారు తయారు తు 1-8	42-12-0
మొదటి వాయిదా (డ్యూటితో)	42-13-0
రెండవ వాయిదా ,,	42-14-6
సవరను	1-8 27-9-0

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, మార్చి 13: —

బొంబాయి ప్రత్తిమార్కెటు ధర నిలకడగా ఉండెను. ముగింపుధర క్రింది విధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
బ్రోచ్ ఏప్రిల్-మే	(1940)	255-8-0
,, జూలై-ఆగస్టు		265 4 0
ఉమ్రా మార్చి	,,	229-12 0
,, మే	,,	233-8-0
,, జూలై	,,	238-4-0
బెంగాల్ మార్చి	,,	193 8-0
,, మే	,,	195-12-0
,, జూలై	,,	199-0-0
బ్రోచ్ (ఏప్రిల్-మే)	అత్యధికధర	260-8-0
,,	అత్యల్ప ధర	255-4-0

బొంబాయిపంటలు

బొంబాయి, మార్చి 13.—

గోధుమలు	(మే)	రూ. 4 8-0
అవిసెగింజలు	(మే)	6 14-6
వేరుసెనగ	(మే)	89 3 8

(అ. ప్రె)

కొలంబో రబ్బరు

కొలంబో, మార్చి 13:—

నేటి మధ్యా. 2-15 గం. రబ్బరు వెల ఈవిధముగా నుండెను. చాప క్రేప్ 55 సెంట్లు

నిన్నటి ముగింపుధర అదే

సింహళపు పంటలు

కొబ్బరి కొనుగు 1-కి రూ. 41/00

[illegible] రూ. (యస్. ఓ. బి. టన్ను 1-కి) రూ. 262/50 (ధరలు జరిగెను) (అ. ప్రె)

వేరుసెనగలు

చెన్నపురి, మార్చి 14 —

కోరమాండల్ మెషిన్ పప్పు ఫ్రెంచి ఆఫీసు లిమిటెడ్ క్రొత్తది మెషిన్ 32-0-0 32-6-0

గ్రామకొనుగోలు 32-0-0 32-6-0

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి) పొండుచ్చేరి అండు కడలూరు కడప, పొద్దుటూరు రెడి 66-0-0 66-8-0

ఎక్సుపూరు రెడి రు. 66-0-0 66-8-0

వేరుసెనగనూనె కొండి కొచ్చిరకము 500. పౌనులు గలది చెల

కొలంబో 79-8 0

పువ్వులనూనె (రెండ్ల పౌనులు తూకం

కలదబ్బా పరంగల్ రకము) 7-8-0

అముదము (సిల్ డిలెవరి) ఎక్సుపెల్లరు ఫర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు

కలది 105-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, మార్చి 14.—

చక్కెర (2 హండ్రెడ్ వైట్ బస్తా 1-కి)

ప్యారీస్ "యస్" షుగర్ బస్తా	35-8-9
జావా రెడి	36-4-9
స్వదేశ కృష్టల్ పంచదార	35-4-9
కాండీయా ఇండియన్ షుగర్	
రిఫైండు బ్రిటిష్ చక్కెర	

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి, మార్చి 14:—

పవరను 1-కి (బ్రోకుధర)	27-11-6
పవరను 1-కి (చిల్లరధర)	27-12-0
నింటుబార్ గోల్డుతులము 1-కి (రెడి)	42-10-0
,, ,, (వా)	42-3 0
గోల్డుయూసా తులము 1-కి	42 2 0
నీలు వెండి తులము 100-కి (రెడి)	58-8-0
నింటి ,, (వాయి)	57 8-0
వెండితులము 1-కి	0-9 9

శ్రీ రామకృష్ణంరాజుగారి హత్య కేసు

నందమూరి బ్రహ్మానందం, గన్నాబత్తుల నారాయణమూర్తిగార్ల వాంగ్మూలములు

(స్వకీయవార్తలు)

ఏలూరు, మార్చి 13:—

ప॥ గో॥ జిల్లా పెనుమంట్ర జడ్జిగారి యెదుట విచారణ జరుగుచున్న శ్రీ ఇజ్జూరి రామకృష్ణంరాజుగారి హత్యకేసువారు చేదు నిందితులలో నందమూరి బ్రహ్మానందం, గన్నాబత్తుల నారాయణమూర్తిగార్ల వాంగ్మూలం నిచ్చియుండిరి.

గన్నాబత్తుల నారాయణమూర్తిగారి వాంగ్మూలము.

పద్ధతిప్రకారం ముందుగా నిందితుడు క్రింద కోర్టువారిచుట యిచ్చిన వాంగ్మూలము చదివి వినిపింపబడెను. తరువాత ఈకేసులో నిందితులకు విరుద్ధముగావచ్చిన సాక్ష్యమునుబట్టి ఏమైనా చెప్పకొనవలసియున్నదియా అని అడుగగా నారాయణమూర్తిగారు తామేమియూ చేరం చేయలేదని చెప్పిరి.

ప్రశ్న:—ఈ కోర్టులో దాఖలు చేయబడిన తప్పుడు రశీదులలో కొన్ని మీచేత్రాలుగానివి, మీ ముద్రగాని కలిగియున్నవి. గ్రంథి రామయ్య, నల్లారావుగార్లు అవి మీ చేయివ్రాయబడినవని సాక్ష్యము చెప్పియుండిరి. ఆ రశీదులు మీవిగాచ్చినవేనా?

సాక్షి:— రశీదులలో 3 రశీదులపైనున్న సంతకములు నావి గా. వు నా వి వ లె నే యున్నవి. మిగిలినవానిపై నాసంతకపు రబ్బరు స్టాంపుయున్నది.

జడ్జిగారందుపై ఈ రశీదులపై సంతకములు నారాయణమూర్తిగారివి కావని ముద్దాయితరపున నాదమా యని అడిగిరి.

శ్రీ ఆర్. వి. రామారావుగారు ఈ సంతకములు నారాయణమూర్తిగారివి కావనియే మా వాదమనిరి.

జడ్జీగారు అట్లయిన ఈ విషయము జరిపవలుబడి రోజుల సాక్ష్య విచారణలోనూ ఎక్కడా సూచింపలేదే?

ఆర్. వి. రామారావుగారు:— ప్రాసిక్యూషనువారు సంతకాలు నందితుని దస్తూరికి రుజువు చేయలేదు.

అడిషనల్ రామారావుగారు:— ఈ రశీదులపై సంతకములు నారాయణమూర్తిగారివని సాక్షులు రుజువుచేసియున్నారు.

ప్రశ్న:— ఆ రబ్బరుస్టాంపు సంతకము మీరే వేసినారా?

జవాబు:— నేను వేయలేదు.

ప్రశ్న:— ఆ రబ్బరు స్టాంపు సాధారణంగా ఎవరిస్వాధీనంలో యుంటుంది?:—

జవాబు:— ఆఫీసు హెడ్ గుమాస్తాగారి స్వాధీనంలోయుంటుంది. ఇపుడుకూడా అక్కడే యుంటుంది.

ప్రశ్న:— అట్లయిన మీసీలు ఆఫీసులో అట్టేపెట్టేవారనీ, ఆసీలు ఎవరు ఏవిధంగా యుపయోగించే వారో మీకేమి తెలియదనియేగా మీభావము.

జవాబు:— నాభావమదియే.

ప్రశ్న:— గంధిచల్లారావు, రామానుజయ్యగార్లు, తాము సొమ్ము చెల్లించినపుడు ఈరశీదులు ఇవ్వబడిన వని చెప్పినారు. అది నిజమైతే ఆప్రకారం చిరాలో జమలలే చెందుచేత?

జవాబు:— నేను క్రొత్తగా ఉద్యోగంలోకి వచ్చుటవలన ఆఫీసువారు చెప్పినకీతిగా క్రమక్రమగా అనుసరించితిని. ఆఫీసు సంగతులు నా కేమియు తెలియవు.

ప్రశ్న:— ప్రాసిక్యూషనువారి సాక్ష్యమేమనగా మీరుచేసిన పంచాయతీ వ్రవ్యాపహరణం అంతా రామకృష్ణం రాజుగారు, చల్లారావు, రామానుజయ్యగార్ల వద్దనుండి పట్టుకొనిన యీ దొంగరశీదులవలన బెల్లడిలైనదనియూ, అందువలన వీరశీదులు పెట్టియినా, చివరకు హత్యగా నించియయినా సంపాదించుటకు మీరు యుద్దేశము కలిగెనని చెప్పబడుచున్నది. దీనికి మీజవాబేమి?

జవాబు:—ఆ రశీదులు వారివద్దనుంచి తిరిగి సంపాదించుదమనీ, వారిని చంపివేయవలెనని నా కెన్నడూ యుద్దేశంకలగలేదు.

ప్రశ్న:— రామకృష్ణంరాజుగారు మీపైదర్యాప్తీసిలో చెప్పనని చెప్పరించి మీపై పైయధికారులకు రిపోర్టుచేయుదుగా, మీ అన్నగారు మీవ్యవహారములగజేసుకొని, రాజీపరిష్కారం చేయుటకు ప్రయత్నించినట్లు సాక్ష్యమున్నది. అది నిజమునచో అది మీరు వ్యతిరేకముగాయుండును. ఏమనెదరు?

జవాబు:—రాజీ విషయమై మా అన్నగారు కలుగజేసికొనిరి. కాని ఆ విషయములు నా కేమియూ తెలియవు.

ప్రశ్న:—తరువాత ఆఖరున జరిగిన సమావేశములో దం. నారాయణరాజు, తటవర్తి కృష్ణమూర్తిగార్లు యున్నప్పుడు మీతరపున రంగారావుగారు రామకృష్ణంరాజుగారిని ఈ రశీదులను ఇమ్మనమని అడుగగా యిచ్చుటకు నిరాకరించగా, రాజీ పరిష్కారం చెడిపోయినట్లు సాక్ష్య మివ్వబడినది. అది నిజమైనచో మీరు కోపమునకు కారణమున్నదే? ఏమనెదరు?

జవాబు:—నా అన్నగారు ఈరశీదుల విషయము రామకృష్ణం రాజుగారిని అడిగినారను విషయం నాకు తెలియదు. వారు ఏమీ నాతో చెప్పలేదు.

ప్రశ్న:-ఆఖరు సమావేశంలో రామకృష్ణం రాజుగారితో రాజీప్రయత్నము విఫలమైన తరువాత మీకు రాజుగారిమీద ఆగ్రహం వచ్చినదనీ, మీరు వారిపై కుట్రకేసులు ప్రారంభించారనీ, మీరందరూ రంగారావుగారి రింటియందు కొట్టియందు కుట్ర సమావేశములు జరిపిరనీ పచ్చయ్య సాక్ష్యం చెప్పియున్నాడు. నిజమేనా?

జవాబు:-అంతా అసత్యాలు.

ప్ర:-మీరు రాజుగారి యింటివారి రాళపోకలు గమనిస్తూ యుండేవా రనిన్నీ, 22-5-39 రాత్రి సార్చిలైటు చేబూని వారిని సాక్ష్యగానుంచుటకు వారి యింటికి వెళ్లినారనీ పచ్చయ్య చెప్పినారు. నిజమేనా?

జవాబు:-అదియూ అసత్యము.

ప్రశ్న:-రామకృష్ణం రాజుగారు యింటికడ్డ మీగుబయట నుంచున్నారనీ, 1 మొదలు 7 కరకు సుద్దాయిలు లోనికి వెళ్లినారని, కొంత సేపటికి ఈ రుకూడా రామకృష్ణం రాజుగారి కొట్టిలో పారవేయబడిన పెట్టెలు వెదకులకు వెళ్లినారనీ పచ్చయ్య చెప్పినది నిజమేనా?

జవాబు:-అది అంతియూ అసత్యము.

ప్రశ్న:-రామకృష్ణం రాజుగారు మీమీద పై అధికారులకు రిపోర్టు యిచ్చినారని, అది యిచ్చిన నాట్లు గోనెలకు వారు హత్యగావింప బడినారనుటనిజమేనా?

జవాబు— రిపోర్టు సంగతే నాకు తెలియదు.

ప్రశ్న:—పరిమి పచ్చయ్య ఈ విధంగా నీపై వ్యతిరేకంగా సాక్ష్యము చెప్పుటకు కారణమేమైన చెప్పగలరా?

జవాబు!- పచ్చయ్య రిజాలా మునిసి.

ధండు నారాయణరాజుగారు, దంతులూరి నారాయణరాజుగారు మా కుటుంబమునకు విరోధులు.

మా కుటుంబమును పాడుచేయవలెనని అతని చేత ఈఅబద్ధపుసాక్ష్యం చెప్పించినారు. అతనికి ఉద్యోగం యిస్తానని చెప్పి తలా అబద్ధములు చెప్పించినారు.

ప్రశ్న:—నీతరపున నీఅన్న రంగారావుగారు నీవల్ల తేలవలసిన అపహరింపబడినదనే మొత్తముకుగాను రు 1108-9-0 పంచాయతీబోర్డుకు యిచ్చినట్లు సాక్ష్యం యున్నది. అది నిజమేనా? ఏ పరిస్థితులలో యివ్వబడినదో చెప్పగలవా?

జవాబు:—చెల్లించినమాట నిజమే. నాతరపున మా అన్నగారు 1108-9.0 బోర్డులో చెల్లించినది నిజమే.

ప్రశ్న:—ఏసందర్భంలో యిచ్చినారో చెప్పగలవా?

జవాబు:—రామకృష్ణంరాజుగారు మా అన్నగారితో నా వల్ల కొంత సొమ్ము బోర్డుకు రావలసినదని చెప్పినారని నన్ను నా అన్నగారు అడిగినారు. నేను బాకీలేదని చెప్పినాను. రాజుగారు వదిలిలాను మాఅన్నగారిని అడుగగా వారు సొమ్ము యిచ్చినానని చెప్పినారు.

నందమూరి బ్రహ్మానందంగారు

తరువాత ఈ కేసులో 9-వ నిందితుడగు నందమూరి బ్రహ్మానందంగా క్రింది వాంగ్మూలం యిచ్చినారు.

"క్రిందికోర్టు వాంగ్మూలం చదువుగా విన్నాను. సరిగానున్నది. తేడేమీ లేదు చేయలేదు.

ప్రశ్న:— ఈ కేసులో మూడురశీదులు నీ విచ్చినట్లున్నవి. అవి రామానుజయ్యరాజుగారికి ఇచ్చినవి. అవి మీరు ప్రెసిడెంటు కెలిగేటుగాయుండగా యిచ్చినవని రామానుజయ్య చెప్పెను. నిజమేనా?

జవాబు:— అవి నేనిచ్చినవరశీదులే.

ప్రశ్న:— పంచాయతీబోర్డు పుస్తకములు చూడగా ఈ రశీదులబాపతు మొత్తములు కొన్ని అసలే జమకట్టబడలేదు. కొన్ని తక్కువగా జమకట్టబడినవి. అవి ఎందువలన అట్టులున్నవి.

జవాబు:— నేను నామకః ప్రెసిడెంటుగా పనిచేసితిని. డబ్బుసంబంధం నాకేమీలేదు. అది అంతా నారాయణమూర్తిగారే చూచుచుండిరి. పైకం అంతా నారాయణమూర్తిగారే తీసికొనుచుండిరి. కమాస్తాలు నన్నెక్కడ సంతకం పెట్టమంటే అక్కడ సంతకం పెట్టుచుండేవాడను.

ప్రశ్న:—రంగారావుగారు నీతరపున నారాయణమూర్తిగారి తరపునా రాజుగారితో రాజీప్రయత్నములు చేసినారనీ, రాజుగారు మీ వ్యవహారమంతా బయటపెడుతామని బెదరించినారనీ సాక్ష్యము వచ్చినది నిజమా?

జవాబు:—రాజీ ఏమీ చెడిపోలేదు. రాజుగారెపుడూ బెదరించనూలేదు.

ప్రశ్న:—రంగారావుగారింటిలో రాజీమరతులు చిత్తువ్రాసినపుడూ, రాజుగారింటిలో సాఫువ్రాసినపుడూ, మీరు అక్కడయున్నారని కృత్తివెంటి వెంకటేశ్వరరావుగారూ, తటవర్తి కృష్ణమూర్తిగారూ సాక్ష్యం చెప్పారు. తరువాత జగన్నాథ రాజుగారింటివద్ద రామకృష్ణంరాజుగారు తప్పుడురశీదులు మీకు యివ్వమన్నారనీ అందువలన రాజీ చెడిపోయిందనీ సాక్ష్యమున్నది. అది నిజమైతే మీకు రాజుగారిపై క్రోధము జనించుటకు కారణమున్నది. ఏమనెదరు.

జవాబు:— రంగారావుగారింటివద్ద చిత్తువ్రాసినపుడూ, రాజుగారింటివద్ద సాఫువ్రాసినపుడూ నేనుండినది నిజమేగాని, గాదిరాజు జగన్నాథ రాజుగారింటివద్దకు నేనెపుడూ వెళ్ళలేదు. అక్కడ ఏమి జరిగినదో నాకు తెలియదు.

ప్రశ్న:— రంగారావుగారు, మీకు సంబంధించిన తప్పుడు రశీదులకు కూడా సంబంధించిన కొంత సొమ్ము మొత్తము రు 1100/- పంచాయతీ బోర్డులో జమ కట్టినపుడు మీరుకూడా యున్నారని ప్రాసిక్యూషనువారి సాక్ష్యమువలన తేలుచున్నది.

జవాబు:— రంగారావుగారు చెల్లించినాను. అందులకు కారణము, డబ్బు సంబంధము అంతా నారాయణమూర్తిగారిదే గనక, నా తాలూకు నారాయణమూర్తిగారి తాలూకు రశీదులసొమ్ము కూడా చెల్లించినారు.

ప్రశ్న:-రాజీప్రయత్నములు విఫలమైన తర్వాత మీరు ఎక్కువ ఆగ్రహము చెంది ఆ రశీదుల నేలాగునైన సంపాదించు నిమిత్తం రంగారావుగారింట్లో కుట్రచేసినారనీ, అక్కడమీరుకొన్ని కుట్రసమావేశాలకు హాజరైనారనీ పచ్చయ్య సాక్ష్యము చెప్పెను. ఏమనెదరు.

జవాబు:-నేను కుట్రాలోచన తెలుపుచేయలేదు. రంగారావుగారింట్లో మేమెపుడూ కలుసుకొనలేదు.

ప్రశ్న:-నాలుగవ సమావేశంలో మీరు మీ యత్నం లో సఫలీకరులంగులకు గాబ్రియేలు సహాయం తీసికొవాలని పలహా యిచ్చినట్లు పచ్చయ్య సాక్ష్యమిచ్చినాడు. నిజమేనా?

జవాబు— అంతయూ అసత్యము.

ప్రశ్న:—18-5-39 తేదీని రంగారావుగారి హోటులో జరిగిన కుట్రసమావేశంలో నాలుగానిని పంపునే చంపివేసి రశీదులు సంపాదించేందుకు నిర్ణయం జరిగిందనీ, ఆ సమావేశంలో రాజుగారిని చంపినవారికి రంగారావుగారు రు 500 బహుమాన మిచ్చెదమని ప్రకటించినారనీ, ఆ సమావేశంలో మీరు హాజరైనారనీ పచ్చయ్య సాక్ష్యమిచ్చినాడు. అది నిజమైతే మీరు 22 వ తేదీ దాదాపులో రాజుగారి వారిని జరుపబడు నవేవిషయం తెలియునట్లుగానవలసి వస్తుంది. ఏమనెదరు?

జవాబు:— అది అంతియు అసత్యము.

ప్రశ్న:— పెన్నాప్రగడ రామమూర్తిగారు నీవూ, పచ్చయ్యా, వేగేసన పెదసుబ్బరాజు దారపురెడ్డి శ్రీరామమూర్తి ఒకనాటి అర్ధరాత్రి తాలూకాబోర్డు టెన్నిస్ గ్రౌండులో కూర్చుని యున్నారనీ, నీవపుడు "తప్పంతా నారాయణమూర్తిపై త్రోసివేసినామ"ని అన్నావనీ "వాడు మనల నేలాగూ బ్రతుకనీయడురా" అని అన్నావనీ సాక్ష్యంచెప్పినాడు. అది నిజమయిన నీవు రాజుగారిని నీవిరోధిగ్రింద పరిగణించుచున్నటులే తేలును. మీసమాధాన మేమి?

జవాబు:-నేనెన్నడూ తాలూకా బోర్డు టెన్నిసు కోర్టులో పైనాటలో ఎప్పుడూ మాట్లాడలేదు.

ప్రశ్న:-హత్యకు పూర్వం కొన్నిరోజుల నుండి మీరూ, పచ్చయ్యయున్నూ, వేగేసన పెద సుబ్బరాజూ కలసి తాలూకా బోర్డు ఆఫీసులో రాత్రులు పరుండుచుండెడి వారని వేములపాటి సుబ్బన్న—తన సాక్ష్యంలో చెప్పినాడు. అది నిజమైతే మీరు రహస్యంగా, ఏదైన యొక రహస్యకారణాలవలన, ఆలాగు సమావేశమగు చున్నారని తేలుతుంది నిజమా?

జవాబు:-నేనెప్పుడూ తాలూకా బోర్డు ఆఫీసులో పరుండలేదు. సుబ్బన్న చెప్పినది నిజము కాదు.

ప్రశ్న:—సాక్ష్యంవలన పచ్చయ్య మీ నేస్నేహితుడనీ, మీ వ్యవహారం మరగానే వారిని స్నేహితులను తేలుకా కాంగ్రెసుకార్యకర్తలనీ వివారణలో మీ కాగితాలు వ్రాసినవారు, కమర్ అట్టివాడు మీకు సహాయంగా సాక్ష్యం చెప్పుటకు కారణం చెప్పగలరా?

జవాబు:—పచ్చయ్య ఎప్పుడు నా స్నేహితుడుకాడు. అతను పిటీషనులు వ్రాసి తిరిగినవాడు.

ప్రశ్న:—మీ నిమిత్తమై తాలూకా కాంగ్రెసు కమిటీవారి రిపోర్టు మీరాకకై ఏమూడు తీసికొని వెళ్లి జిల్లా పంచాయతీ ఆఫీసరుగారికి స్వాధీనము తీసికొనివెళ్లినానని పచ్చయ్య చెప్పినాడు. అది నిజమైతే అతను నీ స్నేహితుడని రుజువగును. అది నిజమా?

జవాబు:—నే నెన్నడూ అతనిని అలాపంపించలేదు.

ప్రశ్న:—"డి" నస్తు కల రశీదులోని పాకి అక్షరములు నీవివేనా?

జవాబు:—నావియే.

ప్రశ్న:—పై రశీదులోని మొత్తమున్ను, తప్పుడు రశీదులలో మరొకజాని తాలూకు మొత్తమున్నూ, ఒక మనిషి? రెండిటిలు ఒకే వ్రాతతన యిచ్చినట్లున్నది.

యెందువలనవో చెప్పగలవా?

జవాబు:—ఆ రశీదులు రెండూ నేనొక్కరోజునే యివ్వలేదు. ఒక రశీదు రోజూ, రెండవది మరో రోజున యిచ్చితిని. అందలి తేదీలు గుమాస్తావేసి యుండును. నేనెరిగినే సాక్షులను విచారించుకొనెను.

ఏప్రెలు 24 తేదిని నేను నా కుటుంబ క్షేమ ఆరోగ్యమును చేయించుటకు మద్రాసు తీసికొని వెళ్లితిని. ఆ మేను జనరలు ఆస్పత్రిలో యుంచి నారము రోజులైన తర్వాత తిరిగి వచ్చితిని. మరల మే 6 తేదీ వెళ్లి 10 తేదీ తిరిగి వచ్చితిని. మరల మే 17 తేదీ వెళ్లి మే 23 తేదీని తిరిగి వచ్చితిని. రామకృష్ణంరాజుగారు మే 18 వ తేదీని నా ఎరుకనే జిల్లా పంచాయతీ ఆఫీసరుగారివద్ద దాఖలుచేసినారు. నాకూ కోటయ్య నాయుడుగారికీ స్నేహంలేదు. వారెవరో నాకు తెలియదు. వేగేసన పెదసుబ్బరాజుగారికి నాకు తెలియదు. కందర్ప శీతారామయ్య గారికీ నాకూ విరోధం 1938 లో రంగారావుగారూ నేనూ బోటీలుకే పోటీ చేసినాము. అప్పటినుండే వారికీ నాకూ విరోధం.

ప్రశ్న:—అట్లైన నీవు జిల్లాబోర్డు ప్రెసిడెంటుగా పనిచేసే నీ ప్రక్కన, ఆ బ్బు వ్యవహారమంతా నారివిగానే పెట్టి వారితిమ్మరిపైఅంతగా విశ్వసించుటకు, అంత బ్యాంకు వారిమీదనే పెట్టుటకు కారణం ఏమి?

జవాబు:— నారాయణమూర్తిగారు నన్ను జిల్లాబోర్డు ప్రెసిడెంటు చేశారు గనుక వారు వారియందు విశ్వాసముండెను. గనుక పంచాయతీ బోర్డు మేనేజిమెంటు అంతా వారిపైనే పడిపోతిని.

నేనెవరికీ సాక్షులను విచారించుకొనలేదు.

ఏలూరు జ్యూటు మిల్లు సమ్మె ముగియుట

ఏలూరు, మార్చి 18: —

గత పదునాలుగు మాసముల నుండి ఏలూరు జ్యూటు మిల్లు యూనిటీ తరుఫవలన నున్న పన్నెండు వేలమంది కూలీలు మిల్లు యజమానులకు రాజీ జరుపుటకే నేటితో సమ్మె ముగింపబడినది. కూలీలందరూ పనిలోనికి యథాప్రకారము వచ్చెదరని తెలిసినది.

(స్వ. వి)

వాళ్ళకుల వమటకంటె

నివారణ చేసునాసుట నిమంజనము

[illegible]

మలాం MALAM

(పైపూతకు వాడవారికి)

[illegible]

అవయవ గోపములలన కలుగు పొర్బల్యమును మంగు పూర్తిగా నొలగించును. కోరమన కంతకు నూతన చికాసమును, శక్తిని ప్రసాదించును.

[illegible] రు. 5/- వి. పి. వార్జి ప్రత్యేకము.

చరిత్రము! కోర ఆరోగ్యమునకు సంబంధించిన విషయములన్నియు చిత్రపటములతో పాటు పొందుపరుపబడిన మా 44 పేజీల క్యాటలాగునన్నూ మీ వ్యవసాయదారులలో నొక క్యాటలాగునన్నూ, మాకు వ్రాసినవెంటనే ఉచితముగా పంపబడును. 16 సి. యం. యస్. ప్రక్రియలు పూర్తి వివరములతో వ్రాయబడినవి.

సి. యం. యస్ పైపూతలన్నియు క్రొత్తవి నీలుపేరు, బాగుగ వ్యాకింపుచేయబడిన స్థితిలో మా సోల్ సెల్లింగ్ ఏజెంట్లవద్దనున్న పరలపట్టి నమసరించి అమ్మబడును:—

బే. బోలాంభాయ్ అండ్ కో., 260, సైదాబజార్ రోడ్, మద్రాసు.

ప్రాన్‌లాల్ అండ్ సన్స్, 51, ఆర్మాట్ శ్రీనివాసాచారి స్ట్రీట్లు, బెంగుళూరు సిటీ.

హైదరాబాద్ & సికింద్రాబాద్; జి. జె. పారెఖ్ అండ్ కో.

చైనీసు మెడికల్ స్టోర్ (స్థాపితము 1930)

హెడ్ ఆఫీసు:—28, అపోలోస్ట్రీట్, ఫోర్టు, బొంబాయి.

బ్రాంచీలు:— అహమ్మదాబాదు, ఢిల్లీ & కలకత్తా.

ఆంధ్రపత్రిక
31 వ ఉగాది సంచికలో
మీప్రకటనలను ప్రచురింపుడు

ఆంధ్రపత్రిక
1940 సం॥ మార్చి 14 తేది గురువారము

Advertise in
Andhra Patrika
31st Annual Supplement

53-వ కాంగ్రెసు

—(*)—

మహాసభకు యేర్పాట్లు పూర్తియగుచుండుట

—*—

వర్షాలు విస్తారంగా కురియుచుండుట

గాంధిమహాత్ముడు మున్నగు నాయకుల రాక - ఖద్దరుస్వదేశీప్రదర్శనం

రాంఘరు, మార్చి 14:—

భారత కాంగ్రెసు కార్యసంఘ సభ్యులలో సర్దార్ వల్లభాయిపటేలు, భూలాభాయి దేశాయి, శ్రీమతి సరోజినీ దేవి గార్లు యీవాళ ఉదయము రాంఘరు వచ్చారు.

పండిత జవహర్‌లాలు నెహ్రూ, సేటు జమునాలాలు బజాజు గార్లు రేపు ఇక్కడికివస్తారు.

మాజీ మద్రాసు కాంగ్రెసు ప్రధానమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారి గారుకూడా రేపే యిక్కడికివస్తారు. (అ. ప్రె.)

సేటు జమునాలాల్ బజాజు గారు నిన్న వార్ధానుంచి రాంఘరుకు బయలుదేరారు.

భారత కాంగ్రెసు సంఘసభ్యులతీర్మానాలు

భారతకాంగ్రెసు సంఘసభ్యులలో చాలా మంది భారతకాంగ్రెసు సంఘసభలో కొన్ని తీర్మానాలను వుపపాదిస్తామని నోటీసు యిచ్చారు. ఈ తీర్మానాలనుగురించి ముందుగా భారతకాంగ్రెసు కార్యసంఘసభలో చర్చజరుగుతుంది. వాటిలో ముఖ్యమైనవని తోచినవాటిని విషయనిర్ణయ సంఘసభలో కార్యసంఘంవారు వుపపాదిస్తారు. యుద్ధమును ప్రస్తుత భారతదేశ రాజకీయ స్థితిని గురించి పాట్నాలో భారత కాంగ్రెసు కార్యసంఘ సభలో ఆమోదింపబడిన తీర్మానము నొక్క దానిని మాత్రమే కాంగ్రెసు మహాసభలో వుపపాదించవలె నని ప్రస్తుతం కార్యసంఘంవారు నిశ్చయించారు.

బీహారులో 400 మంది కాంగ్రెసు వారిని అరెస్టుచేయ దలచుట

పాట్నాలో భారత కాంగ్రెసు కార్యసంఘ సభలో భారత స్వరాజ్యమును గురించిన తీర్మానం ఆమోదించబడిన తరువాత దేశంలో అన్ని రాష్ట్రాలలోను కాంగ్రెసువారిని కాంగ్రెసు సోషలిస్టుపార్టీవారిని చాలామందిని అధికారులు అరెస్టుచేస్తున్నారు. కాంగ్రెసు సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి జయప్రకాశనారాయణగారిని అరెస్టుచేశారు. పాట్నాలో భారత కాంగ్రెసు కార్యసంఘం వారు స్వరాజ్యమును గురించిన తీర్మానమును ఆమోదించడంవల్లనే దొరతనంవారు అరెస్టులను ప్రారంభించారా? అనే ప్రశ్న రాంఘరులో ప్రస్తుతం వున్న కాంగ్రెసు నాయకులలో కలిగింది.

సత్యాగ్రహ తీర్మానము

ఒక్క బీహారురాష్ట్రంలోనే 400 మంది కాంగ్రెసు వారిని అరెస్టు చేయడానికి రాష్ట్రీయ ప్రభుత్వం వారు నిశ్చయించారని ఒక్కనాయకుడు చెప్పాడు. దొరతనంవారి సమయంలో యీలాగు చేస్తూ వుండడంవల్ల సత్యాగ్రహతీర్మానం రాంఘరు కాంగ్రెసు మహాసభలోనే ఆమోదింపబడవచ్చును-అని మరికొందరన్నారు. (యు. ప్రె.)

ఓరుగాలితో గొప్పవానలు కురుస్తుండుట

ఇక్కడ ప్రతిరోజు ఓరుగాలితో గొప్పవానలు కురుస్తున్నాయి. దీనివల్ల కుటీరాలను కట్టించేపనికి ఆటంకం కలిగింది. ఇదివరకు కట్టబడిన కొన్ని కుటీరాలకు నష్టం కలిగింది. విషయనిర్ణయ సంఘ సభనిమిత్తం కట్టబడిన పెండాలుకు యిదివరకువేసిన పైకప్పును తీసివేసి వర్షంకురిసినా లోపలికి నీరుపడకుండా వుండేలాగు కొత్తగా పైకప్పు వేయించారు. నిన్న పగలప్రమాదం వాన కురియలేదు. మొన్నరాత్రి గొప్పవానకురిసినది.

18 తేదీలోగా ప్రేక్షకులు రాకూడదు

ఈసారి 18 వ తేదీలోగా ప్రేక్షకులు రాంఘరు వస్తే వారికి వసతులు సరిగా లభించవు. ఇలోగా కుటీరాలనిర్మాణం పూర్తికాదు. కాని విషయనిర్ణయ సభలకు రాగోరేవారు మాత్రము యీలోగా రావచ్చును. అని సన్మానసంఘము వారు ప్రకటించారు.

జే. బి. కృపాలనీగారి రాక ఆదిమవాసుల పోరేగింపు

భారత కాంగ్రెసు కార్యదర్శి ఆచార్య జే. బి. కృపాలనీగారు నిన్న రాంఘరు వచ్చారు. ఈప్రాంతంలో వుండే ఆదిమవాసులు నిన్న ఉదయం గాంధి టోపీలను ధరించి పాటలను పాడుతూ కాంగ్రెసునగరులో వూరేగింపు జరిపారు.

గాంధిమహాత్ముడు ఖద్దరు ప్రదర్శనమును యీవాళనే చేరుస్తాడు

గాంధిమహాత్ముడు మొదలైనవారు యీ వాళనే వస్తారు. ఈవాళ సాయంకాలమే గాంధి మహాత్ముడు ఖద్దరు గృహపరిశ్రమల ప్రదర్శనమును తెరుస్తాడు.

మౌలానా అబులుకలాం అజదుగారి పూరేగింపు

53 వ భారత కాంగ్రెసు మహాసభకు అధ్యక్షుడుగా యెన్నుకోబడిన మౌలానా అబులుకలాం అజదుగారు రేపు వుదయం యిక్కడకు వస్తారు. రేపు వుదయం గొప్పవూరేగింపుతో వారిని రైలు స్టేషనునుంచి కాంగ్రెసు నగరానికి, అనగా మజహార్‌పూరుకు తీసుకొనివస్తారు.

ప్రకృతి రామణీయకం

53 వ కాంగ్రెసు మహాసభ జరిగేస్థలానికి చుట్టు ఎత్తయినకొండల వరుసలున్నాయి. రాంఘరుగ్రామం దామోదరనదీతీరంలో హజారీబాగుజిల్లాలో చోటానాగపూరు ప్లెటోలోవుంది.

అడవిని నగరంగా మార్చుట

ఈప్రాంతంలో రుప్పలు పొదులు గడ్డి గావం మొదలైనవి విస్తారంగావున్నాయి. సన్మానసంఘంవారు వీటివన్నిటిని తీసివేయించి స్థలమును సరుసుచేయించారు. ఇక్కడ చాలా పెండాలులను కుటీరాలను కట్టించారు. నగరానికి కొండలకు మధ్య సాలువెట్ల అడవులున్నాయి. నిర్మానుష్యంగావుండే యీ అడవిప్రాంతం యిప్పుడు వేలకొలది ప్రజలతో నిండిన నగరంగా మారిపోయింది.

దామోదరనది

దామోదరనది నగరానికి వుత్తర భాగంలో వుంది. నీరు వడిగా ప్రవహిస్తూవుంటుంది. వరదలోజులలో చాలా వడిదుడుకుగా వుంటుంది గాని యిప్పుడు చాలా ప్రశాంతంగానే వుంది. దీని అడుగున రాతిభూమి వుంది. ఈనది వక్రకొండలోంచి జారిపడుతోంది. దీనిమీద వక అందమైన యినుపవంతెన వుంది. పాట్నానుంచి రాంచీకి వెళ్లే రోడ్డులో యీ వంతెన వుంది. ఈరోడ్డు నగరానికి తూర్పున వుంది.

రాంచీ పోయే కొండదారిలోని సౌందర్యము

ఈ వంతెనకు మూడు మయిళ్ల దూరంలో 1200 అడుగుల దిగువను మిక్కిలి అందమయిన సుడిభూములు (ఫ్లైయులు) ఉన్నాయి. అడవులతో కూడిన కొండలనుండ రాంచికి వెళ్లే రోడు చాలా మెరికలతో కూడివుంది. ఈ కొండ దారి 10 మయిళ్లు. రాంచిపట్టణం నగరానికి 30 మైళ్ల దూరంలో వుంది.

వింధ్యపర్వతాలు - హజారీబాగురోడు

కాంగ్రెసు నగరానికి తూర్పునను పడమటనూ హజారీబాగు పర్వతశ్రేణి లున్నాయి. ఇవి వింధ్యపర్వతాలపూర్వకొనలో వున్నాయి. వీటిని మైళ్లు కొండలనికూడా అంటారు. హజారీబాగు పట్టణానికి వెళ్లేరోడ్డు ఉత్తరభాగంలో వుంది. పాట్నాను రాంచినీ కలుపుతూ కలకత్తానుంచి ఢిల్లీకివెళ్లే ట్రంకురోడ్డుకు అడ్డంగా హజారీబాగురోడ్డు వుంది.

క్రూరమృగాలు

ఈ ప్రాంతంలోని అడవిలో పెద్దపులులు మొదలైన క్రూరమృగాలు విస్తారంగా వున్నాయి. ఇవి రాత్రిళ్లు యీరోడ్డుమీద తిరుగుతూ వుంటాయి.

ఇనుపదారులు

బి. ఎన్. రైల్వేకంపెనీ వారి యినుపదారి కాంగ్రెసు నగరపద్ద హజారీబాగు రోడ్డుమీదుగా అడ్డంగాపోయినది. దక్షిణంనుంచి వచ్చినంనుంచి కాంగ్రెసు మహాసభకు వచ్చేవారు బి. ఎన్. రైల్వేవారి రైలుస్టేషనులోదిగుతారు. దీనికి రాంఘరుస్టేషను అని పేరుపెట్టారు.

స్పెషలు ట్రెయినులు

ఇ. ఐ. రైల్వే కంపెనీవారి ఇనుపదారి గౌహతివానుంచి బారక్‌నాకు అటనుంచి దాల్టాగంజికిన్నీ హజారీబాగుకొండప్రక్కనే వుంది. వీరు రాంచిరోడు రైలుస్టేషనుపద్ద ప్రయాణీకుల నిమిత్తం చాలా యేర్పాట్లు చేశారు. ఈ నెల 10 వ తేదీని హౌరా నుంచి న్నీ మాంఘీరు నుంచి న్నీ మొకామామీదుగా దానాపూరునుంచిన్నీ స్పెషలు ట్రెయినులు నడుపుతారు వస్తాయి. 17 వ తేదీ గయనుంచి పాట్నానుంచి ఒక స్పెషలు ట్రెయిను వస్తుంది. 18 వ తేదీని పాట్నానుంచిన్నీ కౌమ్పూరునుంచిన్నీ రెండు స్పెషలు ట్రెయినులు వస్తాయి.

మోటారుబస్సులు

రైలుస్టేషనుల పద్దనుంచి కాంగ్రెసునగరపు ప్రయాణీకులను తీసుకొనిరావడానికి చాలా మోటారుబస్సులు సిద్ధంగా వున్నాయి. ఇవి అస్థమానం నగరానికీ రైలుస్టేషనులకూ మధ్య తిరుగుతూ వుంటాయి

నిరుడొక ఆందోళనం యీ యేడు మరినక ఆందోళనం

నిరుడు 52 వ భారతకాంగ్రెసు మహాసభ హరిపూరాలో జరిగినప్పుడు గాంధిమహాత్ముడు రాజకోటలో నిరశనదీక్షను వూనివుండడంవల్ల కాంగ్రెసు మహాసభకు వచ్చినవారిలో చాలా ఆందోళనం కలిగింది. ఈయేడు యీరాష్ట్రంలో యుద్ధంజరుగుతూ వుండడంవల్లను స్వరాజ్యమును గురించి కాంగ్రెసువారు కోరిన షరతులకు దొరతనం వారంగీకరించక పోవడంవల్లను మళ్లీ సత్యాగ్రహమును జరపవలసిన అగత్యం కనబడుతూ వుండడంవల్లనూ గాంధిమహాత్ముడు దిల్లీపురి దగ్గిరనేవున్నప్పటికి రాంఘరు మహాసభకు వచ్చినవారిలో ఆందోళనంకలుగుతూ వుంది.

కాంగ్రెసునగరంలో పెండాలులు కుటీరాలు

మునుపు ధాన్యమును నిండించే పంటభూములున్న ప్రదేశంలో యిప్పుడు అతివిశాలమయిన కాంగ్రెసు మహాసభాశాలను నిర్మించారు. దీనికి చుట్టు ప్రాకారం వుందిగాని పైన కప్పలేదు. దీనిలో ప్రేక్షకులు కూర్చోడానికి అంతరువులు అంతరువులుగా గాలరీలను కట్టించారు.

అయిదు ద్వారాలు

సింహద్వారం చాలా అందంగా వుంది. దీని వెడల్పు 50 అడుగులు. దీనిని మొగలాయీపద్ధతిగా కట్టించారు. ఇదిగాక మరి నాలుగుద్వారాలు కూడా వున్నాయి. వీటిమీద బౌద్ధమత చిత్రాలు చాలా వున్నాయి.

జాతీయపతాకస్తంభం

అశోకుని స్తంభంఆకారంతో జాతీయపతాకస్తంభమును కట్టిస్తున్నారు. భూమి మట్టంనుంచి 100 అడుగుల యెత్తున దీనిమీద కాంగ్రెసు త్రివర్ణపతాకం యెగురుతూ వుంటుంది.

వర్షానికి పనికివచ్చే కుటీరాలు

కుటుంబాలతో వచ్చేవారి నిమిత్తం మూడు రకాల కుటీరాలను కట్టించారు. వీటికి నుట్టు దనుల కింద గడ్డిచాపలను అమర్చారు. వెదురు కర్రలను పాతి వాటికి చాపలను బిగించికట్టారు. వీటికి పైకప్పుగా తుంగలగడ్డిచాపలను వేశారు. వీటిని వేసే వర్షం కురిసినా నీళ్లు కుటీరాలలో పడవు. ఇవుడిక్కడ తిరుగుగా వానలు కురుస్తూనే వున్నాయి.

ఈమూడు రకాల కుటీరాలలోను మిక్కిలి చిన్నకుటీరం కొలత 800 చదరపు అడుగులు. వీటిలో రెండు పడకగదులూ, వక స్నానాలగది వక వసారా వున్నాయి. కుటీరంచుట్టు ఖాళీ స్థలం, దానిచుట్టు మళ్లీ దడివున్నాయి ప్రతికుటీరములోను ఎలెక్ట్రికులైట్లును, నీటి కొళాయిలును ఉన్నాయి. స్త్రీలకు పడుకోవానికి గదులు వేరుగావున్నాయి.

భోజనాలయేర్పాటు

ఈకుటీరాలలో వంటచేసుకోడానికి వీల్లేదు. సన్మానసంఘంవారి పాకశాలాధికారులవద్ద భోజనం టిక్కెట్లను కొని అక్కడనుంచి వండబడిన పదార్థములను కుటీరాలలోకి తెప్పించుకొని తిన వచ్చును.

ప్రధానభోజనశాలలో వక్కసారిగా 5000 మంది వరసగా కూర్చుని భోజనంచేయడానికి తగినంత హాలు వుంది.

మహాత్మునికుటీరం

నాయకులకుటీరాలకు అవతల దామోదరనది ఒడ్డున గాంధిమహాత్మునినిమిత్తం మిక్కిలి అందంగా ఒకకుటీరమును కట్టించారు.

స్నానపానాదులకు నీటిసమృద్ధి

కాంగ్రెసునగరానికి ఉత్తరమున దామోదరనదిన్నీ పడమటను దామోదరనది యొక్క ఉపనదిన్నీ ఉన్నాయి వీటిలో నీరు తక్కువగా వుండడంవల్ల వీటికి ఆనకట్ట డ్రాములను కట్టించారు. వీటిలోని నీరును పొరిజర్వాయిరులో నిలువచేశారు. స్నానాలనిమిత్తం యీ నీటిని వుపయోగిస్తారు.

ఎలక్ట్రికు లయిట్లు

కాంగ్రెసు నగరంలో అంతటా ఎలక్ట్రికు దీపాలను పెట్టడానికి పదిమైళ్లపొడుగునా ఎలక్ట్రికుతీగెలను అమర్చారు. జండాచౌకులో కాంగ్రెసు జండా కొయ్యనిండా ఎలక్ట్రికులయిట్లును అమర్చారు.

పోస్టు-టెలిగ్రాఫు ఆఫీసులు

పోస్టు టెలిగ్రాఫు శాఖవారు నగరంలో పోస్టాఫీసును టెలిగ్రాఫు ఆఫీసును యేర్పరిచారు. చాలామంది వుద్యోగు లప్పుడేవచ్చి పనిని ప్రారంభించారు. ఈ నెల 8 వ తేదీనుంచిన్నీ పని జరుగుతుంది. ఇక్కడినుంచి పత్రికావిలేఖరులు ప్రతిరోజూ చేరవేరు పత్రికలకు గంటగంటకు వేలకొలదిగా ప్రెసు టెలిగ్రాములను పంపుతున్నారు. ఈపని క్రమక్రమంగా యింకా చాలా అధికమవుతుంది.

రైల్వే బుక్కింగు ఆఫీసులు

కాంగ్రెసు నగరంలో రెండు రైల్వేకంపెనీల వారున్నూ వేరువేరుగా ప్రయాణీకులకు టిక్కెట్లు అమ్మడానికి బుక్కింగు ఆఫీసులను కూడా యేర్పాటు చేశారు.

రాంఘరు కాంగ్రెసు



ప్రథమ జండావందనోత్సవము

బి. పి. సిన్హాగారు

రాంఘరులో వాలంటీరుల శిక్షణ యిచ్చుటకు బీహారు ప్రభుత్వంచే పంపబడిన వ్యాయామ ఉపాధ్యాయులు.

పారిశుద్ధ్యం

కాంగ్రెసునగరంలో పారిశుద్ధ్యం సరిగా వుండకపోతే అంటువ్యాధులు కలుగుతాయి గనక యీ విషయంలో సన్మాన సంఘంవారున్ను రాష్ట్రీయప్రభుత్వంవారున్ను కూడా యెక్కువ శ్రద్ధను వహించి మంచియేర్పాటులను చేశారు.

3000 మంది వలంటీరులు

వలంటీరులున్ను దేశసేవికలున్ను మొత్తం 3000 మంది వున్నారు వీరందరూ నగరంలోనే బ్రెయినింగును పొందారు. అప్పుడే వీరందరూ తమ విధులను సరిగా నెరవేరుస్తున్నారు. పురుషులు యూనిఫారములనున్ను స్త్రీలు పసుపురంగు చీరలన్ను ధరిస్తున్నారు

శ్రీమతి పార్వతీ దేవిగారు

భారత కాంగ్రెసు సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శిగా వుండి యిప్పుడు అరెస్టు చేయబడిన జయప్రకాశనారాయణగారి ధర్మపత్ని శ్రీమతి పార్వతీదేవిగారు దేశసేవికలకు నాయకురాలుగావున్నారు

వలంటీరుల పటాళాలు నాలుగున్నాయి

వలంటీరు లలో పదిసిమందిని ఒకదళంగా యేర్పరచారు. 40 మంది వలంటీరులు ఒకజత అనబడతారు. 160 మంది వలంటీరులు ఒక పటాలం (బెటాలియను) అనబడతారు. ప్రస్తుతం కాంగ్రెసునగరులో యీలాటి పటాళాలు నాలుగున్నాయి. అనగా 640 మంది వలంటీరు లున్నారు. నేరాలను కనిపెట్టడానికి 45 మంది స్పెషలు వలంటీరుదళం ఒకటి వుంది. వలంటీరుల నిమిత్తం ప్రత్యేకంగా 1000 కుటీరాలను కట్టించారు. వీటికి బారక్సు అని పేరుపెట్టారు.

జాతీయగీతాలను పాడడం

మహారాష్ట్రంలో విఖ్యాతగాయకుడైన ఓంకారనాథగారున్ను మరికొందరున్ను పాట్నానుంచి వచ్చిన కొంతమంది యువకులున్ను యీ సంవత్సరం వందేమాతరం మొదలైన జాతీయ గీతాలను పాడుతారు.

మైసూరునుంచి బైసికిలు బండ్లమీద వచ్చుట

ఖద్దరు పత్రికావిలేఖరులు మైసూరునుంచీ మూడు బైసికిలుబండ్లమీదనే రాంఘరువచ్చారు.

ఆదిమవాసులు

చోటానాగపూరులో ఆదిమవాసులు చాలా మంది వున్నారు వీరిలో కోలులు, కొరాములు, ముండాలు అనే మూడు ముఖ్యమైన తెగలున్నాయి. వీరు నివసించే ప్రాంతమును జరఖండు అని పిలుస్తారు. వీరిలో ముండా తెగవారు మొట్టమొదట యీప్రాంతానికి వచ్చారు. రాంచీజిల్లాలో కొన్ని ప్రాచీన శిధిలాలలో వీరి ప్రాచీన నాగరికతయొక్క చిహ్నలిపుడుకూడ వున్నాయి. అటుతరువాత సంతాలులు, ఖరియాలు, కొరవలు, పహారులు, కొరవలు, ద్రవిడజాతికి చేరిన ఆరానులు మొదలైనవారు యీప్రాంతానికి వచ్చారు. ఇక్కడ పూర్వం కొంతకాలం కోలుసామ్రాజ్యం వుంది. మగధలో శిశునాగసంతతి వారి పరిపాలన యేర్పడగానే యీ ఆదిమజాతులవారిని సమృద్ధదేశాలనుంచి వారి మొదటి నివాసస్థలాలకు తరిమివేశారు. అంతటితో కోలు సామ్రాజ్యం అంతరించింది.

కోలుసామ్రాజ్యం

క్రీ. శ. 10 వ శతాబ్దమునకు యివతల యీ ప్రాంతంలో హిందూమత ప్రచారం జరిగింది. అంతకు పూర్వం యీప్రాంతంలో యే మత ప్రచారముకూడా జరగలేదు. ఉత్తర దేశంనుంచి తరిమివేయబడిన కొంతమంది రాకుమారులున్నూ రాకుమారికలున్నూ మతనాయకులున్నూ పూర్వకాలంలో కోలుసామ్రాజ్యంలో రక్షణను బడసినట్లు తెలుస్తోంది. కోలుసామ్రాజ్యానికి పూర్వకాలంలో మూలాధారములైన స్థానాలు ఏడు వుండేవి. వాటిలో యిప్పుడున్న రాంఘరు సంస్థానం ఒకటి. ఈ సంస్థానానికి పూర్వం అధిపతులుగా వున్నవారి చిత్రమును గురించినపాటలను ఆదిమవాసులు యిప్పుడుకూడా పాడుతూనే వుంటారు. ఆదిమవాసులకు వ్యవసాయమే ముఖ్యవృత్తి వీరిసుస్థులు చాలా అందముగాను వింతగాను వుంటాయి. (అ. ప్రె.)

మహాత్ముడు రాంఘరువచ్చుట

ఘనమైన స్వాగతం

రాంఘరు, మార్చి 14:—

గాంధిమహాత్ముడు మొదలైనవారు యీ వాళ వుదయం 9 గంటలకు రాంఘరు రైలుస్టేషనుకు వచ్చారు. సన్మానసంఘాధ్యక్షుడు డాక్టరు రాజేంద్రప్రసాదుగారున్ను సన్మాన సంఘ ఉద్యోగులున్నూ 300 మంది వలంటీరులున్ను నేలకొలది ప్రజలున్ను రైలుస్టేషనుకు వెళ్లి మహాత్మునకు ఘనమైన స్వాగతమిచ్చి కాంగ్రెసు నగరానికి తీసుకొనివచ్చారు. రాంఘరు టవును రైలుస్టేషను దెంగాలు నాగపూరురైల్వే కంపెనీవారిది. ఇది కాంగ్రెసు నగరానికి వక మైలు దూరంలో వుంది. రైలుస్టేషనువద్ద అల్లరు లేమి జరుగలేదు. మహాత్మునకు ప్రజలవలన యే విధమైన యిబ్బందులు కలుగలేదు.

శ్రీమతి సరోజినీ, బజాజు, మహాదేవ దేశాయిగార్లు మొదలైనవారి రాక

శ్రీమతి సరోజినీ దేవి, సేటు జమునాలాలు బజాజు, మహాదేవదేశాయి, ప్యారేలాలు, శ్రీమతి రాజకుమారి అమృతకౌరుగార్లు మొదలైనవారు కూడా మహాత్ముడు వచ్చిన ట్రెయిను లోనే వచ్చారు. రైలుస్టేషనువద్ద నుంచి మహాత్ముని కుటీరంవరకూ వలంటీరులు దారికిరువక్కలా బారులు తీరినిలచారు. మహాత్ముని కుటీరంవద్ద సన్మాన సంఘంవారు మహాత్మునకు మళ్లీ ఘనమైన స్వాగతమిచ్చారు. (అ. ప్రె)

మరికొన్ని వివరాలు

మహాత్మునకు మంగళహారతి

రాంఘరు, మార్చి 14:—

ప్రదర్శనసంఘ కార్యదర్శి లక్ష్మీనారాయణ డాక్టరు రాజేంద్రప్రసాదు గార్లు మొదలైన నాయకులున్ను పోలీసుకమీషనరు, డిస్ట్రిక్టుమేజిస్టరు, సూపరింటెండెంటు మొదలైన చాలా మంది ప్రభుత్వోద్యోగులున్ను రైలుస్టేషనువద్ద గాంధిమహాత్మునకు స్వాగతమిచ్చారు. కొంతమంది స్త్రీలు మహాత్మునకు పూలదండలను వేశారు వలంటీరులు బారులుతీరి నిలబడ్డారు. గాంధిమహాత్ముడు రైలుస్టేషనువద్దనుంచి తన కుటీరంవద్దకు రాగానే కుటీరద్వారంవద్ద కొంతమంది స్త్రీలు మంగళహారతిచేశారు.

ఈవాళ ఎండకాసింది

ఈవాళ బాగా యెండకాసింది. కుటీరాల నిర్మాణం చురుకుగా జరిగింది. (అ. ప్రె.)

వల్లభాయి పటేలు భూలాభాయి దేశాయి అబ్దులు గఫూరుఖానుగార్లు రాక

సర్దారు వల్లభాయిపటేలు, భూలాభాయి దేశాయి, ఖాను అబ్దులు గఫూరుఖానుగార్లు కూడా యీవాళ వుదయమే రాంఘరువచ్చారు. వీరి ట్రెయినువచ్చిన తరువాతనే మహాత్ముని ట్రెయిను వచ్చింది. (యు. ప్రె)

రాంఘరులో సమాధాన ప్రతికూల సభవారి ముఖ్యతీర్మానం

"స్వరాజ్యం నిమిత్తం సత్యాగ్రహం జరపడానికిన్నీ స్వాతంత్ర్య దినప్రమాణంలో చేర్చబడ్డ వస్తువులకూ రాట్టానికి సంబంధించిన వాక్యానికిన్నీ యేమీ సంబంధం లేదు. గనుక పాట్నాలో భారత కాంగ్రెసు కార్యసంఘ సభలో స్వరాజ్యమును గురించి చేయబడిన తీర్మానంలో ఖద్దరుకూ రాట్టానికి సంబంధించిన వాక్యమును చేర్చడం కేవలం అసందర్భంగావుంది. మళ్లీ సత్యాగ్రహమును జరపడానికి దేశీయులందరూ సిద్ధముగా వున్నారు. ఇండియాలోను యూరపులోను యిప్పుడు కలిగిన పరిస్థితులు సత్యాగ్రహమును ప్రారంభించడానికి చాలా అనుకూలంగా వున్నాయి. అనేభావంగల ప్రధాన తీర్మానమును రాంఘరులో జరగనున్న సమాధాన ప్రతికూలసభలో ఫార్వర్డుబ్లాకువారు వుపపాదిస్తారు. ఇప్పుడు భారత కాంగ్రెసు కార్యసంఘసభ్యులుగా వున్నవారికి సత్యాగ్రహమును ప్రారంభించడానికి తగినసామర్థ్యం లేదు. అనే తీర్మానమునుకూడా వుపపాదిస్తారు. ఈసభకు అగ్యక్షవహించడానికి సుభాషచంద్రబోసుగారు 18 వ తేదీని రాంఘరువస్తారు. కె. ఎఫ్. వారీమను హెచ్. వి. కామతు, సర్దారు శార్దూలసింగు, పి. ఎం. భటనాగరులు సంకర్షాయన వర్దూరి అన్నపూర్ణయ్యగార్లు మొదలయిన వామపక్షనాయకులు చాలామంది కూడా వస్తారు. స్వామి సహజానంద సరస్వతి లాంటిశంకరలాలుగార్లు ఇదరకే రాంఘరువచ్చారు. (అ. ప్రె.)

జిన్నా వైస్రాయిని జూచుట

ఢిల్లీ, మార్చి 13:—

ఎం. ఏ. జిన్నాగారు నేడు వైస్రాయిగారిని దర్శించిరి. (అ. ప్రె.)

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras